తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ | శనివారం 25 జనవరి 2025 | పేజీలు-20

# స్థానిక ఎన్నికల కోసమే గ్రామ సభల హై డ్రామా



పేదలకు అన్యాయం జరిగితే సహించేది లేదు

మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి

## సర్వాయి పాపన్న చరిత్రను దేశానికి

# చాటి చెప్తాం

సర్వాయిపేటను టూరిజం సర్కిల్ గా మారుస్తాం

రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

సర్వాయి కోట అభివృద్ధి లో భాగంగా శంకుస్థాపన





**హుస్నాబాద్, జనవరి 24 (ప్రజా జ్యోతి):**

సర్దార్ సర్వాయి పాపన్న చరిత్రను దేశానికి చాటి చెపుతామని, కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం సర్వాయిపేట గ్రామంలోని సర్వాయి కోటను టూరిజం సర్కిల్ గా అభివృద్ధి చేస్తామని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ అన్నారు. సైదాపూర్ మండలం సర్వాయిపేట గ్రామంలో రూ.4 కోట్ల 70 లక్షలతో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కోట పర్యాటక అభివృద్ధికి శుక్రవారం భూమి పూజ చేశారు. అనంతరం సర్వాయిపేట కోటగుట్టపై సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాల వేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ రాబోయే తరాలు సర్దార్ పాపన్న తెలివి, ధైర్యం, తెగువను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. అరాచకానికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేసి సామాజిక న్యాయం కోసం పోరాడిన సర్వాయి పాపన్న నేలనీ అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇక్కడి హనుమంతుని గుడి, మహమ్మదాపూర్ గుట్ట, మహాసముద్రం గండినీ అభివృద్ధి చేసి ఈ ప్రాంతాన్ని టూరిజం సర్కిల్ గా మారుస్తామని తెలిపారు. సర్వాయి కోట పనులు పూర్తయ్యాక ముఖ్యమంత్రితో ప్రారంభోత్సవం చేస్తామని మరిన్ని నిధులతో మరో దశ అభివృద్ధినీ కొనసాగిస్తామని తెలిపారు. ఇక్కడి ప్రాంత ప్రజల జీవన స్థితిగతులను మరింత మెరుగు పరుస్తామని - మిగతా 2లో

## వికారాబాద్‌కు

# నిధుల వరద

రూ.80 కోట్ల నిధులతో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన

శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్



**వికారాబాద్ ప్రతినిధి, జనవరి24(ప్రజా జ్యోతి):**

అత్యధికంగా నిధులు తెచ్చి వికారాబాద్ ను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా కృషి చేస్తున్నానని తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ - మిగతా 2లో

## నాగల్ గిద్ద నూతన పోలీస్ అవుట్ పోస్ట్ భవనాన్ని ప్రారంభం

ఎంపీ సురేష్ కుమార్ షట్కార్, ఎమ్మెల్యే డా.పట్లోళ్ల సంజీవరెడ్డి పాల్గొన్న జిల్లా ఎస్పీ శ్రీ చెన్నూరి రూపేష్

ఈ అవుట్ పోస్ట్ నందు అధికారులు సిబ్బంది అందుబాటులో ఉంటూ మరిన్ని మెరుగైన సేవలను అందిస్తాం: జిల్లా ఎస్పీ శ్రీ చెన్నూరి రూపేష్

**సంగారెడ్డి , జనవరి 24 , ప్రజాజ్యోతి న్యూస్ ప్రతినిధి :-**

నాగలిగిద్ద పోలీస్ స్టేషన్ కు పక్కా/సొంత భవనం లేక రెంటెడ్ బిల్డింగ్ నందు నిర్వహిస్తూ అరకొర వసతులతో సిబ్బంది సమస్యలను ఎదుర్కొంటున్నారని, ఈ సమస్యను అధిగమించడానికి ఇతర రాష్ట్రలతో సరిహద్దులు కలిగినటువంటి నాగల్ గిద్ద మండలంలోని మొర్గి చౌరస్తాలో నూతన పోలీస్ ఔట్ - మిగతా 2లో



# వికారాబాద్‌కు నిధుల వరద

-మొదటిపేజీ తరువాయి

కుమార్, శుక్రవారం వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ.. వికారాబాద్ పట్టణంలో రూ.80 కోట్ల నిధులతో భూమి పూజ, శంకుస్థాపన కార్యక్రమాల చేయడం జరిగిందన్నారు. రూ.4 కోట్లతో శివారెడ్డి పేట లోని శివసాగర్ అభివృద్ధి మరియు ఎన్నంపల్లి జంక్షన్, యన్ టి ఆర్ జంక్షన్, బిజేఆర్ జంక్షన్,రైల్వే స్టేషన్ ప్రాంతంలోని అంబేద్కర్ జంక్షన్ల అభివృద్ధి చేస్తామన్నారు. రూ .6 కోట్ల 50 లక్షలతో గంగారాం ఈద్గా నుండి బుర్గంపల్లి హనుమాన్ టెంపుల్ వరకు, వెంకటాపూర్ కాలనీ లో మహావీర్ కమాన్ నుండి మహావీర్ హాస్పిటల్ వరకు బిటీ రోడ్డు నిర్మాణం మరియు అస్సామ్ బేకరి నుండి మైదం శ్రీనివాస్ ఇంటి వరకు మరియు అయ్యప్ప కమాన్ నుండి డైట్ కాలేజి వరకు సిసి రోడ్ల నిర్మాణం చేపడతామని చెప్పారు. రూ.2 కోట్ల 50 లక్షలతో గాంధీ పార్కు సమీపంలోని ఐ డి ఎస్ ఎం టి భవనం బ్యాలన్స్ పనులు పూర్తి చేయడం, ధన్నారం స్మశానవాటిక అభివృద్ధి చేస్తామని అన్నారు.8 కోట్లతో వార్డు నెంబర్ 1, 12, 13, 14, 22, 23 లలోని కొత్తగడి, కొంపల్లి, ఆలంపల్లి, వెంకటేశ్వర కాలనీలలో సిసి రోడ్ల నిర్మాణం. రూ .6 కోట్లతో వార్డు నెంబర్ 2, 3, 4, 5, 15 లలోని ధన్నారం, ఎన్నెపల్లి, శివారెడ్డిపేట, కోత్రేపల్లి, కమల నగర్ లలో సిసి రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం ఉంటుందన్నారు.8 కోట్లతో వార్డు నెంబర్ 6,7,8,9 లలోని వెంకటాపూర్ తాండా, గుడుపల్లి, మద్గుల్ చిట్టంపల్లి, బుర్గుపల్లి, సాయిబాబా కాలనీలలో మేజర్ సిసి రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం చేస్తామన్నారు.9 కోట్లతో వార్డు నెంబర్ 10,11, 18,19,20,21 లలోని అనంతగారిపల్లి, గిర్గేట్ పల్లి, రామయ్యగూడ, రిక్షా కాలనీ, రాజీవ్ గృహకల్ప మరియు రామయ్య గూడ,ఎం ఐ జీ కాలనీ లలో మేజర్ సిసి రోడ్లు, డ్రైన్లు నిర్మాణం చేయడం జరుగుతుందన్నారు. 5 కోట్లతో వార్డు నెంబర్ 16,17,27,28 లలోని గంగారాం, మధు కాలనీ, రాజీవ్ నగర్ కాలనీ, గాంధీ కాలనీ మరియు పాత గంజ్ లలో మేజర్ సిసి రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం, 4 కోట్ల 75 లక్షలతో వార్డు నెంబర్ 24,25,26, 29 లలోని శివాజీ నగర్, అఫ్జర్ గంజ్ బాగ్, సుభాష్ నగర్, కొత్త గంజ్, మల్లికార్జున నగర్, ఇస్కాన్ బాగ్, కన్యాలాల్ బాగ్ లలో మేజర్ సిసి రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు.6 కోట్ల 25 లక్షలతో వార్డు నెంబర్ 30,31,32,33,34 లలోని ఇంద్రా నగర్, గరీబ్ నగర్, వినాయక హిల్స్, శివరాం నగర్, బిటీస్ కాలనీ, సింగారపు రాచయ్య కాలనీ, వెంకటేశ్వర కాలనీ, ఏం ఐ జీ కాలనీ లలో మేజర్ సిసీ రోడ్లు, డ్రైనేజీ ల నిర్మాణం చేపట్టనున్నట్లు వివరించారు. టియుఎఫ్ఐడిసి ద్వారానే వికారాబాద్ మున్సిపాలిటి పరిధిలో అభివృద్ధి పనులకు రూ.66 కోట్ల 22 లక్షల 21 వేల నిధులు మంజూరు అయ్యాయని అన్నారు. వీటితో పాటుగా అమృత్- 2 పథకం కింద మంజూరైన 12 కోట్ల రూపాయల నిధులతో వికారాబాద్ పట్టణంలో మంచి నీటి సరఫరా వ్యవస్థను మెరుగుపరచడం, పాత లైన్ల రిపేర్ తో పాటుగా పట్టణ జనాభాకు నీళ్లకు ఇబ్బందులు లేకుండా నూతన పైప్ లైన్ల నిర్మాణాన్ని చేపట్టడం జరుగుతుందన్నారు. పట్టణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించడానికి 1 కోటి 43 లక్షలతో నూతనంగా పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణం జరుగుతుందన్నారు.అలాగే అనంతగిరి అభివృద్ధి కోసం రూ.1000 కోట్లు మంజూరు అయ్యాయని అన్నారు.మాజీ ఎమ్మెల్యే ఆనంద్ స్థాయికి మించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై విమర్శలు చేయడం సరైంది కాదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్,ఎస్పీ నారాయణ రెడ్డి,అదనపు కలెక్టరు లింగ్య నాయక్,సుధీర్ తదితరులు ఉన్నారు.

# సర్వాయి పాపన్న చరిత్రను దేశానికి చాటి చెప్తాం



-మొదటిపేజీ తరువాయి

తెలిపారు. పాపన్న కోట అభివృద్ధికి 4 కోట్ల 70 లక్షల రూపాయలు మంజూరు: జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి టూరిజం శాఖ నుండి సర్వాయి పాపన్న కోట అభివృద్ధికి 4 కోట్ల 70 లక్షల రూపాయలు మంజూరు అయ్యాయని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. టూరిజం అభివృద్ధి అయితే చుట్టుపక్కల గ్రామాలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు. వెన్నంపల్లి లో సహకార సంఘ భవనం, గోదాం ప్రారంభం: వెన్నంపల్లిలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం భవన కార్యాలయం ప్రారంభించిన అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ విద్యార్థి విభాగం నుంచి వచ్చిన తాను సహకార రంగంలో సేవ చేశానని అన్నారు. రైతు బిడ్డనైన తనకు రైతు అవసరాలు తెలుసని అన్నారు. రాజకీయాలకు, సహకార సంఘాలకు సంబంధం లేదని, సహకార సంఘాల అభివృద్ధికి అన్ని విధాలుగా సహకరిస్తానని తెలిపారు. వరద కాలువ ఫేస్ 2 ద్వారా సైదాపూర్, చిగురుమామిడి మండలాలకు సాగునీరు అందించనున్నని తెలిపారు. గౌరవెల్లి నుండి భీమదేవరపల్లి మండలానికి, దేవాదుల ద్వారా ఎల్కతుర్తి మండలానికి నీరు అందిస్తామని వివరించారు. రెండు లక్షల రూపాయల లోపు ఉన్న రైతు రుణాలన్నీ మాఫీ చేశామని, రెండు లక్షల పైన ఉన్న రుణాలన్నీ మాఫీ చేస్తామని తెలిపారు. పంట వేసినా వేయకుండా రైతు భరోసా అందిస్తామని, ఇల్లు లేని వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని తెలిపారు. హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి అట్టి విధాలా కృషి చేస్తానని, ఏ సమస్య ఉన్నా తన వద్దకు తీసుకురావాలని కోరారు.

మోడల్ స్కూల్ అభివృద్ధికి రూ.60 లక్షలు:

సైదాపూర్ లోని మోడల్ స్కూల్లో అభివృద్ధి పనులకు 60 లక్షల రూపాయలు మంజూరు చేసినట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. శుక్రవారం మోడల్ స్కూల్ ని సందర్శించిన మంత్రి విద్యార్థులతో మాట్లాడారు. గతంలో వచ్చిన వరదను దృష్టితో ఉంచుకొని మోడల్ స్కూల్ కాంపౌండ్ వాల్ కోసం రూ.48 లక్షలు, వంట గది, టాయిలెట్ల నిర్మాణానికి రూ.12 లక్షలు మంజూరు చేస్తున్నామని అన్నారు. కరీంనగర్ జిల్లా యంత్రాంగం తరపున ఇప్పటికే విద్యార్థులందరికీ సులు పంపిణీ చేసినట్లు తెలిపారు. డైట్ చార్జీలు కాస్మోటిక్ చార్జీలు పెంచి రాష్ట్రవ్యాప్తంగా అన్ని హాస్టలలో కామన్ డైట్ మెనూ అమలు చేస్తున్నామని అన్నారు. విద్యార్థులు చదువుకొని వివిధ రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయి, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, సహకార సంఘం అధ్యక్షులు వెంకటరెడ్డి, తిరుపతి రెడ్డి, తెలంగాణ గౌడ్ సంఘం అధ్యక్షులు భువనగిరి యాదగిరి గౌడ్, బత్తిని శ్రీనివాస్ గౌడ్, బేరాల గోపాలరావు, ప్రభాకర్ రెడ్డి, సుధాకర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# నాగల్ గిద్ద నూతన పోలీస్ అవుట్ పోస్ట్ భవనాన్ని ప్రారంభం

-మొదటిపేజీ తరువాయి



పోస్టు భవనాన్ని నిర్మించుకొని నేడు స్థానిక ఎమ్మెల్యే డా.పట్లోళ్ల సంజీవరెడ్డి, ఎంపీ శ్రీ సురేష్ కుమార్ షట్కార్ ద్వారా ప్రారంభించుకోవడం జరిగిందని జిల్లా ఎస్పీ అన్నారు. నాగల్ గిద్ద పోలీసు స్టేషన్ మంజూరు అయ్యేవరకు ఈ అవుట్ పోస్ట్ నందు నాగల్ గిద్ద పోలీసు స్టేషన్ రన్ అవుతుందని అన్నారు. సిబ్బందికి సరైయన వసతులు కలిపించినప్పుడే పోలీసింగ్ పటిష్టంగా ఉంటుందని, అప్పుడే శాంతిభద్రతలు అదుపులో ఉంటాయని, అందుకు నాగల్ గిద్ద అవుట్ పోస్టు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. బీదర్-కర్ణాటక, నాందేడ్-మహారాష్ట్ర రోడ్లను కలుపుతూ వెళ్లే ఈ కూడలిలో నిరంతరం పోలీసుల కదలికల వలనే అక్రమాలకు అడ్డుకట్టా వేయవచ్చు అన్నారు. యువతను ఉద్దేశించి మాట్లాడుతూ.. గత సంవత్సరం జరిగిన పోలీసు నియామకాలలో నారాయణఖేడ్ యువత అధిక శాతం పోలీసు ఉద్యోగాలలో భర్తీ కావడం జరిగిందని అన్నారు. మునుముందు జరిగే పోలీసు నియామకాలలో ఇంకా ఎక్కువగా నియామకం అవ్వడానికి వేసవి సెలవుల్లో నారాయణఖేడ్ యువతకు పోలీస్ నియామకానికి సంబంధించి శారీరదారుఢ్య పరీక్షలలో విజయం సాధించేందుకు శిక్షణ ఇప్పించడం జరుగుతుందని, యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. యువత చెడు మార్గాలలో నడవకుండా చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని అన్నారు. జిల్లాలో గంజాయి సాగు, మాదక ద్రవ్యాల రవాణాకు తావులేదని ఎలాంటి అక్రమ రవాణా జరుగుతున్నట్లు గుర్తించిన వెంటనే జిల్లా %ూ-ఱువి% నెంబర్ 8712656777 కు సమాచారం అందించాలని జిల్లా ఎస్పీ సుచించారు. అనంతరం ఎమ్మెల్యే డా. పి. సంజీవ రెడ్డి మాట్లాడుతూ.. నాగల్ గిద్ద పోలీసు అవుట్ పోస్ట్ ను ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందని, నాగల్ గిద్ద నూతన పోలీసు స్టేషన్ భవన నిర్మించడానికి కూడా కృషి చేయడం జరుగుతుంది అన్నారు. నారాయణఖేడ్ నియోజకవర్గంలో పోలీసు బెటాలియన్ ఏర్పాటు చేసే విధంగా చూడాలని జిల్లా ఎస్పీని కోరారు. బెటాలియన్ ఏర్పాటు కాలసిన స్థలాన్ని కేటాయించడం జరుగుతుందని అన్నారు. జిల్లా పోలీసు శాఖకు నియోజకవర్గం తరుపున అన్ని రకాల సహాయకరంగా ఉంటాం అని ఎమ్మెల్యే గారు అన్నారు. జిల్లా ఎస్పీ సమ్మర్ క్యాంప్ నిర్వహించడం యువతకు ఎంతో ఉపయోగకరం అని, యువత ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని అన్నారు. అనంతరం విశిష్ట అతిథి ఎంపీ శ్రీ సురేష్ కుమార్ షట్కర్ మాట్లాడుతూ నాగల్ గిద్ద పోలీస్ అవుట్ పోస్ట్ ను ప్రారంభించడం జిల్లాకే కాకుండా తెలంగాణ రాష్ట్రానికి ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. త్వరలోనే నాగల్ గిద్ద నూతన పక్కా భవనాన్ని నిర్మించడానికి అన్ని రకాల సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని అన్నారు. ఈ అవుట్ పోస్ట్ అనేది ఇతర రాష్ట్రాలతో కలుపుతున్న కూడలిలో ఈ అవుట్ పోస్ట్ ఉండడం వలన ఇక్కడ రాష్ట్రాల నుండి ఎలాంటి అక్రమ రవాణా కుండా చూడడానికి నిరంతరం పోలీసులుగా అందుబాటులో ఉండటం తరుచూ వాహనాల తనిఖీ నిర్వహించడం జరుగుతుంది. అన్నారు. జిల్లా/రాష్ట్ర సరిహద్దుల్లో ఈ నూతన పోలీసు అవుట్ పోస్ట్ భవనాన్ని ఏర్పాటు చేసుకోవడం సంతోషకరం, హై-రెజల్యూషన్ కలిగిన సిసి కెమెరాలను ఏర్పాటు చేయించడం జరుగుతుందన్నారు. ఇదే తరహాలో కల్హేర్ పోలీస్ స్టేషన్ పరిధిలో కూడా పోలీసు అవుట్ పోస్ట్ ను నిర్మించడానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ ఎ.సంజీవరావు , నారాయణఖేడ్ డిఎస్పి వెంకట్ రెడ్డి, నారాయణఖేడ్ నియోజకవర్గానికి చెందిన ప్రజాప్రతినిధులు ప్రజలు, సబ్-డివిజన్ పోలీసు అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎస్పీ ఎక్కడ.. కలెక్టర్, పోలీసులపై పొంగులేటి ఫైర్

**కరీంనగర్ :** కరీంనగర్ పర్యటనలో పోలీసులపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. పదే పదే తోసివేయడంపై అధికారుల తీరుపై మండిపడ్డారు. కలెక్టర్‌పైన పొంగులేటి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. వాట్ ఆర్ యూ డూయింగ్.. వాట్ ఈజ్ దిస్ నాన్ సెన్స్ అంటూ తీవ్రంగా ఆగ్రహించారు. ఎస్పీ ఎక్కడ అంటూ సీరియస్ అయ్యారు. కరీంనగర్‌లో కేంద్ర పట్టణాభివృద్ధి, విద్యుత్, గృహ నిర్మాణ శాఖ మంత్రి మనోహర్ లాల్ కట్టర్ పర్యటన సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ అసంతృప్తి వ్యక్తం చేశారు.

## పెద్దమ్మ తల్లి ఆలయ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ



**కుత్బుల్లాపూర్ జనవరి 24(ప్రజా జ్యోతి )**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ 26వ వార్డులో ఈరోజు సొంత నిధులతో నూతనంగా నిర్మిస్తున్న పెద్దమ్మ గుడి ఆలయ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ . అనంతరం వార్డులోని నూతనంగా నిర్మించబోయే కమాన్ మరియు బీరప్ప ఆలయం వద్ద నిర్మించనున్న ఆలయ మెట్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. వార్డులో పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గడిచిన ఐదు సంవత్సరాలలో మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఎమ్మెల్యే కేపీ వివేకానంద సహాయ సహకారాలతో ఎంతో అభివృద్ధి జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో 24 వ వార్డు కౌన్సిలర్ అర్కల అనంత స్వామి ముదిరాజ్, 24 వ వార్డు ప్రెసిడెంట్ గండిగూడెం రమేష్ ముదిరాజ్, మరియు కుర్మ సంఘం కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, నాయకులు, గ్రామ యువత తదితరులు పాల్గొన్నారు.

## చందాపూర్ లో ప్రశాంతంగా గ్రామసభ





**తొగుట జనవరి24 (ప్రజా జ్యోతి):**

మండల్ చందాపూర్ గ్రామ పంచాయతీలో శుక్రవారం గ్రామసభ ప్రశాంతంగా నిర్వహించారు. ఈ గ్రామ సభలో లో రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, పథకాల పై గ్రామ సభలలో లబ్ధిదారులనుంచి వచ్చే దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో తొగుట ఎమ్మార్వో శ్రీకాంత్, ఆర్ ఐ. అశోక్ రాజ్. టెక్నికల్ అసిస్టెంట్ తిరుపతి రెడ్డి. ఏఈఓ. సాయి కుమార్. పంచాయితీ కార్యదర్శి శ్యామల. గ్రామ మాజీ సర్పంచ్ బొడ్డు నర్సింలు. అంగన్వాడీ టీచర్ జ్యోతిర్మయి. ఆశా వర్కర్, రాజ కళ ఫీల్డ్ అసిస్టెంట్ కవిత. వివో లీడర్ రమ్య సి. ఏ స్వర్ణలత. లబ్ధిదారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల కోసమే గ్రామ సభల హై డ్రామా

- పేదలకు అన్యాయం జరిగితే సహించేది లేదు
- మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి

**తొగుట జనవరి24 (ప్రజా జ్యోతి):**



స్థానిక సంస్థల ఎన్నికల లో ప్రజలను పక్కదారి పట్టించడానికే కాంగ్రెస్ ప్రభుత్వం పోలీస్ పహారాలో గ్రామ సభల పేర హైడ్రామా చేస్తున్నారని మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి ఒక ప్రకటనలో విమర్శించారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ ధర్నా చౌక్ ఎత్తేస్తే, తిరిగి పునరుద్దరణ చేసిన సీఎం రేవంత్ రెడ్డి పోలీస్ పహారాలో గ్రామ సభలు నిర్వహిస్తున్నాడని, ప్రజలకు మాట్లాడే స్వేచ్ఛ లేకుండా చేస్తున్నాడన్నారు.. ఆరు గ్యారెం టీల పేరుతో 13 హామీలిచ్చిన ప్రభుత్వం ప్రజాపాలనలో తీసుకున్న దరఖాస్తులు ఎక్కడికి పోయాయో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాజకీయాలకు అతీ తంగా పేదలకు పథకాలు అందించాలని, పక్షపాత ధోరణితో వ్యవహరించ వద్దని ప్రభుత్వానికి సూచించారు. భూమిలేని ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద రూ.12వేలు అందజేయాలని డిమాండ్ చేశారు. అధికారులు కాంగ్రెస్ ప్రభుత్వానికి కొమ్ముకాస్తున్నారని, నాయ కులు ఒత్తిడికి తలొగ్గి పనిచేస్తున్నారని ఆరో పించారు. కాంగ్రెస్ నాయకులు ఇచ్చిన జాబితాలోని వారికే పథకాలను మంజూరు చేస్తే, రాబోయే రోజుల్లో తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని హెచ్చరిం చారు. గ్రామసభల్లో ప్రజలు సంక్షేమ పథ కాల కోసం ప్రభుత్వాన్ని నిలదీస్తున్నారని, అనేక గ్రామాల్లో సభలను అడ్డుకున్నట్లు తెలి పారు. నియోజకవర్గం కు 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామన్న ప్రభుత్వం, గ్రామాలలో 300-400 ఇండ్లు మంజూరు చేస్తున్నట్లు లిస్ట్ చదవడం ప్రజలను పక్కదారి పట్టించడమే అవుతుందన్నారు.. కెసిఆర్ హయాంలో పైరవీలకు తావు లేకుండా ఆన్లైన్ ద్వారా రాజకీయాలకు అతీతంగా సబ్బండ వర్గాలకు సంక్షేమ పథకాలు అందించడం జరిగిందని గుర్తు చేశారు..గత ప్రభుత్వం లో పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు మంజూరు చేయలేదని దుష్ప్రచారం చేస్తున్నారని, 647000 రేషన్ కార్డులు మంజూరు చేయడం జరిగిందని, పౌరసరఫరాల శాఖ ద్వారా వివరాలు తెచ్చుకోవాలన్నారు.. గతంలో ఇందిరమ్మ ఇళ్ల లో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని, డబ్బులు, సిమెంట్ బస్తాలు అమ్ముకున్నారని, నేడైనా అవినీతి కి ఆస్కారం లేకుండా అర్హులకు అందేలా చూడాలని కోరారు..ఎన్నికల్లో ఇచ్చిన 6గ్యారంటీలతో పాటు 420 హామీలు అమలు చేయాలన్నారు..అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందకుంటే పోరాటం తప్పదని ఆయన హెచ్చరించారు. కెసిఆర్ హయాంలో మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్ ప్రాజెక్ట్ లు నిర్మించి, ప్రధాన కాలువలు పూర్తి చేసి గోదావరి జలాలు తీసుకురావడం జరిగిందన్నారు.చిన్న కాలువలు పూర్తి చేసి పంట పొలాలకు నీళ్లు అందివ్వాలని ఏడాది కాలంగా ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి గారు ప్రభుత్వం దృష్టి కి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదన్నారు.. యాసంగి లో ఒక్క ఎకరం ఎండినా ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు.

## సంక్షేమ పథకాలలో పేదలకే ప్రాధాన్యత దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి

**అడ్డాకుల, జనవరి 24 (ప్రజా జ్యోతి)**



రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలలో పేదలకే మొదటి ప్రాధాన్యత ఉంటుందని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అన్నారు. మూసాపేట మండలం జానంపేట్ గ్రామంలో శుక్రవారం నిర్వహించిన గ్రామసభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అర్హులైన ప్రతిఒక్కరికీ అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, అర్హులను గుర్తించేందుకే గ్రామసభలు ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు. ప్రభుత్వ పథకాలకు దరఖాస్తు చేసుకున్న అర్హులైన ప్రతి ఒక్కరికి పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అంద జేస్తామని వివరించారు. ఒక్క జానంపేట గ్రామంలోనే రైతులకు 2 కోట్ల 38 లక్షల రూపాయల రుణమాఫీ చేసామని, 640 కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 449 కుటుంబాలకు 500లకే సబ్సిడీ సిలిండర్ ఇచ్చామని తెలిపారు. దేశ చరిత్రలో కనివిని ఎరుగని రీతిలో రైతులకు ఏక కాలంలో 21 వేల కోట్లతో 25 లక్షల మంది రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేశామని, ఈనెల 26వ తేదీన రిపబ్లిక్ డే నాడు ఎకరానికి 6 వేల చొప్పున రైతు భరోసా వేస్తామని, అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలోనే 60 వేల ఉద్యోగాలు ఇచ్చామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రాజు, వివిధ శాఖల అధికారులు నాయకులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారంటీలకే దిక్కు లేదు ఎంపిటిసిల ఫోరం మాజీ జిల్లా అధ్యక్షుడు కిరణ్ గౌడ్

**జగదేవపూర్:జనవరి25(ప్రజాజ్యోతి)**



ప్రజలకు పథకాలు ఇచ్చింది లేదు ప్రచారం మాత్రం గొప్పుగా చెప్పుకుంటున్నారని, స్థానిక సంస్థల ఎన్నికల కోసమే గ్రామ సభల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మభ్య పెడుతుందని ఎంపీటీసీల ఫోరం జిల్లా మాజీ అధ్యక్షుడు కిరణ్ గౌడ్ అన్నారు. శుక్రవారం జగదేవపూర్ లో విలేకరులతో పాటు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పి నేడు అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్నా ఆరు గ్యారంటీ అమలు చేయలేదని మండిపడ్డారు. ఉచిత ఆర్టీసీ బస్ ప్రయాణం తప్ప మిగతా వాటన్నిటినీ తప్పుదారి పట్టించి ప్రజలను మభ్యపెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం స్థానిక సంస్థల ఎన్నికల కోసమే నాలుగు పథకాలు తెరపైకి తెచ్చారని లబ్ధిదారుల గుర్తింపు పేరుతో గ్రామాల్లో పోలీసుల కాపల మధ్య గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రజా పాలన అంటూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆన్ లైన్ చేసుకున్నప్పటికీ మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని ఆదేశించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. లబ్ధిదారుల నివేదికను చదవకుండా గ్రామములో ఎంతమంది దరఖాస్తు చేసుకున్నారో వారందరికీ పథకాలు అందిస్తామని తప్పుడు ప్రచారం చేస్తున్నారని వాపోయారు. పదేళ్ల టిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన పలు సంక్షేమ పథకాలు ప్రజలకు తెలుసాని ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేస్తుందో ప్రజలకు తెలుసాని చెప్పారు. గ్రామ సభల్లో ప్రజలే స్వయంగా తమ పేరు లేదని అధికారులను నిలదీస్తే కాంగ్రెస్ నాయకులు టిఆర్ఎస్ నాయకులు అడ్డుకుంటున్నారని ప్రచారం చేయడం జరుగుతుందన్నారు. గ్రామ సభలను టిఆర్ఎస్ నేతలు అడ్డుకోవడం లేదని, అర్హులందరికి పథకాలు అందించాలని ప్రజల పక్షాన ప్రశ్నించడం జరుగుతుందన్నారు.

# గణతంత్ర దినోత్సవ జెండా ఆవిష్కరణ వద్ద బాబా సాహెబ్ అంబేడ్కర్ పాటో తప్పనిసరిగ పెట్టాలి.

- డిబిఎఫ్ రాష్ట్రకార్యదర్శి దాసరి ఏగొండ స్వామి
- డిబిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు

రాయపోల్ జనవరి 24 ప్రజా జ్యోతి



గణతంత్ర దినోత్సవం జనవరి 26, 1950న భారతదేశం యొక్క రాజ్యాంగాన్ని ఆమోదించడం మరియు దేశం గణతంత్ర దేశంగా మారడాన్ని సూచిస్తుందని ఈ రొజున భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ పొటో తప్పని సరిగ పెట్టె విధంగా గజ్వేల్ డివిజన్ పరిదిలో అదేశాలివ్వాలని శుక్రవారం గజ్వేల్ ఆర్ డి ఓ చంద్రకళ కి దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు ల అద్వర్యంలో వినతిపత్రం ఇచ్చి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఈ రోజును గుర్తుచేసే వేడుకలు అద్భుతమైన సైనిక మరియు సాంస్కృతిక ప్రదర్శనలను కలిగి ఉంటాయని న్యూఢిల్లీలో, సాయుధ దళాల సిబ్బంది సైనిక బలాన్ని విస్తృతంగా ప్రదర్శిస్తూ కర్తవ్య మార్గంలో కవాతు చేస్తారన్నారు. గొప్ప కవాతుతో ప్రారంభమైన వేడుకలు, రాజధాని న్యూఢిల్లీలో, రాష్ట్రపతి భవన్ (ప్రెసిడెంట్ హౌస్) సమీపంలోని రైసినా హిల్ నుండి, కర్తవ్య మార్గం వెంట, ఇండియా గేట్ దాటి, చారిత్రాత్మక ఎర్రకోట మీదుగా జరుగుతాయన్నారు. ఈ రోజున, కర్తవ్య మార్గంలో ఉత్సవ కవాతులు జరుగుతాయి, ఇది భారతదేశానికి నివాళిగా, భిన్నత్వంలో దాని ఏకత్వాన్ని సూచుస్తూందన్నారు. గల్లీ నుండి ఢిల్లీ వరకు అందరు అదర్శంగా గొప్పగా జరుపుకునే జెండా ఆవుష్కరణ కార్యక్రమంలో గజ్వేల్ డివిజన్ పరిధిలో ప్రతి జెండా ఆవిష్కరణ వద్ద మహనుబావుడు భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ ప్రథిమను తప్పనిసరిగా పెట్టె విధంగా అదేశాలివ్వాలని కొరారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు,మండల అద్యక్షులు ఊశగారి చంద్రం పాల్గొన్నారు.

# తెలంగాణలో దరఖాస్తుల తో కాలయాపనా చేస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వం

- అరకొర మాఫీతో రైతులకు పెరిగిన రుణబాధలు
- దుబ్బాక నియోజకవర్గం బి ఆర్ ఎస్ పార్టీ యువజన నాయకులు ఎంగిలి నరేందర్

రాయపోల్ జనవరి 24 ప్రజా జ్యోతి



తెలంగాణలో దరఖాస్తులతో కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తుంది తప్ప పథకాలు అమలు చేయడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం సిగ్గుచేటు అని దుబ్బాక నియోజకవర్గం బి ఆర్ఎస్ పార్టీ యూత్ నాయకులు ఎంగలి నరేందర్ అన్నారు శుక్రవారం అయిన రాయపోల్ మండల కేంద్రంలో మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో పరిపాలన పడకేసిందని, అప్లికెషన్స్ స్వీకరిస్తూ కాలం గడుస్తుంది అని అన్నారు. 6 గ్యారంటీలు, ఆటే పోయినవి, రైతులకు సంపూర్ణ రుణమాఫీ జడేలేదు అని. రైతు ఏడ్చిన రాజ్యంఎద్దు ఏడ్చిన వ్యవసాయం మంచిది కాదంటారు. కేసీఆర్ రైతు సంక్షేమమే లక్ష్యంగా పదేండ్లు రాష్ట్రాన్ని పాలించారు. దేశమే తెలంగాణ వైపు చూసేలా వ్యవసాయాన్ని పండుగ చేశారు. కానీ, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలో అంతా తలకిందులైంది. సగటున రోజుకో రైతు తనువు చాలిస్తున్నాడు. రుణమాఫీ అరకొరగా కావడంతోపాటు ప్రభుత్వం నుంచి పెట్టుబడి సాయమూ అందడం లేదు. సాగునీటి ఇక్కట్లూ తోడవడంతో దిగుబడి పడిపోయింది. అప్పుల పాలై రైతులు బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. అని ఇకనైనా ఇచ్చిన హామీలు నెరవేర్చాలని, లేనిచో రాష్ట్ర వ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున్న ప్రజల పక్షాన పోరాటం చేస్తామని ఆయన హెచ్చరించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంతో లబ్ధి పొందిన వారు ఈరోజు గతం మర్చిపోయి అరుస్తున్నారు. జాగ్రత్త అని పేర్కొన్నారు.

# ఆడపిల్లలను చదివిద్దాం గజ్వేల్ ఐసీడీఎస్ ప్రాజెక్ట్ సీడీపీవో సరిత

రాయపోల్ జనవరి 24 ప్రజా జ్యోతి




ఆడపిల్లను పుట్టనిద్దాం ఆడపిల్లను ఎదగనిద్దాం ఆడపిల్లను చదవినిద్దామని ఆడపిల్లలు దేశానికే గర్వకారణమని గజ్వేల్ ఐసీడీఎస్ ప్రాజెక్ట్ సీడీపీవో సరిత అన్నారు. శుక్రవారం రాయపోల్ మండలం వడ్డేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ బాలిక దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలల హక్కులను పరిరక్షిస్తూ వారి భవిష్యత్తుపై ప్రణాళికలు వేస్తూ బాల్య వివాహాలను విద్యార్థులకు బాలల హక్కులు, బాలల పరిరక్షణ గురించి అవగాహన కల్పించడం జరిగింది. అలాగే ఆడపిల్లలు శారీరక ఎదుగుదల, సంపూర్ణ ఆరోగ్యం కోసం స్వచ్ఛమైన పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. అదే విధంగా బాలలకు ఉచిత నిర్బంధ విద్య హక్కు, అభివృద్ధి చెందే హక్కు, జీవించే హక్కు, రక్షణ పొందే హక్కు, భాగస్వామ్యం పొందే హక్కు ఉంటాయని వాటిని తల్లిదండ్రులు మరియు ప్రభుత్వాలు పరిరక్షించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. బాలలకు ఉండే సమస్యలను తల్లిదండ్రులకు విన్నవించుకోవడం ద్వారా పరిష్కరించుకోవచ్చన్నారు. బాల్య వివాహాల వల్ల ఆడపిల్లలకు ఆరోగ్యపరంగా ఎంతో నష్టం జరుగుతుందన్నారు. నేడు సమాజంలో అక్కడక్కడ ఆడపిల్లలపై దాడులు అత్యాచారాలు జరుగుతున్నాయని వాటి నుండి ఎలా రక్షణ పొందాలో విద్యార్థులకు వివరించారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ఆపరేషన్ ముస్కాన్ నిత్యం సందర్శన చేయడం ద్వారా నిర్మూలన చేయడానికి సమగ్రంగా ప్రణాళికల ద్వారా పనిచేయడం జరుగుతుందన్నారు.. బాలల హక్కులు, పరిరక్షణ, బాల్యవివాహాలు అరికట్టుట మొదలగు అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ షబానా,ఉపాధ్యాయులు రజిని, అంగన్వాడి టీచర్లు యాదమ్మ, రేణుక, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# ఫిల్డ్ అసిస్టెంట్ పై దాడి సరికాదు

జగదేవపూర్: జనవరి25(ప్రజాజ్యోతి)



నిర్మల్ జిల్లా సొన్ మండలం సాకేరా గ్రామలో ప్రజా పాలన గ్రామ సభలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లబ్ధిదారులు పేర్లు చదువు తుండగా గ్రామ ఫిల్డ్ అసిస్టెంట్ శ్రీనివాస్ పై దాడికి దిగడం సరికాదని ఫిల్డ్ అసిస్టెంట్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యాదగిరి అన్నారు. శుక్రవారం జగదేవపూర్ లో మాట్లాడుతూ ఉన్నత అధికారులు నుంచి వచ్చిన లిస్ట్ ని మాత్రమే చుదువుతున్న అని చెప్పిన వినకుండా భౌతిక దాడికి పాల్పడడం హేయమైన చర్య అన్నారు. దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని, దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# సిఐటియు జిల్లా కార్యవర్గ సభ్యులు మరాఠీ కృష్ణమూర్తికి మాతృవియోగం



జగదేవపూర్:జనవరి25(ప్రజాజ్యోతి)

సిఐటియు జిల్లా కార్యవర్గ సభ్యులు, జగదేవపూర్ మండల సిఐటియు నాయకులు, యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా నాయకులు మరాఠీ కృష్ణమూర్తి తల్లి మరాఠీ కిష్టమ్మ (85) సంవత్సరాలు అనారోగ్యంతో వారి స్వగ్రామం మునిగడపలో మృతి చెందినారు. వారిని సిఐటియు జిల్లా అధ్యక్ష ఉపాధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య బండ్ల స్వామి, గజ్వేల్ మండల నాయకులు సందీటి రంగారెడ్డి, కిష్టమ్మ మృతదేహానికి నివాళు లర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ద

# ప్రభుత్వ పథకాలు అర్హులకు అందించాలి

- సిపిఐ రాష్ట్ర మాజీ కౌన్సిల్ సభ్యులు దయానంద్ రెడ్డి

జగదేవపూర్:జనవరి25(ప్రజాజ్యోతి)



గ్రామాల అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందించాలని సిపిఐ రాష్ట్ర మాజీ కౌన్సిల్ సభ్యులు బట్టు దయానంద్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన జగదేవపూర్ లో విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న పథకాలు బాగానే ఉన్నాయని చెప్పారు. కానీ అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందించాలని కోరారు. ఇందిరమ్మ ఆత్మ భరోసా పథకంలో పది గుంటల వరకు ఉన్న లబ్ధిదారులకు కూడా అందించాలని తెలిపారు. అలాగే గుంట భూమిలేని ఇతర పనులు చేసే వారికి కూడా ఉపాధితో లింకు లేకుండా ఆత్మీయ భరోసా అందించాలని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్లలో ముందుగా నిరుపేదలకు అవకాశం కల్పించాలని చెప్పారు. గత ప్రభుత్వ పరిపాలనలో పది ఏళ్లలో ఎక్కడ కూడా గ్రామాల్లో పథకాలపై గ్రామసభలు నిర్వహించలేదని ప్రస్తుతం ప్రభుత్వం గ్రామాల్లో గ్రామసభలు నిర్వహిస్తే బిఆర్ఎస్ నేతలు గ్రామ సభలను అడ్డుకోవడం విడ్డూరకరమన్నారు. గ్రామంలో గ్రామ సభ ద్వారా చర్చలు పెడితేనే పథకాలకు సంబంధించిన అర్హులైన లబ్ధిదారులు గుర్తించడం జరుగుతుందన్నారు.

## ఎవరూ ఆందోళన చెందవద్దు



జగదేవపూర్: జనవరి25 (ప్రజాజ్యోతి)

రాష్ట్ర ప్రభుత్వం త్వరలో ప్రవేశపెడుతున్న నాలుగు పథకాలకు సంబంధించి లబ్ధిదారుల గుర్తింపు జరుగుతుందని గ్రామాలో అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందించడం జరుగుతుందని, ఎవరు కూడా ఆందోళన చెందవద్దని పశు గణన అభివృద్ధి సంస్థ మాజీ జిల్లా చైర్మన్ జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలం అలిరాజపేట గ్రామంలో గ్రామ సభ నిర్వహించారు. ముందుగా గ్రామ సభ ముసాయిదా కమిటీ లబ్ధిదారుల నివేదికను చదివి వినిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేసి తీరుతుందని పేర్కొన్నారు. ప్రజల సమక్షంలోనే లబ్ధిదారులను గుర్తించడానికి గ్రామాల్లో గ్రామసభల నిర్వహించడం జరుగుతుందన్నారు. కొంతమంది కావాలని గ్రామసభలో గొడవలకు శ్రీకారం చుడుతున్నారని అన్నారు. గ్రామం లో అర్హులైన ప్రతి ఒక్కరికి విడతల వారీగా ప్రభుత్వ పథకాలు అందించడం జరుగుతుందన్నారు. రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని అర్హులైన వారు ఎప్పుడైనా అధికారుల వద్ద దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. కార్యక్రమంలో ఏఓ వసంతరావు, అంగన్‌వాడీ సూపర్ వైజర్ భవాని, మాజీ సర్పంచ్ లక్ష్మి చంద్రశేఖర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ రమ్య రవి, మాజీ ఉపసర్పంచ్ రమేష్, వివిధ పార్టీల నాయకులు బాపురెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మల్లేశం, కృష్ణ, సత్తిరెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వం

**- అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందజేయాలి**
**- లక్ష్మాపూర్ తాజా మాజీ సర్పంచ్ కొలిచెలిమి స్వామి**

రాయపోల్ జనవరి 24 ప్రజా జ్యోతి



మరోసారి ప్రజలను మోసం చేయడానికి రేవంత్ సర్కార్ ముందుకు వస్తుందని కొలిచేలిమి స్వామి అన్నారు. శుక్రవారం గజ్వేల్ లోని అర్ అండ్ అండ్ కాలనీలోని లక్ష్మాపూర్ మాజీ సర్పంచ్ కొలిచేలిమి స్వామి మాట్లాడుతు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడచిన ప్రజలను పట్టించుకోకుండా సంవత్సర కాలం వృధా చేసిందన్నారు. స్థానిక సంస్థలు, మండల పరిషత్, జిల్లా పరిషత్, ఎన్నికలు ఉన్న సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలమై వచ్చే ఎన్నికలలో ఓడిపోతే ప్రజలలో చులకన అయిపోతామని రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం జనవరి 26వ తేదీ ప్రజలను మోసం చేయడానికి సిద్ధమైందనీ తెలిపారు. ప్రజా పాలనలో రేషన్ కార్డు కోసం అప్లికేషన్ పెట్టుకున్న ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేవలం స్థానిక సంస్థల ఎన్నికల కోసం మరొకసారి ప్రజలను మోసం చేయడానికి ఊరికి 20 రేషన్ కార్డు లిస్టు ప్రకటించి చేతులు దులుపు కుందామంటే ఊరుకోబోమని హెచ్చరించారు. ప్రజా పాలన అప్లికేషన్ పెట్టుకున్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు వర్తింప చేయాలన్నారు.

## ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ అందిస్తాం ఎంపీడీవో - లక్ష్మప్ప

(ప్రజా జ్యోతి) నంగునూరు



నంగునూరు మండలం మైసంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో గ్రామసభ నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మప్ప పాల్గొన్నారు అర్హులైన వారి అందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఆత్మీయ భరోసా రేషన్ కార్డులు రైతుభరోసా ప్రజా పాలనలో అందరికీ సకాలంలో అందిస్తామని ప్రజా ప్రభుత్వంలో రేవంత్ రెడ్డి పాలనలో ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని ఆయన మాట్లాడారు ఇట్టి కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మప్ప కాంగ్రెస్ నాయకులు దేవులపల్లి యదగిరి ఆర్ఐ జయ సూర్య స్పెషల్ అఫీసర్ జక్కుల రాజు సెక్రటరీ సుద్దాల శ్రీకాంత్ ముత్యాల యాదగిరి కాంగ్రెస్ పార్టీ జిల్లా కన్వీనర్ ఎస్సీ సెల్ ఇందిరమ్మ కమిటీ ముత్యాల బాలమణి న్యాలమడుగు సతీష్ రెడ్డి శేఖర్ ఎడబోయిన తిరుమల గంధ మల్ల బాపురాజు గ్రామ శాఖ అధ్యక్షుడు చిక్కుడు వెంకటేష్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తేలురాజు కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు గ్రామ పంచాయతీ సిబ్బంది మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ పరిరక్షణ రాష్ట్ర సదస్సుకు తరలిరండి

**- డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పెద్ద లింగన్న గారి శంకర్**

రాయపోల్ జనవరి 24 ప్రజా జ్యోతి



75 ఏళ్ళ భారత రాజ్యాంగ ఉత్సవాలలో భాగంగా డిబిఎఫ్ అధ్వర్యంలో శనివారం ఎర్రగుట్ట పంక్షన్ హాల్ లో జరిగే రాష్ట్ర సదస్సు కు ప్రతి ఒక్కరు తరలి రావాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ పిలుపు నిచ్చారు. భారత రాజ్యాంగ 75 ఏళ్ళ ఉత్సవాలలో భాగంగా డిబిఎఫ్ భారత రాజ్యాంగ దినోత్సవం నవంబర్ 26 నుండి జనవరి 26 గణతంత్ర దినోత్సవం వరకు రాష్ట్ర వ్యాప్తంగా భారత రాజ్యాంగ విలువల ప్రచారొద్యమాన్ని చెపట్టమన్నారు. కొట్లాది మంది అణగారిన వర్గాల జీవితాలలో వెలుగులు నింపినందున రాజ్యాంగ ఉత్సవాలను జరుపుకొవాల్సిన అవసరం ఎంతో వుదన్నారు. ఈ భారత రాజ్యాంగ పరిరక్షణ రాష్ట్ర సదస్సు కు ఆధిదులుగా వరంగల్ యంపి కడియం కావ్య, రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, ఎమ్మెల్యేలు నాగరాజు, రాజేందర్ రెడ్డి, మాజి ఎమ్మెల్యే వినయ్ బాస్కర్, డిబిఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు కొరివి వినయ్ కుమార్, ప్రొఫెసర్ రమ, ఎర్రగట్టు స్వామి తదితరులు హాజరవుతసరన్నారు. అతిధులకు అత్మీయ సన్మానం చెస్తున్నామన్నారు. ఉదయం 11 గంటలకు సదస్సు ప్రారంభ మౌవుతదని సకాలంలో హాజరు కావాలని కొరారు. ఈ సదస్సు లో యువ అంబేద్కరిస్టులకు బాబాసాహెబ్ డాక్టర్ బి.అంబేద్కర్ జివిత చరిత్ర, రాజ్యాంగాన్ని అందిస్తామని తెలిపారు.

## అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇస్తాం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

**- ఉపాధ్యాయులు ఈ వయసులోనే విద్యార్థులను చదువులో మెరుగుపరిచేదిశగా చర్యలు చేపట్టాలి: ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి**

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,జనవరి 24 (ప్రజా జ్యోతి):



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డు లేని వారికి రేషన్ కార్డు ఇవ్వాలన్న ఉద్దేశంతో గ్రామ గ్రామాన గ్రామ సభ, మున్సిపాలిటీలలో ప్రజా పాలన వార్డు సభ పేరిట నిర్వహిస్తున్న కార్యక్రమం ద్వారా నిరుపేదల వివరాలను సేకరించి అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డును అందించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. శుక్రవారం నారాయణపేట జిల్లా మఖ్తల్ మున్సిపాలిటీలోని 4,12,16 వార్డులలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన వార్డు సభ కౌంటర్ ను మఖ్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి సందర్శించారు. ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డు కోసమై దరఖాస్తు చేసుకునేందుకు వస్తున్న ప్రజలకు అధికారులు అన్ని విధాల కావలసిన వివరాలను అందిస్తూ వారి దరఖాస్తులు స్వీకరించాలని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అధికారులకు సూచించారు. ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులకు సంబంధించిన పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ధిదారుడికి అందజేయాలన్న సంకల్పంతో ఈ రాష్ట్ర ప్రభుత్వం గ్రామ గ్రామాన వార్డు వార్డున ప్రజా పాలన పేరుతో సభలు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. అర్హులైన నిరుపేద కుటుంబాలకు రేషన్ కార్డులు ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా అర్హులను గుర్తించడం జరుగుతుందన్నారు. విడుదల చేసినటువంటి లిస్టులో ఎవరివైనా పేరు లేకపోయినాచో వార్డు సభలలో కూడా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఇందిరమ్మ ఇండ్లను పూర్తిగా అర్హులైన వారికి ఇవ్వడం జరుగు తుందన్నారు. వార్డు సభలకు వచ్చిన ప్రతి దరఖాస్తును తప్పనిసరిగా పరిశీలించి అర్హులందరికీ పథకాలు వర్తింపజేయడం జరుగుతుందని అభివృద్ధి సంక్షేమ పథకాలు నిరంతరం కొనసాగుతాయని ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే వాక్యటి శ్రీహరి స్పష్టం చేశారు. అనంతరం అక్కడ ఉన్నటువంటి మండల ప్రాథమిక పాఠశాల ను, అంగన్వాడి కేంద్రాన్ని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి సందర్శించారు. పాఠశాలలలో ఉపాధ్యాయులు చదువును సరిగ్గా చెబుతున్నారా లేదా అని, సరైన మధ్యాన భోజనం పెడుతున్నారా లేదా అని విద్యార్థినీ, విద్యార్థుల ను అడిగి తెలుసుకొన్నారు. అంగన్వాడీ కేంద్రంలో అక్కడే ఉన్న పాఠ్యపుస్తకాన్ని తీసుకొని చిన్నారి విద్యార్థులకు పాటలు చెప్పారు. దీంతో ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు పాఠాలు చెప్తుంటే తన చిన్ననాటి చదువుకొనే రోజులను గుర్తు కొస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు వి.వెంకటేష్ (టీవీ9),కట్ట వెంకటేష్, బోయ వెంకటేష్, వార్డు కౌన్సిలర్ చీరాల సత్యనారాయణ,కే మణెమ్మ,బి.రవికుమార్, గణేష్ కుమార్, 16 వార్డు కౌన్సిలర్ కొండయ్య, మున్సిపల్ కమిషనర్ భోగేశ్వర్లు మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాల పై అవగాహన కలిగి ఉండాలి

**- అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్**

**వనపర్తి, జనవరి 24 (ప్రజా జ్యోతి):**

ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కలిగి ఉండడమే కాకుండా, వాటిని తప్పక పాటించాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాల సందర్భంగా శుక్రవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా స్థాయిలో రోడ్డు భద్రతపై ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. జిల్లాలోని అన్ని మండలాల్లో మండల స్థాయిలో ఎంపికైన విద్యార్థులకు జిల్లా స్థాయిలో క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ పోటీలలో పేపనగండ్ల విద్యార్థుల బృందం ప్రథమ స్థానంలో నిలవగా, మదనాపురం, కొత్తకోట మండలాల బృందాలు తర్వాతి స్థానాలలో నిలిచాయి. ఈ సందర్భంగా ఆయనకు కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రతి ఒకరు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కలిగి ఉండడమే కాకుండా, తప్పనిసరిగా నియమాలను పాటించాలని కూడా తెలిపారు.



బైక్ పై ప్రయాణించేటప్పుడు హెల్మెట్, షూస్ ధరించాలని సూచించారు. ఈ సందర్భంగా క్విజ్ పోటీలలో హాజరై అత్యుత్తమంగా ప్రతిభ కనబరిచిన వారిని అదనపు కలెక్టర్ అభినందించారు. గెలుపొందిన టీమ్ లకు త్వరలోనే బహుమతి ప్రధాన కార్యక్రమం ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల అభివృద్ధికి చదువు పునాది ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి





**నాగర్ కర్నూలు, జనవరి 24 ప్రజా జ్యోతి**

మహిళల అభివృద్ధికి చదువు పునాది లాంటిదని నాగర్కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్.కూచకుళ్ల రాజేశ్ రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జాతీయ బాలిక దినోత్సవ వారోత్సవాల ముగింపు కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళా సాధికారత సాధ్యం కావాలంటే బాలికలకు విద్యా ఎంతో అవసరమని, విద్యలో రాణించడంతోపాటు బాలికలు ఆత్మరక్షణకు కరాటే అలవాటు చేసుకోవాలని అన్నారు. నేడు మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని ప్రతి కుటుంబంలో విద్యను ప్రోత్సహించాలని, మహిళా సాధికారత కోసం ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని అది విద్య వల్లే సాధ్యమవుతుందని, ప్రభుత్వం బాలికల విద్యను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ప్రత్యేక రెసిడెన్షియల్, ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను ప్రారంభించానుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# పారదర్శకవంతమైన ప్రజాపాలనను అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**- అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరేలా ప్రత్యేక దృష్టి**

**- ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి**

**వనపర్తి, జనవరి 24 (ప్రజా జ్యోతి):**



తెలంగాణ రాష్ట్రంలో పారదర్శకవంతమైన ప్రజాపాలనను అందించడమే లక్ష్యంగా నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన గ్రామసభలను గ్రామ గ్రామాన నిర్వహిస్తుందని.. ఈ గ్రామసభల ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ పథకాల ద్వారా లబ్ధి చేకూరుతుందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పేర్కొన్నారు. వనపర్తి జిల్లా గోపాల్పేట మండలం ఏదుట్ల గ్రామంలో శుక్రవారం నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు గత పదేళ్లుగా బీ ఆర్ ఎస్ పార్టీ ప్రజలకు ఎలాంటి న్యాయం చేయలేదని ఆయన అన్నారు. గ్రామాలలోని నిరుపేదలకు పదేళ్లుగా ఒక్క రేషన్ కార్డు, కానీ ఇండ్లు కానీ ఇవ్వలేదని నేడు నిర్వహించే గ్రామ సభల్లో రేషన్ కార్డుల కోసం ఇందిరమ్మ ఇండ్ల కోసం వేలాదిగా దరఖాస్తులు వస్తున్నాయని తెలిపారు. దరఖాస్తు చేసుకునే ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరుతుందని ఎవ్వరు కూడా నిరాశ నిస్పృహలకు లోను కావద్దని బరోసా కల్పించారు. అధికారులు సైతం దరఖాస్తు చేసుకునే నిరుపేదల దరికీ ప్రభుత్వ పథకాల లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ పథకాల అమలులో అధికారులు నిర్లక్ష్యం వహించరాదని నిర్లక్ష్యం వహించే అధికారుల పై చర్యలు తప్పవని ఎమ్మెల్యే హెచ్చరించారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించే కార్యక్రమంలో భాగంగా గ్రామాలకు వచ్చే అధికారులకు గ్రామస్తులు సహకరించి ప్రభుత్వ లబ్ధి పొందాలని ఆయన సూచించారు. ప్రభుత్వం చేపట్టిన రేషన్ కార్డుల జారీ ప్రక్రియ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రక్రియ నిరంతరాయంగా కొనసాగుతుందని ప్రజలెవరు ఆత్రుత చెందాల్సిన అవసరం లేదని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో గోపాల్పేట, రేవల్లి, ఏదుల, మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ యువ నాయకుడు మృతి

**జడ్చర్ల జనవరి 24 (ప్రజా జ్యోతి)**



నియోజకవర్గంలోని నవాబుపేట మండల పరిధిలోని కొల్లూరు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు పిట్టల నిరంజన్ ( 32 )శుక్రవారం మృతి చెందాడు. ఈనెల 22వ తేది రాత్రి ప్రమాదవశాత్తు బైకు పైనుండి క్రింద పడి తీవ్రంగా గాయపడిన నిరంజన్ ను హైదరాబాద్ పట్టణంలోని హెల్ నెస్ ఆస్పత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. గురువారం బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ లక్ష్మారెడ్డి ఆస్పత్రిని సందర్శించి నిరంజన్కు మెరుగైన వైద్య చికిత్సలు అందించి త్వరగా కోలుకునేలా చూడాలని డాక్టర్లకు సూచించారు. లక్ష్మారెడ్డి చూసి వెళ్లిన కొన్ని గంటలలోపే నిరంజన్ చనిపోయారు. సోషల్ మీడియాలో అత్యంత చురుకుగా ఉండే నిరంజన్ మృతితో ఆ పార్టీ నాయకులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. ఆయన మృతితో బి ఆర్ ఎస్ పార్టీలోవిషాద ఛాయలు అలుముకున్నాయి. నిరంజన్ మృతికి సంబంధించి మృతుడి తల్లి సత్యమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై విక్రం తెలిపారు.

## గణతంత్ర దినోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలి

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



**వనపర్తి, జనవరి 24 (ప్రజా జ్యోతి):**

76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. జనవరి 26న ప్రభుత్వ పాలిటెక్నిక్ క్రీడా ప్రాంగణంలో ఏర్పాటు చేయనున్న గణతంత్ర వేడుకలను శుక్రవారం జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, డి.ఎస్పీ వేంకటేశ్వర రావు తో కలిసి స్థల పరిశీలన చేశారు. కార్యక్రమాన్ని తిలకించేందుకు వచ్చే అతిథులు, అధికారులు, విద్యార్థులు, ప్రజలకు కూర్చోడానికి సరైన వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. తాత్కాలిక వైద్య శిబిరం, తాగు నీరు వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. వేదిక ఏర్పాటు విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, స్వాతంత్ర్య సమర యోధులకు సన్మానం, పోలీస్ కవాతు, శకటాల ప్రదర్శన, జిల్లా అభివృద్ధి కార్యక్రమాల పై స్టాల్స్, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ వంటి కార్యక్రమాలు పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, డి.ఎస్.పి వెంకటేశ్వరరావు, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, ఏవో భాను ప్రకాష్, స్థానిక తహసిల్దార్ రమేష్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్ తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు నమూనా భూమి పూజ



**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి జనవరి24:**

నారాయణపేట జిల్లా మద్దూరు పట్టణ కేంద్రంలో ఇందిరమ్మ ఇల్లు నమూనా భూమి పూజ కార్యక్రమం శుక్రవారం రోజు ఎంపీడీవో ఆఫీస్ ఆవరణలో పిఏసిఎస్ చైర్మన్ నర్సిములు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు డైరెక్టర్ శంకర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్లకు 5 లక్షల రూపాయలు ప్రతి వినియోగదారునికి అందించడం జరుగుతుందని అన్నారు.ఇందిరమ్మ ఇల్లు నిర్మాణాలు నిరంతర ప్రక్రియ అని తెలుపుతూ ఇప్పటివరకు లిస్టులో పేర్లు రానివారు ఎప్పుడైనా ఎంపీడీవో ఆఫీసులో అర్హులైన లబ్దిదారులు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాహశీల్దార్ మహేష్ గౌడ్, ఎంపీడీవో నరసింహారెడ్డి, హౌసింగ్ ఏఈ హరికృష్ణ, కోస్గి మార్కెట్ యార్డ్ చైర్మన్ భీమప్ప, కాంగ్రెస్ నాయకులు, వివిధ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రద్ధతో చదివి లక్ష్యాన్ని చేరుకోవాలి

**-డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ కార్యదర్శి జి.సబిత**



**నాగర్ కర్నూల్,(టౌన్)జనవరి 24 ప్రజా జ్యోతి**

శ్రద్ధతో చదివి లక్ష్యాలను చేరుకోవాలని జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి జి.సబితా అన్నారు.రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ నాగర్కర్నూల్ ఆధ్వర్యంలో జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకుని మహాత్మ జ్యోతిరావు పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ రెసిడెన్షియల్ విద్యాసంస్థ ఉయ్యాల వాడలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లి గర్భంలో ఉన్నప్పుడే భ్రూణ హత్యలు జరుగుతున్నాయని,ఆరు నెలల గర్భవతి అయిన తల్లి గర్భంలోనే ఆడపిల్లలను చంపేస్తున్నారని అందువల్ల భ్రూణ హత్యలను అరికట్టడానికి ప్రభుత్వం లింగ నిర్ధారణ పరీక్షలు చేయకుండా చట్టం తీసుకువచ్చిందని,దీని ద్వారా ఆడపిల్లల భ్రూణ హత్యలను నివారించడం జరిగిందని అన్నారు.ఆడపిల్లలు ఎవరైనా ఆపదలో ఉన్నప్పుడు 100కు డయల్ చేసినట్లయితే పోలీసులు పది నిమిషాల్లో చేరుకుంటారని, ఎవరైనా ప్రత్యక్షంగా వేదిస్తే నిర్భయం గా మొదట ఉపాధ్యాయులకు తెలియ పరచాలని అన్నారు. అమ్మాయిలు 18 సంవత్సరాలు వచ్చే వరకు వివాహం చేసు కోరాదని అందుకు కఠినంగా శిక్షలు ఉన్నాయని మనం ఏ పని చేసినా నిబద్ధతతో పాటు కష్టపడే గుణం ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు మధుసూదన్ రావు, ఎస్.ఆర్ సత్యనారాయణ,శ్యాంప్రసాద్, రామ్ చందర్, కళాశాల ప్రిన్సిపల్ లలిత కుమారి, ఉపాధ్యాయ శాఖ ఉద్యోగులు, కోర్టు ఎం.కేశవరెడ్డి రాజు,వంశీ,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీలకు అతీతంగా పని చేసుకుందాం పట్టణాన్ని అభివృద్ధి పరచుకుందాం

**- రాజకీయాలకు లాస్ట్ డేట్ లేదు**

**- వనపర్తి మున్సిపల్ సమావేశంలో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**

**వనపర్తి, జనవరి 24 (ప్రజా జ్యోతి):**



పార్టీలకతీతంగా వనపర్తి పట్టణంలోని అందరం పనిచేసి పట్టణాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసుకుందామని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం వనపర్తి మున్సిపాలిటీ సాధారణ సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. మున్సిపల్ సమావేశం స్నేహపూర్వక వాతావరణంలో అభివృద్ధి అంశాలపైనే చర్చించాలని పార్టీలకతీతంగా పరస్పర సహకారాలతో వ్యవహరిస్తేనే పట్టణంలో పూర్తిస్థాయిలో అభివృద్ధి సాధ్యమవుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భంగా వార్డుల వరంగా కౌన్సిలర్లు పేర్కొన్న సమస్యలను ఆయన విన్నారు. పార్టీలపరమైన భేదాభిప్రాయాలు లేకుండా 33 వార్డులలో ఒకే రకమైన అభివృద్ధి పనులు చేపట్టేందుకు అందరూ సహకరించాలని ఆయన సూచించారు. వనపర్తి పట్టణంలో టాక్స్ లకు సంబంధించి వివరాలు సేకరించి నిబంధనల ప్రకారం వ్యవహరించాలని ఎమ్మెల్యే అన్నారు. డబల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపులో రోడ్డు కటింగ్ బాధితులకు కాకుండా ఇతరులకు కేటాయించినట్లు ఉన్న ఆరోపణలపై విచారించి నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు కౌన్సిలర్లు సైతం కలిసి రావాలని ఎమ్మెల్యే కోరారు. పత్రికా మిత్రులకు ఇచ్చిన ఇళ్ల స్థలాలకు సంబంధించినటువంటి విషయంలోను ఎలాంటి ఆధారాలు లేవని వాటిపై కూడా పూర్తిస్థాయిలో విచారణ నిర్వహించి అర్హులైన వారందరికీ ఇళ్ల స్థలాలు ఇప్పించేల చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పట్టణంలో ప్రస్తుతం జరుగుతున్న,పలు దశల్లో పురోగతిలో ఉన్న పనులను ఎట్టి పరిస్థితుల్లో పూర్తి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. వనపర్తి మున్సిపాలిటీ ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసుకుందామని అందుకు తాను అన్ని వేళల సహకారం ఉంటదని పేర్కొన్నారు. పదవి కాలం పూర్తయ్యి సందర్భంగా ఎమ్మెల్యే పట్టణంలోని కౌన్సిలర్లు అందర్నీ పూలమాలలతో, శాలువాలతో, జ్ఞాపికలతో సత్కరించారు. ఈ కార్య క్రమంలో మున్సిపల్ చైర్మన్ పుట్టపాకుల మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, కమిషనర్ పూర్ణచందర్, 33 వార్డుల కౌన్సిలర్లు, మున్సిపల్ కార్యాలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు బాలికల చదువును ప్రోత్సహించాలి

**- చైల్డ్ వెల్ఫేర్ కమిటీ మెంబర్ విజయ్**

**వనపర్తి, జనవరి 24 (ప్రజా జ్యోతి):**



అమ్మాయిల చదువు దేశానికే వెలుగులాంటిదని, ప్రతి ఒక్కరు బాలికల చదువును ప్రోత్సహించాలని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ మెంబర్ విజయ్ అన్నారు. శుక్రవారం జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా మహిళ శిశు సంక్షేమ శాఖ లోని జిల్లా మహిళా సాధికారిక కేంద్రం వనపర్తి వారు బేటి బచావో బేటీ పడావో పథకము దశాబ్ది పూర్తయిన సందర్భంగా జాతీయ బాలిక దినోత్సవం వారోత్సవాల్లో భాగంగా జాతీయ బాలిక దినోత్సవం వేడుకను బలకిస్టాపూర్ కస్తూర్బా గాంధీ పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సి డబ్ల్యు సి మెంబర్ విజయ్ మాట్లాడుతూ.. అమ్మాయిల చదువు ప్రతి ఇంటికి, దేశానికే వెలుగులాంటిదని ప్రతి ఒక్కరు కూడా బాలికలను ప్రోత్సహించాలని కోరారు. ప్రతి సంవత్సరం జనవరి 24న జాతీయ బాలిక దినోత్సవం నిర్వహించబడుతుందని అన్నారు. సమాజంలో బాలికల సంరక్షణ, హక్కులు, ఆరోగ్యం, విద్య, సామాజిక ఎదుగుదల మొదలైన అంశాల పైన అవగాహన చేస్తూ అమ్మాయి విద్యలో అభివృద్ధి చెందినట్లయితే సామాజికంగా ఆర్థికంగా కూడా అభివృద్ధి చెందుతుందనీ తెలిపారు. దేశ భవిష్యత్తులో వారి యొక్క పాత్ర చాలా అమూల్యమైనదని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిసిపిఓ రాంబాబు, జిల్లా మహిళా సాధికారిక కేంద్రం నుండి జెండర్ స్పెషలిస్టులు, శ్రీవాణి, సలోమి, సఖి కేస్ వర్కర్ శ్రావణి, విద్యార్థులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనం నలిపితే ఇక కటకటాల్లోకి

**-తాండూరులో ట్రాఫిక్ రూల్స్ రూల్స్ కఠినతరం**

**-వెల్లడించిన సీఐ సంతోష్ కుమార్**

**తాండూర్ జనవరి 24 ప్రజా జ్యోతి:**




తాండూరులో ట్రాఫిక్ రూల్స్ ను మరింత కఠిన తరం చేసున్నట్లు తాండూరు పట్టణ సిఐ సంతోష్ కుమార్ వెల్లడించారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన వ్యక్తులతో పాటు వాహన లైసెన్సు పత్రాలు లేకపోవడం వంటి వారిపై కేసు నమోదు చేసిన పట్టణ పోలీసులు శు క్రవారం కోర్టు ముందు హాజరు పర్చగా ఇట్టి కేసును పరిశీలించిన జిల్లా అసిస్టెంట్ కలెక్టర్, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ ఉమా హారతి (ఐఏఎస్) ఇద్దరు వ్యక్తులకు ఒకరోజు జైలు శిక్షతోపాటు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల జరిమానా విధించినట్లు తాండూరు పట్టణ సీఐ సంతోష్ కుమార్ ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాండూరు పట్టణ పరిధిలో మద్యం సేవించి వాహనాలు నడిపిన కరన్ కోట్ గ్రామానికి చెందిన రవి చారి తండ్రి భీమయ్య ,మోహన్ తండ్రి నాగేంద్రప్పలకు ఒక రోజు జైలు శిక్ష, రూ 1000 రూపాయల జరిమానా విధించినట్లు చెప్పారు. అదేవిదంగా మద్యం సేవించి వాహనాలు నడిపిన మరో 9 మందికి కూడ ఒక్కొక్కరికి 1000 రూపాయల జరిమానా విధించారన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ ఇతర ధ్రువ పత్రాలు లేకుండా డ్రైవింగ్ చేస్తూ పట్టుబడిన మరో 9 మందికి ఒక్కొక్కరికి రూ 2500ల రూపాయల జరిమానా విధించగా తోపుడు బండ్లతో ట్రాఫిక్ కు అంతరాయం కలిగిస్తున్న మరో ఇద్దరికీ ఒక్కొక్కరికి రూ 500ల రూపాయల జరిమానా విధించడం జరిగిందని వివరించారు. అంతేకాకుండా ఎవరైనా సరే మద్యం సేవించి వాహనాలు నడిపిన, అలాగే ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించని వారిపైన చట్టరీత్య కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తామని మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వై మహేందర్ రెడ్డి

**మోమిన్ పేట్ జనవరి 24( ప్రజా జ్యోతి)**

ప్రత్యేక అధికారి, తహసిల్దార్ మనోహర్ చక్రవర్తి అన్నారు. శుక్రవారం మండలపరిధిలోని మొరంగ పల్లి గ్రామంలోప్రజా పాలన సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ... వ్యవసాయ యోగ్యమైన భూములను గుర్తించి రైతు భరోసా అందించడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, కొత్త రేషన్ కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు అధికారులు ఫీల్డ్ వెరిఫికేషన్ చేయడం జరిగిందన్నారు. వెరిఫికేషన్ జాబితాను గ్రామ,వార్డు సభలలో సభ్యులకు వినిపించామన్నారు. అర్హత ఉండి జాబితాలో పేరు లేని వారి గురించి సభలో దరఖాస్తులను స్వీకరిస్తామన్నారు. కొత్త రేషన్ కార్డుల జారీకి, కార్డులో మార్పులు, చేర్పుల కోసం ప్రజాపాలన కార్యక్రమం సోషియో ఎకనమిక్ సర్వే ద్వారా సేకరించిన డేటా ఆధారంగా దరఖాస్తు చేసుకున్న జాబితాను సిద్ధం చేశామన్నారు. జాబితాలో అభ్యంతరాలు ఉంటే సభలలో ఏర్పాటుచేసిన కౌంటర్లలలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. లిస్టులో పేరు లేని వారు మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. గ్రామ వార్డు సభలలో



చదివే లిస్టులో పేర్లు లేని వారు ఎవరు కూడా ఆందోళన చెందకుండా ఉండాలని, దరఖాస్తులను స్వీకరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయలక్ష్మి ఎంపీ ఓ యాదగిరి మాజీ ఎంపీపీ ఒగ్గు మల్లయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి ఈ వెంకటయ్య మానేయ యాదవ్ పంచాయతి కార్యదర్శి రాణి ఫీల్డ్ అసిస్టెంట్ బి చ్చయ్య గ్రామస్తులు లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం తోనే గ్రామాలు అభివృద్ధి ప్రజాపాలన గ్రామ సభలో పాల్గొన్న ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి

**బషీరాబాద్ జనవరి 24ప్రజా జ్యోతి**

కాంగ్రెస్ ప్రభుత్వం తోనే గ్రామాల అభివృద్ధి అని ప్రజా పాలనలో ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి అన్నారు. బషీరాబాద్ మండలం నవల్గా,కోర్విచెడ్, గ్రామంలో ప్రజాపాలనలో భాగంగా శుక్రవారం రోజు గ్రామ ప్రజలతో, నాయకులతో కలిసి ప్రజాపాలన గ్రామ సభలో పాల్గొన్న, తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి, ఈ సందర్భంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గత 10 సంవత్సరాల క్రితం కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఇండ్లు మాత్రమే ఉన్నాయి కావున గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలు పరిపాలించిన ఏ ఒక్క ఇల్లు ఇవ్వలేని దద్దమ్మ ప్రభుత్వం ఎందుకంటే బి ఆర్ ఎస్ నాయకులకు మతిమరుపు ఎక్కువై మాట్లాడుతున్నారు వారి మాటలకు మోసపోకండి. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రతి ఒక్క రైతుకు రెండు లక్షల రుణమాఫీ చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని చెప్పాలి. అంతేకాకుండా ప్రతి కుటుంబానికి రేషన్ కార్డ్ లేనటువంటి వారికి తప్పకుండా రేషన్ కార్డు ఇప్పించే బాధ్యత మరియు ఇందిరమ్మఇల్లు. ఇందిరమ్మ సౌభాగ్య పథకం అంటే ఉపాధి హామీ పాథకం లొ పని చేసినవారు భూమి లైనటువంటి కుటుంబానికి సంవత్సరానికి 12 వేల రూపాయలు వారి అకౌంట్లో వేయబడును. 26 జనవరి తర్వాత ప్రతి రైతుకు ఎకరానికి 12,000 వేయిల చొప్పున సంవత్సరానికి వేయడం జరుగుతుందని అన్నారు. కాబట్టి కాంగ్రెస్ ప్రభుత్వం హయంలో వచ్చిన తర్వాత ప్రతి పేద కుటుంబానికి అన్నగా నిలిచిన ప్రభుత్వం మన కాంగ్రెస్ ప్రభుత్వం



అని చెప్పాలి, రుణమాఫీ కానటువంటి రైతులు ఇబ్బందులు పడకూడదు ప్రతి ఒక్కరికి మాఫీ అయ్యో వరకు నేను మీకోసం పోరాడుతానని ఎమ్మెల్యే పేర్కొన్నారు,ఈ. కార్యక్రమం మండల పార్టీ అధ్యక్షుడు కలల్ నర్సిములు గౌడ్. వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మన్ రావు. తాసిల్దార్ వై,వెంకటేష్. ఎంపీడీవో విజయ్ కుమార్. సొసైటీ చైర్మన్ వెంకట్ రాంరెడ్డి. మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవ్ రెడ్డి. సొసైటీ వైస్ చెర్మన్ అజయ్ ప్రసాద్. రాకేష్ మహారాజ్, ఏఎంసి వైస్ చెర్మన్ చందర్ నాయక్. బషీరాబాద్ ఎస్ఐ పి శెంకర్. శంకరప్పా. గోపాల్ రెడ్డి.శెంకర్ రెడ్డి. మాజీ సర్పంచులు. మాజీ ఎంపిటిసిలు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ ,మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యం

**మోమిన్ పెట్ జనవరి 24 ప్రజా జ్యోతి**

అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యమని ఎంపీడీవో విజయలక్ష్మి పేర్కొన్నారు శుక్రవారం మోమిన్ పెట్ మండల కేంద్రంలో ప్రభుత్వం నిర్వహిస్తున్న పలు సంక్షేమ పథకాలు అందించే అందుకే గ్రామ సభలు ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాలలో రేషన్ కార్డు లేని వారికి ఇందిరమ్మ ఇండ్లు లేని వారికి రైతు భరోసా ఇవ్వడానికి అర్హులైన ప్రతి ఒక్కరికి చేరే విధంగా కృషి చేయడానికి గ్రామ సభలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు ప్రభుత్వం ఇస్తున్న పథకాలను గ్రామ ప్రజలు సద్వినియోగపర్చుకోవాలని ఆమె కోరారు గ్రామాలలో అభివృద్ధి పనులకు ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని తెలిపారు కాంగ్రెస్ హయాంలో ప్రతి పౌరునికి ఉద్యోగ అవకాశాలు కల్పించే అందుకే ప్రయత్నం చేస్తుందని వారు అన్నారు ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి సదానందం ఎమ్మార్వో మనోహర్ చక్రవర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి అగ్రికల్చర్ ఆఫీసర్స్ సిబ్బంది గ్రామపంచాయతీ సిబ్బంది పోలీస్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు





# ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరికి అందుతాయి:తాహసిల్దార్ మహేష్ గౌడ్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి జనవరి24:**

నారాయణపేట జిల్లా మద్దూరు మండలం ప్రజా పాలన గ్రామసభలో తహసిల్దార్ మహేష్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరికి అందుతాయి ఎవరు ఆందోళన చెందవద్దని తెలిపారు.మద్దూర్ గ్రామ ప్రజలకు అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రైతు భరోసా ఇందిరమ్మ ఇండ్లు అందుతాయని ఆయన అన్నారు.ఎవరికైనా అర్హులైన వారికి రాకపోతే మద్దూరు ఎంపీడీవో ఆఫీసులో ప్రజా పాలన సెంటర్లో దరఖాస్తు చేసుకోవాలని ఆయన ప్రజలకు వివరించారు.అనంతరం పిఎసిఎస్ చైర్మన్ నర్సిములు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నిరుపేదలకు ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తామని తెలిపారు. మద్దూర్ ప్రజాపాలన గ్రామ సభలో లిస్టులో పేరు లేని వారు ఎవరు అధైర్యపడవద్దని ఆయన ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి విలోక్ ఆయా శాఖ అధికారులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలి

**- మండల విద్యాధికారి మద్దిలేటి**



**వనపర్తి, జనవరి 24 (ప్రజా జ్యోతి):**

విద్యార్థులు తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని మండల విద్యాధికారి మద్దిలేటి సూచించారు. శుక్రవారం స్థానిక నారాయణ పాఠశాలలో నిర్వహించిన జోనల్ స్థాయి మాస్టర్ ఒరేటర్ కాంటెస్ట్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ పోటీల ద్వారా విద్యార్థుల అంతర్గత నైపుణ్యాలను వెలికి తీయడం ప్రధాన ఉద్దేశమని ఈ సందర్భంగా నిర్వాహకులు తెలిపారు. వనపర్తి, షాద్ నగర్, నారాయణ పాఠశాలల విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన ఎంఈఓ మద్దిలేటి మాట్లాడుతూ.. గమనించడం, మాట్లాడటం, చదవడం, రాయడం (ఎల్ఎస్ఆర్డబ్ల్యూ) వంటి నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడం ప్రతి విద్యార్థికి అవసరమని సూచించారు. విద్యార్థులు ఎప్పటికప్పుడు తమ నైపుణ్యాలను మెరుగుపరుచు కోవాలని, ఈ పోటీల్లో పాల్గొనడం ద్వారా తమ భవిష్యత్తుకు పునాది వేసుకోవాలని పేర్కొన్నారు. నారాయణ సంస్థల డీజీఎం వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు ఇలాంటి పోటీల్లో పాల్గొనడం ద్వారా స్వీయనైపుణ్యాలను మెరుగు పర్చుకోవాలని, భవిష్యత్తులో మరింత పురోగతి సాధించేందుకు నిరంతరం శ్రమించాలన్నారు. విద్యార్థుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడమే లక్ష్యంగా ఇలాంటి కార్యక్రమాలు కొనసాగుతాయని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నారాయణ సంస్థల మహబూబ్నగర్ ఏజీఎం, ఆర్ అండ్ డీ సభ్యులు, ఆర్ఎస్టిలు,ప్రిన్సిపాళ్లు, కోఆర్డినేటర్లు, ఉపాధ్యాయులు, తల్లి దండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యం

**– మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి**



**మోమిన్ పెట్ జనవరి 24 (ప్రజా జ్యోతి)**

గ్రామాల అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి అన్నారు శుక్రవారం మోమిన్ పెట్ మండల పరిధిలోని చిట్టెంపల్లి గ్రామంలో శాసనసభాపతి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఆదేశాల మేరకు సిసి రోడ్డు పనులను మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సుభాష్ తో కలిసి టెంకాయ కొట్టి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ప్రతి గ్రామానికి సిసి రోడ్లు వేయడం జరుగుతుందని ఆయన అన్నారు చిట్టెంపల్లి గ్రామానికి 10 లక్షలతో సీసీ రోడ్లను ప్రారంభించడం జరిగిందన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలతో ముందుకు వస్తుందని ప్రతి లబ్ధిదారునికి చేరే విధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని అన్నారు రైతు భరోసా అతి తొందరగానే వస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు మనసు స్వామి సర్దార్ నాయక్ బాబు గేమ్ నాయక్ సభావత్ రాజు నాయక్ జైపాల్ నాయక్ మోహన్ రవీందర్ నాయక్ విజయ నాయక్ రెడ్డి నాయక్ రామ్ సింగ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు బిఆర్ఎస్ ముఖ్య నాయకులతో ప్రత్యేక సమావేశం



**తాండూర్ జనవరి 24 ప్రజా జ్యోతి:**

రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేర్చకుండానే ప్రజా పాలన పేరుతో ప్రజలను మభ్య పెట్టేందుకు దరఖాస్తులను స్వీకరించి మాయలో పడిస్తుందని బిఆర్ఎస్ పార్టీ తాండూరు మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి పేర్కొన్నారు. దీంతో తాండూర్ పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి నివాసం వద్ద ప్రజా పాలన ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న మోసంపై నేడు ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ సమావేశానికి తాండూరు మండల బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, వివిధ గ్రామాలకు చెందిన మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు ప్రజా ప్రతినిధులు పాల్గొనాల్సిందిగా కోరారు. ఈ సమావేశం శనివారం ఉదయం 11 గంటలకు జరుగుతుందని పేర్కొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో అవకతవకలు గ్రామ సభలో గందరగోళం

**– అధికారులను నిలదీసిన ప్రజలు**

**కొల్చారం( ప్రజాజ్యోతి )**



ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో అవక తవకలు జరిగాయని అర్హులైన లబ్ధిదారులు ఆరోపిస్తూ ఆందోళనకు చేపట్టారు. మండల కేంద్రం కొల్చారంలో శుక్రవారం నాడు తహసీల్దార్ అధ్యక్షతన ప్రజాపాలన గ్రామసభలో ప్రజలు అయనతో వాగ్వాదానికి దిగారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా, రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇండ్లు తదితర పథకాల గురించి వివరించారు. కాగా ఇందిరమ్మ ఇండ్లు సంబంధించిన 549 మంది లబ్ధిదారుల పేర్లను తహసిల్దార్ చదువుతుండగా ఇండ్లు ఉన్న వారికే ఇండ్లు మంజూరు చేస్తున్నారంటు అర్హులైన నిరుపేదలకు సంబంధించిన పేర్లు లిస్టులో లేకపోవడంతో ఆగ్రహనికి గురయ్యారు. 9 వందల పై చిలుకు ఇండ్లను సర్వే చేసిన మిగతావి పేర్లు జాబితాలో ఎందుకు రాలేవని అధికారులపైకి దూసుకెళ్లారు. పంచాయతీ కార్యదర్శి అంజయ్య ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన జాబితాలో అనర్హులను చేర్చారని అర్హులైన వారు అసహనం వ్యక్తం చేస్తూ పంచాయతీ కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. తదనంతరం తహసీల్దార్ మాట్లాడుతూ అర్హులైన వారందరికీ కూడా విడతల వారిగా ఇండ్లు మంజూరు అవుతాయని జాబితా లో పేర్లు లేని మళ్ళీ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశం లో ఏపీవో మైపాల్ రెడ్డి, చైర్మన్ మనోహర్, నాయకులు దేవన్న గారి శేఖర్, రాజగౌడ్, ప్రభాకర్, ముత్యం ప్రవీణ్, గ్యాస్ కృష్ణ, చిన్న రాములు చింతల యాదగిరి, సంతోష్, సంఘామేశ్వర్, చెన్నయ్య, మహేశ్వర్ రెడ్డి భాస్కర్, బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన వారందరికీ పథకాలు అందాలి ఎమ్మెల్యే సునీత రెడ్డి

**కౌడిపల్లి ప్రజా జ్యోతి జనవరి 24**




ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందించాలని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డి అన్నారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డు ల విషయంలో లబ్ధిదారులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని అధికారులు సరైన సమాధానం చెప్పకుండా గ్రామ సభలో వందల పేర్లు చదువుతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తుందన్నారు. రైతు రుణమాఫీ 30 శాతం కూడా కాలేదని రైతులకు భారంగా మారిందన్నారు. కుల గణన సర్వే ఆధారంగా రేషన్ కార్డులు ఇవ్వడంతో అర్హత ఉన్న వారికి కూడా రేషన్ కార్డులు అందడం లేదన్నారు. ఆత్మీయ భరోసాపై ఆంక్షలు పెట్టి లబ్ధిదారులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరిని గుర్తించి లబ్ధి చేకూరేలా అధికారులు పనిచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రామా గౌడ్, దుర్గారెడ్డి, ప్రవీణ్ కుమార్, రాజు నాయక్, యువ నాయకుడు పోల నవీన్ కుమార్, మంగళపర్తి సందీప్, రాములు, శేఖర్ గుప్తా, అమర్ సింగ్, అమర్ సింగ్, మాధవరెడ్డి, బీస పురుషోత్తం , శ్రీనివాస్ రెడ్డి, నర్సింలు, రాయగిరి, సంగప్ప, రుద్రప్ప, రవి సాగర్, సుధాకర్, రాజశేఖర్, టిఆర్ఎస్ కార్యకర్తలు ఉన్నారు.

## గ్రామ సభలో రసాబాస అర్హులందరికి సంక్షేమ పథకాలు

**– మండల వ్యవసాయధికారి శ్వేత కుమారి**

**కొల్చారం (ప్రజాజ్యోతి)**



అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని ప్రత్యేకాధికారీ మండల వ్యవసాయాధికారి శ్వేత కుమారి అన్నారు శుక్రవారం పైతర గ్రామంలో ప్రజా పాలన గ్రామసభ అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేకాధి కారి శ్వేత కుమారి మాట్లాడుతూ, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డుల, మంజూరు కోసం ప్రభుత్వం గ్రామ సభలు నిర్వహిస్తూ పేద ప్రజలకు లబ్ధి చేకూర్చాలని లక్ష్యంతో ముందుకెళు_ందని తెలిపారు. ఎలాంటి వ్యవసాయ భూమి లేకుండా 2023-2024లో కనీసం 20 రోజులపాటు ఉపాధి హామీల్లో పనులు చేసి ఉన్న వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి రూ 12 వేలు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. రైతు భరోసా కింద ఈనెల 26వ తేదీ నుండి రైతుల అకౌంట్లో డబ్బులు వేయడానికి ప్రభుత్వం సిద్ధం చేసిందనిన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ రోజా, పంచాయతీ కార్యదర్శి మహేష్, నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, ఎల్లుగారి శ్రీనివాస్ రెడ్డి, కుమ్మరి భూమయ్య, యాదవ రెడ్డి, కుమ్మరి శివకుమార్, కార్తీక్ రాజ్ , మాడబోయిన శేఖర్, బోయిని అంతయ్య, పుట్టి శివ ,కుమ్మరి ప్రవీణ్, దూదేకుల ఇబ్రహీం, షాదుల్లా, మరెల్లి ప్రభాకర్, సొంగ గణేష్ , చిప్ప రాజు, తదితరులు ఉన్నారు.

# అభివృద్ధికి కేరాఫ్ గా మెదక్ ను తీర్చిదిద్దుతా





- 146 లక్షల వయ్యంతో జంతు జన్మకేంద్రం, స్ట్రీట్ వెండార్ మార్కెట్
- మైనార్టీ కమ్యునిటీ హాల్ లను ప్రారంభించిన ఎమ్మెల్యే
- 50 లక్షల వ్యయంతో సబ్ సెంటర్, సిసి డ్రైన్, బిసి కమ్యూనిటీ హాల్ల
- నిర్మాణాలకు శంఖుస్థాపన చేసిన ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్

మెదక్ (ప్రజాజ్యోతి )

మెదక్ నియోజక వర్గాన్ని అభివృద్ధిలో ముందు వరసులో ఉంచుతానని శాసనసభ్యులు మైనం పల్లి రోహిత్ స్పష్టం చేశారు.మెదక్ పట్టణంలో శుక్రవారం పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు మరియు శంఖుస్థాపన కార్యక్రమాలను మెదక్ నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ ప్రారంభించారు. మొదటగా 5వ వార్డు లోని దుబ్బతోటలో జంతు జన్మ కేంద్రాన్ని 84 లక్షల రూపాయల వ్యయంతో ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. అదే విధంగా 21వ వార్డు పోస్టాఫీసు వెనుకాల స్ట్రీట్ వెండార్ మార్కెట్ ను 42 లక్షల రూపాయల వ్యయంతో ప్రారంభించారు. అనంతరం 14వ వార్డులోని తొల్లబస్తీలో మైనార్టీ కమ్యునిటీ హాల్ ను 20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన దానిని ప్రారంభించారు. అంతే కాకుండా మరో 50 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేశారు. 14వ వార్డులోని తొల్లబస్తిలో సబ్ సెంటర్ కు 20 లక్షల రూపాయల వ్యయంతో శంఖుస్థాపన చేశారు. కాగా 23వ వార్డులోని శివాలయం దేవాలయం ప్రక్కన సిసి డ్రైన్ మరియు బిసి కమ్యునిటీ హాల్ కు 15 లక్షల వ్యయంతో పనులకు శంఖుస్థాపన చేశారు. అనంతరం 28వ వార్డు కోలిగడ్డలోని హనుమాన్ దేవాలయం వద్ద సిసి రోడ్డు మరియు ఆర్.సి.సి. స్లాబ్ పనులకు 15 లక్షల రూపాయల వ్యయంతో శంఖుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ మాట్లాడుతూ మెదక్ నియోజక వర్గాన్ని అభివృద్ధిలో ముందు వరసులో ఉంచుతానని ఆయన పేర్కొన్నారు. అంతే కాకుండా రాబోయే రోజుల్లో మరింతగా మెదక్ ను అభివృద్ధి చేసి చూపిస్తానని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ తొడుపునూరి చంద్రపాల్, కౌన్సిలర్ లు దాయర లింగం, దొంతి లక్ష్మి ముత్యం గౌడ్, ఆవారి శేఖర్, లక్ష్మినారాయణ గౌడ్, రాగి అశోక్, వసంత్ రాజ్, ప్రవీణ్ గౌడ్, మహ్మద్ సమీ, కాంగ్రెస్ పార్టీ నాయకలు బొజ్జ పవన్, ముజాంబిల్, మందుగుల గంగాధర్, ఉమర్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూడూరి ఆంజనేయలు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హఫీజ్ మోల్సాబ్, దాయర రవి, అమర్, శివరామక్రిష్ణ, సూఫి, పురం వెంకట నారాయణ, భూపతి, తాహేర్ లతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

టియుడబ్ల్యుజెయు క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే డా. రోహిత్.

మెదక్ పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు విచ్చేసిన నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ శుక్రవారం టియుడబ్ల్యుజెయు నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు.

# స్థానిక ప్రభుత్వ మైనారిటీ బాలికల కళాశాలలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు



- సీనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ సూరి కృష్ణ

జహీరాబాద్, జనవరి 24( ప్రజా జ్యోతి న్యూస్ )

మండల లీగల్ సర్వీసెస్ కమిటీ వారి ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ మైనారిటీ బాలికల కళాశాలలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సును సీనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ శ్రీ సూరి కృష్ణ గారు నిర్వహించి విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. న్యాయమూర్తి మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి చక్కగా చదువుకోవాలని, చదువుతోపాటు సాధారణ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. విద్యార్థులు నిత్యజీవితంలో చిన్న చిన్న సమస్యలు ఎదురుకాకుండా ఉండడానికి, ఒకవేళ సమస్యలువస్తే వాటిని అధిగ మించడానికి చట్టాలు తొడ్పాడుతాయని సూచించారు. కార్యక్రమంలో సమాచార హక్కు చట్టం, మోటారు వాహనాల చట్టం, బాలకార్మిక నిర్మూలన చట్టం, బాల్య వివాహ నిరోధక చట్టం, జువైనెల్ జస్టిస్ యాక్ట్, ఉచిత న్యాయసేవా సహాయంపై విద్యార్థులకు తెలియ జేసారు. విద్యార్థులందరూ చట్టాలను గౌరవిస్తూ, అవసరమైతే తోటివారికి తెలియజేప్పుతూ ఉండాలని సూచించారు. మీ చుట్టు బాల్య వివాహా బాధితులు, బాల కార్మికులు ఎక్కడైనా ఉన్నట్లు గుర్తిస్తే స్థానిక తహసీల్దార్ లేదా స్థానిక పోలీస్ అధికారికి లేదా మండల లీగల్ సర్వీసెస్ కార్యాలయంలో గాని లేదా 1098 కి ఫోన్ ద్వారా తెలుపవచ్చని సూచించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచ బడతాయని తెలియజేసారు. ఏ సమాచారం గురించి తెలుసు కోవాలనుకున్న మండల లీగల్ సర్వీసెస్ కమిటీ కార్యాలయంను సంప్రదించ వచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ ప్రెసిడెంట్ గోపాల్, న్యాయవాదులు విజయ్ కుమార్, రుద్రయ్య స్వామి, మానెన్న, లీగల్ సర్వీసెస్ సిబ్బంది, పారాలీగల్ వాలంటీర్, కళాశాల ప్రధానోపాధ్యాయులు, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు

-టు వీలర్ నడిపేవారు ప్రతి ఒక్కరు ఎలిమెంట్ ధరించాలి ఎస్ఐ పి శంకర్



బషీరాబాద్ జనవరి 24 ప్రజా జ్యోతి

బషీరాబాద్ మండల కేంద్రంలో శుక్రవారం రోజు స్టేషన్ వెనకాల రోడ్డు భద్రత మాసోత్సవాల అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంలో ఎస్ఐపి శంకర్ మాట్లాడుతూ టు వీలర్ పై వెళ్లేవారు తప్పకుండా హెల్మెట్ ధరించాలి. 18 సంవత్సరాల నిండిన వారే బైకులు నడపాలని చిన్నపిల్లల బైకులు నడిపితే వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని, డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తే కఠినమైన చర్యలు ఉంటాయని పేర్కొన్నారు, రోడ్డు భద్రత అవగాహన గురించి ప్రజలకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ పోలీస్ సిబ్బంది వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మెట్లకుంట లో ప్రశాంతంగా ప్రజా పాలన గ్రామసభ



బొంరాస్ పెట్ జనవరి 24 (ప్రజా జ్యోతి):

బొంరాస్ పెట్ మండల పరిధిలోని మెట్లకుంట గ్రామంలో శుక్రవారం రోజు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన గ్రామసభ ప్రశాంతంగా కొనసాగింది. వివిధ పథకాల కింద అర్హతల పేర్లు అధికారులు వివరించడంతో గ్రామ ప్రజలు సరైన పత్రాలను అధికారులకు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, పి ఎస్ ఎస్ చైర్మన్ జయకృష్ణ, రెవిన్యూ సిబ్బంది రికార్డ్ అసిస్టెంట్ జ్యోతి, గ్రామ ప్రజలు, వివిధ రాజకీయ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నేను కచ్చితంగా ఓటు వేస్తాను

కొడంగల్ జనవరి 24 ప్రజా జ్యోతి న్యూస్ :



శుక్రవారం కొడంగల్ తాసిల్దార్ కార్యాలయంలో అడిషనల్ కలెక్టర్ లింగా నాయక్ 15వ జాతీయ ఓటరు దినోత్సవం లో భాగంగా మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జనవరి 25 ని భారత ప్రభుత్వం జాతీయ ఓటర్ దినోత్సవన్ని జరుపుతోందని అందులో భాగంగానే రాష్ట్ర , కేంద్ర ఎన్నికలలో తమ ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ప్రతి ఒక్కరూ నేను కచ్చితంగా ఓటు వేస్తాను అని తమకు తాముగా ఓటు అనే వజ్రాయుధాన్ని కచ్చితం గా వినియోగించాలని నేను కచ్చితంగా ఓటు వేస్తాను మీ కచ్చితం గా ఓటు వేయాలని ఓటు యొక్క ప్రాముఖ్యతను తెలియజెప్పాలని ఓటు అనే వజ్రాయుధాన్ని రాజ్యాంగం ప్రతి పౌరుడికి కల్పించ బడిందని 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడు ఓటరుగా అర్హుడని ప్రభుత్వ నిబంధనల మేరకు ఓటరుగా నమోదు చేసుకున్నప్పుడే ప్రభుత్వాన్ని నిలదీసే అర్హత ఓటు రూపంలో కల్పించబడుతుందని తెలియజేస్తూ 25 ఓటరు ఓటరు దినోత్సవం సందర్భంగా ఓటర్లందరికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రశాంతంగా జరిగిన గ్రామసభ



జహీరాబాద్, జనవరి 24( ప్రజా జ్యోతి న్యూస్ )

ఝరాసంగం మండల్ ఈదుల పల్లి గ్రామంలో శుక్రవారం ప్రారంభమైన గ్రామసభలు మొదటి రోజు కొన్ని చోట్ల మినహా అంతటా ప్రశాంతంగా జరిగాయి. ఇందిరమ్మ ఇళ్లు, రైతుభరోసా, కొత్త రేషన్‌కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల కోసం లబ్ధి దారులను గుర్తించేందుకు శుక్రవారం గ్రామసభలు నిర్వహించారు. అనంతరం.. ఈ పథకాలను 26న ప్రభుత్వం లాంఛ నంగా ప్రారంభించనుంది. ప్రజాపాలన దరఖాస్తులు, గతంలో మీ–సేవ కేంద్రాల్లో వచ్చిన దరఖాస్తులు, కులగణన, ప్రభుత్వం వద్ద ఉన్న పేద కుటుంబాల సమాచారం ఆధారంగా లబ్ధిదారుల తాత్కాలిక జాబితా సిద్ధం చేశారు. దాని ఆధారంగా ఆయా కుటుంబాల ద్వారా సమగ్ర సమాచారం రాబట్టారు. ఇప్పటికే గ్రామ పంచాయతీల్లో కార్యదర్శుల సమక్షంలో వివిధ శాఖల అధికారులు, అడిషనల్ కలెక్టర్ ఆధ్వర్యంలో ఎమ్మార్వో సహకారం తో సర్వే నిర్వహించారు. నాలుగు పథకాలకు సంబంధించి లబ్ధిదారుల జాబితాను గ్రామసభల్లో ప్రజల ముందు వెల్లడించారు. అక్కడ వచ్చే అభ్యంతరాలు, అభ్యర్థనలను ఆధారంగా చేసుకొని తుది అర్హుల జాబితాను సిద్ధం చేయనున్నారు. గ్రామ సభను సహకరించిన గ్రామ పెద్దలు శేఖర్ పటేల్ శంకర్ పటేల్ బసవరాజ్ పటేల్ సలావుద్దీన్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన వారందరికీ పథకాలు అందిస్తాం

**– కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాసరావు**



కౌడిపల్లి ప్రజా జ్యోతి జనవరి 24

గత తొమ్మిదిన్నర ఏండ్ల టిఆర్ఎస్ ప్రభుత్వం పరిపాలించినప్పటికీ ఏ ఒక్క రేషన్ కార్డు, ఇండ్లు కూడా ఇచ్చిన దాఖలులేవని కౌడి పల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాసరావు అన్నారు శుక్రవారం ధర్మసాగర్ లో క్యాంప్ ఆఫీసులో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందించే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. ప్రతిపక్ష బి ఆర్ ఎస్ నాయకులు పూర్వక గ్రామ సభలకు వచ్చి అనర్హులకు పథకాలు అందుతున్నాయని ప్రజలకు అపోహలు కల్పించి సభలు విచ్ఛిన్నం చేయడం సిగ్గుచేటు అన్నారు. గత తొమ్మిదిన్నర ఏళ్ళు బిఆర్ఎస్ ప్రభుత్వం పరిపాలించినప్పటికీ ఏ ఒక్క రేషన్ కార్డు కూడా ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్ రెడ్డి, యాద గౌడ్, బాల గౌడ్, ఫారుక్, సత్య గౌడ్, పర్వతాలు తదితరులు ఉన్నారు.

# నేతాజీ పోరాటం యువకులకు సన్మార్గం

**– ఆయన అడుగుజాడల్లో ప్రయాణించాలి**
**– ఆటలు ఆనందం తోపాటు ఆరోగ్యం లభిస్తాయి**
**– ఎన్ వై కే మరియు నేతాజీ ఫుట్బాల్ పోటీలను ప్రారంభించిన మెదక్ జిల్లా యువజన క్రీడల సర్వీసుల శాఖ అధికారి నాగరాజు**

ప్రజా జ్యోతి జనవరి 24 రామాయంపేట

భారత దేశ స్వాతంత్ర పోరాటంలో సింహంలా గర్జించి బ్రిటిష్ వారికి గడగడ లాడించిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ అద్భుతమైన మహావీరుడని ఆయన పోరాట మార్గము యువజనులకు సన్మార్గమని ఆయన అన్నారు జరిగిన భారత స్వాతంత్ర పోరాటంలో స్వార్థం లేకుండా ఉన్న పదవిని కూడా వదిలేసి పోరాటానికి ముందుకు కదిలిన ధీరుడు నేతాజీ అన్నారు మీరు నాకు రక్తం ఇవ్వండి నేను స్వాతంత్రం ఇస్తానని భారత దేశంలోనే కాకుండా ఇతర దేశాల్లో ఉన్న భారతీయుల సహకారంతో ఆజాద్ హిందూపూర్ అనే సైన్యాన్ని ఏర్పాటు చేసి బ్రిటిష్ వారిని గడగడలాడించిన సుభాష్ చంద్రబోస్ అప్పటి జర్మనీ దేశం జపాన్ దేశాలతో రెండో ప్రపంచ యుద్ధంలో బ్రిటిష్ వారిని ఓడించుటకు వారితో కలిసి సంఘాన్ని ఏర్పాటు చేశారని ఆయన అన్నారు అందుకే భారతదేశ స్వాతంత్ర చరిత్రలో అతన్ని కథానాయకుడిగా గుర్తించిందని ఆయన అన్నారు రామాయంపేట యువజ్యోతి స్పోర్ట్స్ అండ్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నేతాజీ ఫుట్బాల్ ఇంటర్ స్కూల్ కప్పు పోటీలనుఆయన ఆయన ప్రారంభించారు రామాయంపేట బ్లాక్ లెవెల్ యువకుల వాలీబాల్ మహిళల కబడ్డీ షటిల్ బ్యాడ్మింటన్ రన్నింగ్




క్రీడలు 27 జనవరి 28 వరకు జరుగుతాయని ఈవజ్యోతి స్పోర్ట్స్ క్లబ్ మరియు యూత్ కోఆర్డినేటర్ సత్యనారాయణ ఈ కార్యక్రమంలో తెలిపారు ఈ పోటీలలో ఆసక్తి ఉన్న క్రీడాకారులు ఈనెల 25 సాయంత్రం వరకు నమోదు చేసుకోవాలని ఆయన కోరారు ఈ పోటీలలో గెలిచిన వారికి క్రీడ పరికరాలు బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు సిద్దిపేట్ జిల్లా నెహ్రూ యువ కేంద్రం కేంద్ర యువజన సర్వీసుల మరియు క్రీడలు ఉపాధి శాఖ ఆధ్వర్యంలో రామాయంపేట యువజ్యోతి స్పోర్ట్స్ యూత్ క్లబ్ నిర్వహించడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో ఫుట్బాల్ మరియు జట్లు స్థానిక వివేకానంద విద్యాలయం మంజీరా విద్యాలయం జడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాల తెలంగాణ మోడల్ పాఠశాల క్రీడాకారులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి అతి వేగం నియత్రించాలి





**– వెహికల్ కు పూర్తి పత్రాలు కల్గి ఉండి డ్రైవింగ్ చేయాలి**
**– బైక్ పై హెల్మెట్ లేకుండా ప్రయానించవద్దు**
**– రోడ్డు భద్రతా వారోత్సవాల బైక్ ర్యాలీ ప్రారంభోత్సవం లో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

మెదక్ (ప్రజాజ్యోతి )

వాహన దారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, అతి వేగం నియంత్రించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ స్పష్టం చేశారు.శుక్రవారం స్థానిక కలెక్టర్ కార్యాలయం ముందు రోడ్డు భద్రతా వారోత్సవాల లో బాగంగా బైక్ ర్యాలీ ని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వాహనా దారులు అన్ని పత్రాలను కల్గి ఉండాలని, హెల్మెట్ లేకుండా డ్రైవింగ్ చేయొద్దన్నారు. మెదక్ జిల్లాలో హెల్మెట్ లేనిదే పెట్రోల్ పంపులో ఇక పెట్రోల్ పోయరు. దీనికి సంబంధించి మార్గదర్శకాలు తయారు చేసి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశాల అనంతరం త్వరలో జిల్లాలో ప్రవేశపెట్టనున్నట్లు మెదక్ ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి తెలిపారు. రోడ్డు భద్రత మాసఉత్సవాలలో భాగంగా మెదక్ కలెక్టరేట్ నుండి వెల్కమ్ బోర్డు వరకు ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు.జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఫోర్ వీలర్ వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ సీటు బెల్టు పెట్టుకోవాలనీ విజ్ఞప్తి చేశారు ప్రతి ఒక్క వాహనానికి ఇన్సూరెన్స్ చేసుకోవాలని పేర్కొన్నారు. మద్యం తాగి వాహనాలు నడపరాదనీ కోరారు ఏదైనా ప్రమాదం జరిగితే కుటుంబానికి దూరం అవుతారని చెప్పారు..పోలీసులు వాహనాలు తనిఖీ చేసినప్పుడు కిలోమీటర్లు మేర వాహనలు ఆపుతున్నారనీ వాహనలు నడిపే ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని పేర్కొన్నారు.వాహనలు నడిపే ప్రతి ఒక్కరు ట్రాఫిక్ రూల్స్ పాటించాడం వలన రోడ్ ప్రమాదాలు తగ్గుతాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ నగేష్,జిల్లా అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

# బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి

కొల్చారం (ప్రజాజ్యోతి )



సిఎంఆర్ఎఫ్ నిరుపేదల పాలిట వరం అని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి అన్నారు. మండల కేంద్రమైన కొల్చారంలో ఆరోగ్యం బాగు కొరకు చికిత్స పొందిన వివిధ గ్రామాలకు చెందిన 30 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి అందజేశారు. వీరితో పాటు ఇటీవల కాలంలో సంగాయిపేట గ్రామంలో మంగలి గోపాల్ విద్యుత్ షాక్ తో మరణించగా సంబంధిత విద్యుత్ శాఖ నుంచి 5 లక్షల ఎక్స్గ్రేషియా చెక్కును అతని భార్య మంగలి కమలకు అందజేశారు. కార్యక్రమంలో ఏఈ హైమద్ అలీ, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ కొరబోయిన మంజుల కాశీనాథ్, మాజీ సి డి సి చైర్మన్ నరేందర్ రెడ్డి, నాయకులు ముత్యంగారి సంతోష్ కుమార్, కరెంట్ రాజా గౌడ్, ముత్యం ప్రవీణ్ కుమార్, యూత్ ఐకాన్ రవితేజ రెడ్డి, చెన్నయ్య, సాయిబాబా గౌడ్, రంగారెడ్డి, వెంకట్ రామ్ రెడ్డి, బోయిని అంజనేయులు, ఖదీర్,మోత్కూ మల్లేష్,చౌరిగారి చిన్న రాములు, గ్యాస్ కృష్ణ,వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద శంకరంపేట్ గ్రామసభలో గందరగోళం ప్రజా పాలనలో అవకతవకలు



- అర్హులైన వారందరికీ పథకాలు అందిస్తాం....
- తాసిల్దార్ గ్రేసీ బాయ్...

పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి

ఇందిరమ్మ ఇండ్లలో అవకతకులు జరిగాయని ప్రజలు ఆందోళన చేపట్టారు. పెద్ద శంకరంపేట్ మండల మేజర్ గ్రామపంచాయతీలో ప్రజా పాలనలో భాగంగా గ్రామసభ నిర్వహించగా గందరగోళంగా మారింది.. ఇందిరమ్మ ఇండ్లు నూతన రేషన్ కార్డులో అర్హులైన వారికి ఎంపిక చేయలేదని ఇండ్లున్న వారికే ఇండ్లు మంజూరు చేశారని అర్హులైన నిరుపేదలకు మంజూరు చేయలేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు.. . దీనికి స్పందించిన తాసిల్దార్ గ్రేసీ బాయ్ మాట్లాడుతూ అర్హులైన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేయడం జరుగుతుందనిఅర్హులైన వారికి రేషన్ కార్డులు ఇందిరమ్మ గృహాలు రైతు



భరోసా మంజూరు చేస్తామని పేట తాసిల్దార్ గ్రేసీ బాయ్ అన్నారు. అర్హులైన వారందరూ ప్రభుత్వ పథకాల కోసం అప్లై చేసుకొని వారు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.. ఇందిరమ్మ ఇండ్లు రైతు భరోసా ఆన్లైన్ రేషన్ కార్డ్ ఇంద్రమ్మ ఆత్మీయ భరోసా వచ్చిన వారి పేర్లను గ్రామపంచాయతీ ఈఓ వెంకట్ రాములు చదివి వినిపించారు. రాని ప్రజలు మళ్లీ గ్రామపంచాయతీలో దరఖాస్తు చేసుకోవాలని తాసిల్దార్ గ్రేసీ బాయ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ రమేష్ ,పేట పంచాయతీ కార్యదర్శి వెంకటరాములు,పేట మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్ .. మాజీ సర్పంచ్ అలుగుల సత్యనారాయణ., జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు భవాని. నాయకులు ఆర్ఎన్ సంతోష్ కుమార్.. సుభాష్ గౌడ్.గంగారెడ్డి.. పెద్ద శంకరంపేట్ యూత్ అధ్యక్షుడు భాను గౌడ్.,విఠల్ రెడ్డి. . నరసింహ చారి, హరికిషన్, అధిక సంఖ్యలో మహిళలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

# ఇంటర్ లో శత శాతం ఉత్తీర్ణత లక్ష్యం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ (ప్రజాజ్యోతి )

ఇంటర్లో విద్యార్థులకు శాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా పనిచేయాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్లో శుక్రవారంఇంటర్మీడియట్ అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ఇంటర్ లో శత శాతం ఉత్తీర్ణత సాధించాలని, రానున్న కొద్ది రోజుల్లో పరీక్షలు మొదలవు తుండడంతో తల్లిదండ్రులు విద్యార్థులకు ఫోన్ ,టీవీ , సోషల్ మీడియా లాంటి వాటికి దూరంగా ఉంచాలని, పరీక్ష ప్రిపరేషన్కు సహకరించాలని తెలిపారు. ఇంటర్లో పాసైన విద్యార్థులు వెంటనే డిగ్రీలో చేరేలా ప్రణాళికలు చేయాలన్నారు. విద్యార్థులను గ్రూపులు వారిగా విభజించాలన్నారు. విద్యార్థులపై ప్రత్యేక యాక్షన్ ప్లాన్ తయారు చేయాలన్నారు. విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ కు సహకరిస్తా న్నారు. వెనుకబడిన విద్యార్థులకు సబ్జెక్టుల వారీగా విభజించి ముందుకు



వెళ్లేలా అధ్యాపకులు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్ విద్యాధికారి మాధవి, కళాశాలలో ప్రిన్సిపల్స్ తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకత కోసమే గ్రామసభలు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు అందించడమే లక్ష్యం

- ఎంపీ షెట్కర్, ఎమ్మెల్యే సంజీవరెడ్డి.

నారాయణఖేడ్:

ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులను అందించే విషయంలో పూర్తి పారదర్శకత కోసమే రాష్ట్రప్రభుత్వం గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షెట్కర్ ,ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు. శుక్రవారం నాగలిగిద్ద మండలంలోని కారముంగి గ్రామంలో ప్రజా పాలన గ్రామసభలో ఎంపీ మరియు ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం హయంలో టిఆర్ఎస్ కార్యకర్తలకు పథకాలు దక్కిందన్నారు. ప్రస్తుతం పార్టీలకతీతంగా అర్హత ప్రాధాన్యంగా పథకాలు లబ్ధిదారులకు ఎంపిక చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేయడాన్ని ప్రతిపక్షాలు జీర్ణించుకోలేక అసత్య ప్రచారం చేస్తున్నాయని వాటిని ప్రజలు నమ్మెస్తులు లేరని చెప్పారు. తెలంగాణ ఏర్పడిన మొదటి సంవత్సరంలో 16 వేయిల కోట్ల మిగులు బడ్జెట్ తో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ కి రాష్ట్రం అప్పజెప్పారు ,కానీ ఆయన తెలంగాణ రాష్ట్ర ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి 7 లక్షల కోట్ల కోట్ల అప్పుతో మన కాంగ్రెస్ ప్రభుత్వ అప్పజెప్పారు. రాష్ట్రన్ని మొత్తం అప్పుల కుప్పగా మార్చారు ఎంతో మంది కాంట్రాక్టర్ లకు బిల్లు కూడా ఇవ్వకుండా మన నెత్తిన పెట్టి వెళ్ళారు, కావున వారు చేసిన అప్పులకు వడ్డీ కడుతూ ప్రజలకు కావలిసిన పథకాలను ప్రజలకు అందివ్వడం జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకాలలో ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా,




ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, పేద ప్రజలకు అందిస్తామని అన్నారు . గత పది సంవత్సరాల నుంచి ఏ ఒక్కరికి కూడా రేషన్ కార్డులను ఇవ్వలేదు అన్నారు. కానీ మా ప్రభుత్వం ఏర్పడి తర్వాత అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందివ్వడం జరుగుతుందని అన్నారు .అనంతరం గ్రామంలోని రైతు బీమా లబ్ధిదారులకు చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్, ఎంపీడీవో, పీసీసీ సభ్యులు శంకరయ్య స్వామి,మాణిక్ రావు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు, గుండే రావు పాటిల్,ప్రభాకర్ రెడ్డి,శ్రీకాంత్ ఛైర్మెన్,సచిన్ పాటిల్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు,వినోద్ పాటిల్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రమేష్ చౌహాన్,అశోక్ రెడ్డి ,పండరి నాథ్ మాజీ ఎంపిటిసి,నారాయణ జాదవ్,విఠల్ రెడ్డి, సోపన్ రావు, అంబ్రెష్, తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా పథకం

జహీరాబాద్, జనవరి 24( ప్రజా జ్యోతి న్యూస్ )



ఝరాసంగం మండల వ్యవసాయ అధికారి వెంకటేశం మాట్లాడు తూ వ్యవసాయ పెట్టుబడి సహాయం పథకం యాసంగి 2024-25) 01.01.2025 వరకు కొత్తగా వచ్చిన పట్టాదారు పాస్ పుస్తకం గల రైతులు దరఖాస్తు పెట్టు కోవడానికి అవసరమైన పత్రాలు: (1) పట్టాదారు పాస్ పుస్తకం లేదా డిజిటల్ సంతకం అయినా జిరాక్స్ (2) ఆధార్ కార్డు జిరాక్స్ (3) బ్యాంకు సేవింగ్ ఖాతా జిరాక్స్ (4) పూర్తిగా నింపబడిన దరఖాస్తు ఫారం. ఈ పత్రాలను మీ క్లస్టర్ అధికారి అయిన వ్యవసాయ విస్తీర్ణ అధికారికి సమర్పించాలి. గతంలో పెట్టుబడి సహాయం వచ్చినరైతుల బ్యాంకు మరియు అకౌంట్ నంబర్ మార్పులు ఉంటే. బ్యాంకు అకౌంట్ నెంబర్ మార్పు కావలసిన రైతులు దరఖాస్తు ఫారం నింపి సమర్పించాలి. గమనిక (1) 01.01.2025 నాటికి భూ భారతి (ధరణి) పోర్టల్లో ఉన్న పట్టాదారుల డేటా రైతు భరోసా పథకం కిందఅర్హులైన రైతులకు సాయం అందించేందుకు భూమి పరిపాలన ప్రధాన కమిషనర్ (సీసీఎల్ఏ) నుండి పొందబడింది. డిజిటల్ సంతకం అయినా రైతులు అర్హులు.గమనిక (2) గతంలో రైతు బంధు పొందిన రైతులు మళ్లీ దరఖాస్తు చేయవలసిన అవసరం లేదు.

# జ్యోతి జాతీయ దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరించిన

- రవాణా శాఖ అధికారి వెంకటయ్య



జహీరాబాద్, జనవరి 24( ప్రజా జ్యోతి న్యూస్ )

సంగారెడ్డి జిల్లా శాసనసభ నియోజకవర్గ కేంద్రమైన పట్టణ పురపాలక సంఘ పరిధిలో గల వస్త్రాపూర్ గ్రామ శివారులో శు క్రవారం నాడు రోడ్డు రవాణాశాఖ యూనిట్ కార్యాలయంలో రవాణాశాఖ అధికారి వెంకటయ్య చేతులు మీదుగా 2025 జ్యోతి జాతీయ దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగింది. సందర్భముగా వారు మాట్లాడుతూ పత్రికలు ప్రజలకు ప్రభుత్వాలకు వారదులుగా ఉంటూ సమస్య పరిష్కరిస్తూ సమాజంలో తమ పాత్ర కీలకంగా పోషిస్తున్నారని అలాగే అభివృద్ధిలో తమ భాగ్యస్వామ్యం ఎల్లప్పుడూ ఉండాలన్నారు. మహిళలు పురుషులు ప్రతి ఒక్కరూ రోడ్ సేఫ్టీ రోడ్ భద్రత పాటించాలని ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ తప్పకుండా ధరించాలని కారు నడపేటప్పుడు సీట్ బెల్ట్ తప్పకుండా వేసుకోవాలని అతివేగం డ్రైవింగ్ చేయడం ప్రాణాలపై తెచ్చుకో కూడదని ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత పాటించాలని వారు సూచించారు. జ్యోతి జాతీయ దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో రవాణా శాఖ అధికారి వెంకటయ్య, ప్రవంతి రెడ్డి. కానిస్టేబుల్ గజేందర్ దేశముఖ్. హోంగార్డ్. జహీరాబాద్ జ్యోతి న్యూస్ ఇంచార్జ్ సంజీవ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జహీరాబాద్ డిపోలో జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు



జహీరాబాద్, జనవరి 24( ప్రజా జ్యోతి న్యూస్ )

జనవరి 1 నుండి 31 వరకు జహీరాబాద్ డిపోలో వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని స్థానిక డిపో మేనేజర్ జాకీర్ హుస్సేన్ తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం జహీరాబాద్ డిపోలో డ్రైవర్స్ డే సందర్భంగా స్థానిక డిపో సిబ్బందితో ర్యాలీ తీయడం జరిగింది. అదే విదంగా జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా శుక్రవారం జహీరాబాద్ ఆర్టీసీ డిపో లో సిబ్బందికి స్థానిక మెడికల్ సిబ్బంది ఆధ్వర్యంలో బీపీ, షుగర్ వంటి వ్యాధులకు ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించి వైద్య పరీక్షలు నిర్వహించారు. అవస రమున్న సిబ్బందికి ఉచ్చితంగా మందులు అందించారు. ఈ ర్యాలీ లో డిపో మేనేజర్ జాకీర్ హుస్సేన్, అసిస్టెంట్ మేనేజర్ ప్రవీణ్ కుమార్, గ్యారేజ్ సూపర్వైజర్ తిరు మలేష్, డిపో సిబ్బంది మరియు మెడికల్ క్యాంపులో ఆర్టీసీ సిబ్బంది, మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

## కడ్పల్ గ్రామ సభలో దరఖాస్తుల స్వీకరణ





సిర్గాపూర్ జనవరి 24( ప్రజాజ్యోతి):

సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని కడ్పల్ గ్రామంలో శుక్రవారం నాడు గ్రామ సభ నిర్వహిచారు. గ్రామ సభల్లో ప్రత్యేక అధికారి ఎంపీడీఓ మల్సూర్ నాయక్ ప్రభుత్వ పథకాలపై ప్రజలకు చదివి వినిపించారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్ళకు సంబంధించిన లిస్ట్ లో పేర్లు లేని వారు తిరిగి ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అలాగే ప్రజలనుండి పలు దరఖాస్థులను స్వీకరించరు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కార్యాలయం నుండి హన్మంత్ రావ్, అగ్రికల్చర్ ఎఈవో సమత రెడ్డి, ఈజీఎస్ నుండి టీఏ కృష్ణ, పంచాయితీ కార్యదర్శి అరుణ్, మాజీ సర్పంచ్ యాదవ్ రెడ్డి, సొసైటీ ఛైర్మెన్ ప్రతాప్ రెడ్డి, వైద్య సిబ్బంది నీల, సురేఖ, అంగన్వాడీ టీచర్లు, ఆశవర్కర్లు, ప్రజా ప్రతినిధులు, గ్రామస్థులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# అంతరాష్ట్ర నేరాలను అరికట్టవచ్చు ఎస్పీ రూపేష్

నారాయణఖేడ్:

పోలీస్ స్టేషన్ ఏర్పాటు కావడంతో అంతరాష్ట్ర నేరాలను అరికట్టవచ్చని జిల్లా ఎస్పీ రూపేష్ అన్నారు. శుక్రవారం నాగల్ గిద్దా మండల పరిధిలోని మోర్గి గేట్ వద్ద నూత పోలీస్ స్టేషన్ ప్రారంభించిన జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ శేట్కర్, నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ రూపేష్ మరియు అడిషనల్ ఎస్పీ సంజీవ్ రావు. అనంతరం ఎంపీ సెట్కర్ మరియు ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ ఈ పోలీస్ స్టేషన్ వలన కర్ణాటక మహారాష్ట్ర తెలంగాణ ఈ 3 రాష్ట్రాలకు సంబంధించిన ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని వారు అన్నారు. మరియు వేరే మండలాలలో కూడా పోలీస్ స్టేషన్ భవనాలను గత ప్రభుత్వం పట్టించుకున్న పాపను పోలేదు కానీ మా ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రతి ఒక్క ప్రభుత్వ భవనాలను అన్నింటినీ సరిచేసి నిర్మిస్తున్నామని అన్నారు. నాగల్ గిద్ద మండలంలో ఇండస్ట్రియల్ పార్క్ ఈ మండలంలో ఏర్పాటు చేద్దామని, మోర్గి గ్రామ శివారులో గత కొద్దిరోజులు యిక్కడికి ఆర్డిఓ మరియు అధికారులతో కలిసి భూమిని



పరిశీలించడం జరిగిందని అన్నారు. తప్పకుండా మన నారాయణఖేడ్ నియోజకవర్గంలో ఇండస్ట్రియల్ తెచ్చి అనేక మంది యువతీ యువకుల కు ఉపాధి కల్పిస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ సిఐ శ్రీనివాస్ రెడ్డి మరియు తదితర మండలాల ఎస్సైలు ,మరియు నగల్ గీద్ధ మండల ప్రజా ప్రతినిధులు, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులను పరామర్శిస్తున్న కలెక్టర్ వల్లూరు క్రాంతి





- బాధ్యుల పైన కఠిన చర్యలు తప్పవు
- ఎమ్మెల్యే సంజీవరెడ్డి.

నారాయణఖేడ్:

మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం ఉదయం స్లాబు పెచ్చులు ఊడిపడి విద్యార్థుల పైన పడి తీవ్ర గాయాలు అయ్యాయి. అనంతరం విద్యార్థులను ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ తరలించి వైద్యులు వైద్యాన్ని అందించారు. విషయం తెలుసుకుని హాస్పిటల్ సందర్శించి చిన్నారులను పరామర్శించిన జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ చిన్నారులకు పెద్ద స్థాయిలో గాయం కాలేదని ప్రాణాపాయం తప్పిందని తెలిపారు, వైద్యులు కూడా మెరుగైన చికిత్స అందిస్తున్నారు అని అన్నారు. ఎవరు కూడా ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపారు. చిన్నారుల తల్లిదండ్రులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందిస్తున్నామని ఆందోళన చెందవద్దని ధైర్యాన్ని ఇచ్చారు. ఇటువంటి ఘటన జరగడం దురదృష్టకరమని విచారం వ్యక్తం చేశారు. జరిగిన సంఘటనపై విచారణ జరిపి బాధ్యుల పైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి చిన్నారులను పరామర్శించి, మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను సూచించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లనే ఈ సంఘటన జరిగిందని, ప్రభుత్వంతో మాట్లాడి ఆ బిల్డింగ్ ని మరమ్మతులు చేస్తానని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రతి పాఠశాలను మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో అశోక చక్రవర్తి, మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ షేట్కర్, మండల కాంగ్రెస్ నాయకులు తాహెర్ అలీ, పండరి రెడ్డి, ముంతాజ్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకత ప్రారంభమైంది

- మాయమాటలతో ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ
- స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్లు దక్కవు
- బషీరాబాద్ మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు నర్సిరెడ్డి (రాజు పటేల్)



బషీరాబాద్ జనవరి 24 ప్రజా జ్యోతి

కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంపై ప్రజల వ్యతిరేకత ప్రారంభమైందని బషీరాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్సిరెడ్డి (రాజు పటేల్) ఒక ప్రకటనలో మాట్లాడుతూ అంతా మాయ స్థానిక సంస్థల ( సర్పంచ్ ఎంపీటీసీ జడ్పిటిసి కౌన్సిలర్ మున్సిపల్ చైర్మన్) ఎన్నికల కోసం మళ్లీ హామీల ఆశల పల్లకిలో ఉంచి ఆగమాగం చేసేందుకు వస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ వంద రోజులలో ఆరు గ్యారంటీలని 420 హామీలను అమలు చేస్తామని నమ్మ బలికిన వారు పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో రైతు రుణమాఫీ, రైతుబంధు అని ఇతరత్రా అన్ని హామీలు అమలు చేస్తామని అదిగో ఇదిగో అంటూ ఊదరగొట్టిన వారు మళ్లీ మోసగించేందుకు వస్తున్నారు ప్రజాపాలన కులగనన సర్వేలు అంటూ అప్లికేషన్లు తీసుకుంటున్నారే తప్ప అమలు చేసే ఊసు మాత్రం లేదు అన్నారు. ప్రజలారా మోసపోతే గోసపడతాం సురుకు తాకుతనే హామీలు అమలు చేయాలనే దాని వేడి అధికారంలో ఉన్నవారికి తెలుస్తుంది. ప్రజలు ఇకనైనా బూటకపు కాంగ్రెస్ పార్టీ హామీలను నమ్మకుండా.. ప్రజా ప్రతినిధులను నాయకులను నిలదీయండి. ఇచ్చిన హామీలన్నీ ప్రజలకు నెరవేర్చకపోతే ప్రజాక్షేత్రంలో బీఆర్ఎస్ పార్టీ మరో ఉద్యమం తలపెడుతుందని బషీరాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నర్సిరెడ్డి అన్నారు.

# సిర్గాపూర్ లో ప్రజాపాలన గ్రామసభ రస భాసతో ముగింపు





- పోలీసుల పహారా మధ్య గ్రామసభలు నిర్వహిస్తారా..!
- ఎన్నిసార్లు జిరాక్స్ ఇవ్వాలి గ్రామ ప్రజల ఆవేదన
- అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం అధికారులు
- మండల స్పెషల్ ఆఫీసర్స్ ఆధ్వర్యంలో గ్రామసభ ముగింపు

**సిర్గాపూర్ జనవరి 24(ప్రజాజ్యోతి):**

సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల కేంద్రంలో గల జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో శుక్రవారం నాడు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన గ్రామసభ నిర్వహించారు. గ్రామసభ ప్రత్యేక అధికారి నవీన్ రెడ్డి ఆధ్వర్యంలో స్పెషల్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు నిర్వహించారు. గ్రామ సభలో ఇరు పార్టీల నాయకులు ప్రజలకు అధికారుల మధ్య తీవ్ర ఉద్రిక్తత నెలకొల్పడంతో ప్రజలు ఇంకెన్ని సార్లు రేషన్ కార్డులు అని, ఇందిరమ్మ ఇండ్లు అని ఇంకెన్ని జిరాక్స్ తీసుకుంటారని ఆవేదనాతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది గ్రామసభన పోలీసులు ఎందుకు ఇరువురిని శాంతింపజేసిన డీఈవో ఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లా విద్య అధికారి వెంకటేశ్వర్లు సిర్గాపూర్ మండల స్పెషల్ ఆఫీసర్ గా ఉండడంతో మండల కేంద్రంలో నిర్వహించిన గ్రామసభలో డీఈవో వెంకటేశ్వర్లు మాట్లాడుతూ...అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందించేందుకే గ్రామ సభలను నిర్వహిస్తున్నామని అన్నారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, రేషన్ కార్డుల పంపిణీ తదితర కార్యక్రమాలను ఈనెల 26వ తేదీ నుంచి అందించడానికే ఈ గ్రామసభలు నిర్వహిస్తుందని అన్నారు. అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామంలో ప్రజాపాలన గ్రామసభ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. గ్రామ సభ ద్వారా గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్దిదారుల జాబితాలో పేరు లేకపోయిన నిరాశ పడవద్దని ఇది నిరంతర ప్రక్రియ దరఖాస్తు పెట్టుకుంటే సంబంధిత అధికారులు పరిశీలించి లబ్ధిదారులకు లబ్ది జరిగేలా చర్యలు చేపడతామని అన్నారు. సిర్గాపూర్ మండల ఎంఈఓ నాగారం శ్రీనివాస్, ఏఈఓ, గ్రామాధికారులు, తాజా మాజీ సర్పంచ్ స్వప్న, తాజా మాజీ ఎంపీటీసీ పిరప్ప, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ పాటిల్, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, గ్రామ యువకులు, గ్రామ ప్రజలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# మందకృష్ణ మాదిగ కు మద్దతుగా వేలాదిగా తరలి రండి

- ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు మంగి విజయ్ పిలుపు

**తిమ్మాజిపేట జనవరి 24 (ప్రజా జ్యోతి)**



ఎస్సీ వర్గీకరణ ఉద్యమం గత 30 ఏళ్లుగా చేస్తున్న మందకృష్ణ మాదిగ కు ప్రతి ఒక్క మాదిగ బిడ్డ మద్దతుగా నిలవాలని ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు మంగి విజయ్ కుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం రోజు మండల కేంద్రంలో లక్ష డబ్బులు వెయ్యి గొంతుక కార్యక్రమం పై సన్నాహక సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసి మాదిగ బిడ్డలను ఉద్దేశించి మాట్లాడుతూ ఎస్సీలలో వర్గీకరణ న్యాయమైన డిమాండ్ అని అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చిందన్నారు. తీర్పు వచ్చిన వెంటనే తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశంలోనే తాము వర్గీకరణ చేపడతామని ఆశ ఇచ్చారన్నారు అయితే మాలాల బిడ్డల ఒత్తిడి కారణంగా సీఎం కొంత ఆగారని మాదిగల పరిస్థితిని ఆయనకు తెలుసన్నారు. ఈనెల 30న నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రానికి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ వస్తున్నారని ఆయన పర్యటన విజయవంతం చేసేందుకు ప్రతి ఇంటి నుండి డబ్బులు తీసుకొని రావాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం డప్పు కళాకారులతో కలిసి దళిత సంఘం నాయకులు డబ్బులు కొట్టారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు జోగు ప్రదీప్ కుమార్, దానం బాలరాజు, కొమ్ము మన్యం గుటా విజయ్, పకిరా స్వామి,దానం జగన్ రాజ్, దశరథం, కొత్త వెంకటేష్, సురేందర్ ఐతోల్ లక్ష్మయ్య, బాల వెంకట్ అబ్బాసాలి వెంకటయ్య రామస్వామి, మనోహర్ పలు గ్రామాలకు చెందిన ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా అభివృద్ధిలో అధికారుల పాత్ర కీలకం జిల్లా కలెక్టర్ బతావత్ సంతోష్

**నాగర్ కర్నూల్, జనవరి 24 ప్రజా జ్యోతి**



జిల్లా అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రజలకు చేరడంలో ప్రభుత్వ అధికారుల పాత్ర ఎంతో కీలకమని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు.తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన 2025 సంవత్సరం డైరీని కలెక్టరేట్లోని కలెక్టర్ ఛాంబర్ లో శుక్రవారం సాయంత్రం అదనపు కలెక్టర్లు అమరేందర్,దేవ సహాయంతో కలిసి కలెక్టర్ బాధావత్ సంతోష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డైరీలో ప్రభుత్వ అధికారులు ఉద్యోగులు ఎంతో అవసరమైన సమాచారం రూపొందించడం అభినందనీయమని, అధికారులు, ఉద్యోగులు అహర్నిశలు శక్తి వంచన లేకుండా జిల్లా అభివృద్ధికి, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరేలా ప్రతి ప్రభుత్వ అధికారి ఉద్యోగి ఎంతో బాధ్యతగా వ్యవహరిస్తూ పని చేయాల్సిన అవసరం ఉందని,ప్రభుత్వ ఉద్యోగులు అంకితభావంతో పనిచేసే జిల్లాకు పేరు ప్రతిష్ట తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రాజశేఖర్,ఎండి ఖాజామైనద్దీన్,సంజీవ,కే.రాజు, రామకృష్ణ గౌడ్,హరికృష్ణ తదితరులున్నారు.

## చంటి పాపతో సహా మహిళ అదృశ్యం

**తాండూర్ జనవరి 24 ప్రజా జ్యోతి:**



మహిళ తన చంటి పాపతో సహా అదృశ్యమైన ఘటన కరన్ కోట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ నెల 8న చోటుచేసుకుంది. కరన్ కోట్ ఎస్సై విఠల్ రెడ్డి తెలిపిన ప్రకారం తాండూర్ మండలం ఎల్మకన్న గ్రామానికి చెందిన తిరుమల శిరీష 24 సంవత్సరాల మహిళ ఈనెల 8న ఇంట్లో ఎవరికీ చెప్పకుండా తన చంటి పాపను తీసుకుని ఎవ్వరికి చెప్పోయకుండ వెళ్లి పోయినట్లు ఆమె భర్త శ్రీనివాస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు. ఇట్టి మహిళా ఆచూకీ తెలిసినవారు ఈ సెల్ నంబర్ 8712670052 కు తగు సమాచారం ఇవ్వాలని ఎస్సై విఠల్ రెడ్డి ఒక ప్రకటనలో కోరారు.

## గొట్టిగా కాలాన్ లో ప్రజా పాలన గ్రామసభ



**బషీరాబాద్ జనవరి 24 ప్రజా జ్యోతి**

బషీరాబాద్ మండలం గొట్టిగా కాలాన్ లో శుక్రవారం రోజు ప్రజా పాలన గ్రామసభలో ఏవో అనిత, బషీరాబాద్ మండల్ కురువ సంఘం ఉపాధ్యక్షుడు మాణిక్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంలో రేషన్ కార్డ్, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నాలుగు పథకాల గురించి. ప్రజా పాలనలో నమోదు చేసుకొని వారు దరఖాస్తులను స్వీకరించడం అయినది. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని ఏవో అనిత మేడం అన్నారు.ఈ కార్యక్రమంలో కిష్టయ్య గౌడ్ విశ్వనాథ్ రెడ్డి, నర్సింలు గోపాల్ రాములు,గ్రామ పెద్దలు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## లట్టుపల్లి కి ఆర్టీసీ బస్సు మాట నిలబెట్టుకున్న ఎంపీ,ఎమ్మెల్యే

-హర్షం వ్యక్తం చేసిన గ్రామస్తులు

**నాగర్ కర్నూల్, జనవరి 24 ప్రజా జ్యోతి**

రాష్ట్ర ప్రభుత్వం అన్నీ గ్రామ పంచాయతీలలో ప్రత్యేకంగా నిర్వహిస్తున్న గ్రామసభలలో భాగంగా గురువారం లట్టుపల్లి గ్రామం జరిగిన గ్రామసభలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్.మల్లు రవి,స్థానిక శాసనసభ్యులు డాక్టర్.రాజేష్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీని వెంటనే అమలు పరచడం పట్ల లట్టుపల్లి గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు.గత కొన్ని సంవత్సరాల నుండి ఆర్టీసీ బస్సు నట్టుపల్లి గ్రామానికి రావడం లేదని గ్రామస్తులు, ఉద్యోగస్తులు, వ్యాపారస్తులు, విద్యార్థులు, విద్యా భ్యాసం తీవ్ర కష్టాలు ఎదుర్కొన్నారని మండల నాయకు లు మూడావత్ గోవింద్ నాయక అన్నారు.శుక్రవారం ఉదయం తొమ్మిది గంటలకు లట్టుపల్లికి ఆర్టీసీ బస్సు రావడంతో గ్రామస్తులు ,సంతోషం వ్యక్తం చేశారు. ప్రతిరోజు ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం వేళ బస్సు సౌకర్యం కల్పించి ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేర్చిన ఎంపీ మల్లు రవికి, శాసనసభ్యుడు డాక్టర్.రాజేష్ రెడ్డికి, ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డికిగ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ అందిస్తాం

ఎంపీడీవో - లక్ష్మప్ప



నంగునూరు: (ప్రజా జ్యోతి )

నంగునూరు మండలం మైసంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో గ్రామసభ నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మప్ప పాల్గొన్నారు అర్హులైన వారి అందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఆత్మీయ భరోసా రేషన్ కార్డులు రైతు భరోసా ప్రజా పాలనలో అందరికీ సకాలంలో అందిస్తామని ప్రజా ప్రభుత్వంలో రేవంత్ రెడ్డి పాలనలో ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని ఆయన మాట్లాడారు ఇట్టి కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మప్ప కాంగ్రెస్ నాయకులు దేవులపల్లి యదగిరి ఆర్ఐ జయ సూర్య స్పెషల్ అఫీసర్ జక్కుల రాజు సెక్రటరీ సుద్దాల శ్రీకాంత్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కన్వీనర్ ఎస్సీ సెల్ ముత్యాల యాదగిరి.ఇందిరమ్మ కమిటీ ముత్యాల బాలమణి న్యాలమడుగు సతీష్ రెడ్డి శేఖర్ ఎడబోయిన తిరుమల గంధ మల్ల బాపురాజు గ్రామ శాఖ అధ్యక్షుడు చిక్కుడు వెంకటేష్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తేలురాజు కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు గ్రామ పంచాయతీ సిబ్బంది మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు టై బెల్టులు అందజేత



నంగునూరు:( ప్రజా జ్యోతి)

నంగునూరు మండల తిమ్మాయిపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకులో క్రీ. శే చేర్యాల లక్ష్మయ్య జ్ఞాపకార్థం వారి కుమారుడు చేర్యాల రమాదేవి రాజు స్కూల్ పిల్లలకు టై, బెల్టులు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యా యులు సుశాంత్ మాట్లాడుతూ పిల్లలకు టై బెల్ట అందించడం అభినందనీయమని భవిష్యత్ లో ఇట్లాంటి సేవ కార్యక్రమాలు మరెన్నో చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో గ్రామ తాజా మాజీ సర్పంచ్ ఏలలత కృష్ణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుశాంత్, పాఠశాల సిబ్బంది విద్యాకమిటీ మాజీ చేర్మెన్ పుట్ట వెంకట్, యువకులు పుట్ట పర్శరాములు, రంగాధం భాను, చేర్యాల కిషోర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## పరామర్శ

నంగునూరు :( ప్రజా జ్యోతి )



బీ ఆర్ ఎస్ వి జిల్లా మాజీ అధ్యక్షులు మేరుగు మహేష్ తండ్రి మేరుగు మల్లేశం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. శుక్రవారం వారిని పరామర్శించారు బీ ఆర్ ఎస్పి నాయకులు దాసరి రమేష్ తప్పేట పరుశురాములు అనిల్ రెడ్డి

# నేడు జరగబోయే 75వ భారత రాజ్యాంగ పరిరక్షణ రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి.

- బిడిబిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు

రాయపోల్ జనవరి 24 ప్రజా జ్యోతి



నేడు హనుమకొండ జిల్లా లో జరగబోయే 75 ఏళ్ల భారత రాజ్యాంగ పరిరక్షణ రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని రాయపోల్ మండల కేంద్రంలో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద కరపత్రాలను ఆవిష్కరించిన దళిత బహుజన ఫ్రంట్ జిల్లా ప్రధాన బ్యాగరి వేణు కార్యదర్శి కోరారు. సందర్భంగా బ్యాగరి వేణు మాట్లాడుతూ 75వ భారత రాజ్యాంగ ఉత్సవాల్లో భాగంగా దళిత బహుజన ఫ్రంట్ ఆధ్వర్యంలో 2024 నవంబర్ 26 భారత రాజ్యాంగ దినోత్సవం నుండి 2025 జనవరి 26 గణతంత్ర దినోత్సవం వరకు భారత రాజ్యాంగ విలువల పరిరక్షణ ప్రచా రోద్యమాని నిర్వహించామన్నారు అనేక గ్రామాలు. నగరాలు బస్తీలలో మండల కేంద్రాల్లో ప్రచారోద్యమాన్ని చేపట్టామన్నాడు, జిల్లా స్థాయిలో భారత రాజ్యాంగ పరిరక్షణ సదస్సు లు నిర్వహించామన్నారు, అనేక గ్రామాలలో ఉపాధి హామీ కూలీల సమస్యలపై కోసం పోరావడం మన్నారు.ఈ సదస్సుకు ముఖ్య అతిథులు వరంగల్ ఎంపీ కడియం కావ్య , రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, వర్ధన పేట్,హనుమకొండ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యేలు, డిబిఎఫ్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు కొరివి వినయ్ కుమార్,డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి శంకర్, మేధావులు వస్తున్నారని పేర్కొన్నాడు, ఈ సదస్సుకు బహుజనులు,అంబేద్కర్ వాదులు,రాజకీయ నాయకులు ఉపాధి హామీ కూలీలు యువకులు పెద్ద ఎత్తున వచ్చి సదస్సును విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశాడు. ఈ కార్యక్రమంలో లింగం, కొంగరి శ్రీనివాస్, భాను ప్రసాద్, యాదగిరి, నరేష్ ,కనకయ్య, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎవరు అధైర్యపడవద్దు అర్హులందరికీ అన్ని పథకాలు అందిస్తాం

- సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ కౌన్సిలర్ సాకి ఆనంద్ బాలలక్ష్మి బొమ్మల అన్నపూర్ణ యాదగిరి

సిద్దిపేట ప్రజాజ్యోతి :




ప్రజలు ఎవరు కూడా అధైర్యపడవద్దు అని అర్హులైన వారందరికీ అన్ని పథకాలు అందిస్తాం అని సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ సాకి ఆనంద్ బాల్ లక్ష్మి బొమ్మల అన్నపూర్ణ యాదగిరి అన్నారు. సిద్దిపేటలో 37వ వార్డులో గ్రామ సదస్సులో సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ సకీ ఆనంద్ బొమ్మల యాదగిరి మాట్లాడుతూ గ్రామ సభలలో వార్డు సభలలో ఇందిరమ్మ ఇల్లు ఆత్మీయ భరోసా రైతు భరోసా ఆహార భద్రత కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న వారికి కూడా అందజేస్తాం అని అన్నారు. ఎన్నికలలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలు అన్ని నెరవేరుస్తామని ఎవరు కూడా ఆందోళన పడవద్దని అన్నారు. పది సంవత్సరాలలో కెసిఆర్ ప్రజలకు ఉపయోగపడే పథకాలు ఒకటి కూడా తీసుకు రాలేదని అన్నారు. రైతుబంధు పేరిట వ్యవసాయం చేయకుండా ఉన్నవారికి డబ్బులు ఇచ్చి రాష్ట్ర ఖాజానాను కొల్లగొట్టారని అన్నారు. పెద్దపెద్ద భూస్వాములకు బడా వ్యాపారస్తులకు బడా నాయకులకు రాష్ట్ర ప్రజల సొమ్మును దోచిపెట్టి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని అన్నారు. ఇంతకు మంచి పథకాలు ప్రవేశపెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామసభలు వార్డు సభలు నిర్వహిస్తే వాటిని అడ్డుకునేందుకు బిఆర్ఎస్ నాయకులు గొడవలకు ఘర్షణలకు దాడులకు తెరలేపారని అన్నారు. వారు ఎన్ని కుట్రలు చేసినా ప్రజలు వారిని నమ్మలేదని స్వచ్ఛందంగా వచ్చి అర్హులుగా గుర్తించి తమకు పథకాలు అందజేయాలని దరఖాస్తు చేయడం ఆనందంగా ఉందని అన్నారు. వారందరికీ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు. గ్రామ సభలకు వార్డు సభలకు సహకరించిన అధికారులు పోలీసులు సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి అధికారులు ఇలాగే సహకరించి ప్రభుత్వాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి గ్యదారి మధు నజ్జు రైస్ ఫయాజుద్దీన్ అనిల్ కుమార్ బొమ్మల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నాయకులు ఓర్వలేక విమర్శలు చేస్తున్నారు

- జిల్లా యూత్ కాంగ్రెస్ సెక్రెటరీ ఎర్రబోయిన రాజిరెడ్డి

సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :



చాలా రోజులు తర్వాత గ్రామాల్లో సభలు జరుగుతున్నాయని, ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. బీఆర్ఎస్ హయాంలో ఎమ్మెల్యేలు, మంత్రులు చెప్పినోళ్లకే స్కీమ్ లు వచ్చాయని, ఫాంహౌజ్ లో, ఎమ్మెల్యేల ఇండ్లలో లబ్దిదారుల ఎంపిక జరిగేదన్నారు. పదేండ్లు రేషన్ కార్డులివ్వలేదని,ఇప్పుడు గ్రామ సభలకు వచ్చి జనాన్ని రెచ్చ గొడుతు న్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో కేవలం ఎన్నికల సమయం లోనే స్కీమ్లు తీసుకొచ్చారని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థిక వెసులు బాటు ప్రకారం పథకాలు అమలు చేస్తున్నదన్నారు అప్లికేషన్లు తీసుకోవడం అనేది నిరంతర ప్రక్రియ. ఎవరూ ఆందోళన చెందొద్దు. ఏ ఒక్క అర్హుడూ నష్టపోడు. బీఆర్ఎస్ చేతకానితనం వల్లే ఇన్ని సమస్యలు. ఆ పదేండ్ల పాలన బాగుంటే ప్రజాపాలనలో లక్షల అప్లికేషన్లు ఎందు కొచ్చాయి. వందల ఎకరాలున్న భూస్వాములకు రైతుబంధు ఇచ్చారు. కానీ రెక్కల కష్టాన్ని నమ్ముకున్న కూలీలను ఆదుకోలేదు. వారికి కాంగ్రెస్ ఆత్మీయ భరోసా కింద ఏడాదికి రూ.12 వేలు ఇస్తున్నది.' అని రాజిరెడ్డి అన్నారు. ప్రతిపక్ష నాయకు లు ప్రజా సంక్షేమం లో చేపడుతున్న పథకాలు చూసి ఓర్వ లేక పోతున్నారు ప్రజాస్వామ్యం పై చౌకబార్ విమర్శలు చేస్తున్నబీఆర్ఎస్ నాయకుల మాటల ను ప్రజలు నమ్మే పరిస్థితి లేరు. ప్రజా సంక్షేమాన్ని మరియు అభివృద్ధి ని అడ్డుకుంటున్న ప్రతిపక్షాల ప్రచారాలను ప్రజలే తిరగబడే రోజులు దగ్గరలోనే ఉన్నయని రాజిరెడ్డి అన్నారు..

# దేశానికి స్వాతంత్రం తెచ్చిన జాతిపిత మహాత్మా గాంధీ





- గాంధీ విగ్రహం చూడగానే బొప్పరాజు లక్ష్మీ కాంతారావు స్ఫూర్తి పొందాలి
- హుస్నాబాద్ ను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్నాం
- రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

హుస్నాబాద్, జనవరి 24 (ప్రజా జ్యోతి )

దేశానికి స్వాతంత్రం తెచ్చిన జాతిపిత మహాత్మా గాంధీ అని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. పట్టణంలోని గాంధీ చౌరస్తాను ఆధునికరించి ప్రతిష్టించిన గాంధీ విగ్రహాన్ని శుక్రవారం మంత్రి పొన్నం ప్రభాకర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హుస్నాబాద్ ప్రాంతంలో అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. హుస్నాబాద్ పట్టణంలో మారుతున్న అవసరాలకు అనుగుణంగా మున్సిపాలిటీ సహకారంతో గాంధీ జంక్షన్ సుందరీకరణ చేయడం జరిగిందన్నారు. గతంలో బొప్ప రాజు గారు 1959 లో ఈ ప్రాంతంలో గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించారని చౌరస్తాలో గాంధీ విగ్రహాన్ని చూడగానే ఆయన స్ఫూర్తి పొందాలని అన్నారు. కొత్తపల్లి హుస్నాబాద్ నాలుగు లైన్ల రోడ్డు ఇక్కడ వరకు వస్తే 200 ఇండ్లు పోతున్నాయని ప్రజల విజ్ఞప్తి మేరకు దాన్ని హాస్పిటల్ వరకు మాత్రమే చేస్తున్నాం అన్నారు. వచ్చే సంవత్సరం జనవరి 26 లోపు హుస్నాబాద్ పట్టణానికి మంచి రింగురోడ్డు ఏర్పాటు చేస్తాం అన్నారు. విద్యా, వైద్యం, వ్యవసాయం, ఉపాధి అవకాశాలు ఇక్కడ మరింత మెరుగు పరుస్తాం అన్నారు. చౌటపల్లి ప్రాంతంలో పారిశ్రామిక కారీడార్ ఏర్పాటు చేస్తున్నం అని తెలిపారు. హుస్నాబాద్ అభివృద్ధికి సంబంధించి కాగితం పోగానే రాష్ట్ర ముఖ్యమంత్రి మంత్రులు తమ్ముడి లాగా భావించి సహకరిస్తున్నారని తెలిపారు. కొత్త రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తున్నాం అన్నారు. రైతులకు రైతు భరోసా భూమిలేని ఉపాధి కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇస్తున్నాం అన్నారు. అసంపూర్తిగా ఉన్న డబ్బులు బెడ్ రూమ్ లోకి నిధులు కేటాయించి పూర్తి చేస్తున్నామన్నారు. అనంతరం పట్టణంలోని రైతు బజార్ వద్ద సుందరీకరణ జంక్షన్ ను స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ ఆకుల రజిత వెంకట్, పట్టణ కౌన్సిలర్లు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బడి ఈడు పిల్లలను బడిలోనే ఉంచాలి

- మండల విద్యాశాఖ అధికారి సత్యనారాయణ రెడ్డి

రాయపోల్ జనవరి 24 ప్రజా జ్యోతి

బడి ఈడు పిల్లలను బడిలోనే ఉంచేందుకు తల్లిదండ్రులు సహకరించాలని మండల విద్యాశాఖ అధికారి సత్యనారాయణ రెడ్డి అన్నారు. శుక్రవారం రాయపోల్ మండలం సయ్యద్ నగర్ గ్రామంలో మానవ అక్రమ రవాణా, బాల కార్మిక నిర్మూలన, బడి బయట పిల్లల సర్వే నిర్వహణ గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడి బయట పిల్లల సర్వేను సిఆర్పిలు నిర్వహిస్తున్నారు. అనేక మంది పిల్లలు బడికి రాలేక పోతున్నారు. పిల్లల ను బడికి పంపకుండా పనులకు తీసుకువెళ్లినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, చాలామంది పిల్లలు ఇంటి వద్ద ఉంటూ ఖాళీగా ఉంటున్నారు. తల్లిదండ్రులకు అవగాహనలేక పిల్లలను ప్రోత్సహించ లేకపోతున్నారు. పిల్లల పాఠశాలకు రాక పోవడానికి కారణాలు తెలుసుకొని తప్పనిసరిగా పిల్లలు చదువుకోవాలని సూచిం చారు. 14 సంవత్సరాల లోపు పిల్లలకు ప్రభుత్వం ఉచిత నిర్బంధ విద్యను అమలు చేస్తుందని, చదువుకోవడం, స్వేచ్ఛగా జీవించడం పిల్లల




హక్కు అన్నారు. ఈ కార్యక్రమం లో అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ భాస్కర్, రెవెన్యూ అధికారి భాను ప్రకాష్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అంజిరెడ్డి, ఎస్ఐ ఇస్మాయిల్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సౌమ్య, రామారం ప్రధానోపాధ్యాయులు రాజ గోపాల్ రెడ్డి, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ రమేష్, లేబర్ ఆఫీసర్ జ్యోతి, చైల్డ్ హెల్ప్ లైన్ సభ్యులు మౌనిక, గణేష్, పోలీస్ సిబ్బంది సత్యనారాయణ, ఆర్ సి రెడ్డి, మహేష్, సీఆర్పీలు యాదగిరి, స్వామి గౌడ్, కుమారస్వామి, ఎల్లా గౌడ్,పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతీ ఒక్కరికి సంక్షేమ పథకాలు మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్, కౌన్సిలర్ మీర్ తాహేర్ అలి

పరిగి, జనవరి 24 (ప్రజాజ్యోతి):



ప్రజాపాలనలో భాగంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన వార్డు సభలు శుక్రవారంతో ముగిసాయి. ఇందులో భాగంగా శుక్రవారం మున్సిపల్ పరిధిలోని 14 వార్డులో మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్, కౌన్సిలర్ మీర్ తాహేర్ అలి ఆద్వర్యంలో ప్రజాపాలన సభల ద్వారా ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, ఆత్మీయ భరోసా కోసం అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్, కౌన్సిలర్ మీర్ తాహేర్ అలి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సంక్షేమ పథకాల ఫలాలకు అర్హులైన ప్రతీ ఒక్కరికి అందించే ఉద్దేశ్యంతో గ్రామ, వార్డు సభలు ఏర్పాటు చేస్తున్నారని ప్రజాపాలన కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తుల నుంచి అర్హులను గుర్తించేందుకు ప్రజల సమక్షంలో సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే ప్రజాపాలన సందర్భంగా దరఖాస్తు చేసుకోనివారు, చేసుకున్నా జాబితాలో పేర్లు రాని వారు తిరిగి దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ వెంకటయ్య, కౌన్సిలర్లు, మహ్మద్ మౌలానా, ఎర్రగడ్డ పల్లి కృష్ణ, ఏయంసి వైస్ చైర్మన్ సయ్యద్ అయ్యూబ్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు లాల్ కృష్ణ, కాంగ్రెస్ నాయకులు సయ్యద్ సర్వర్, వార్డు ఆఫీసర్ మెయిన్, కాలని వాసులు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ సభ్యతము, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి



కౌడిపల్లి ప్రజా జ్యోతి జనవరి 24

బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల శ్రేయస్సు కోసం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిట సునీత లక్ష్మారెడ్డి అన్నారు శుక్రవారం మండల కేంద్రంలోని ఇటీవల ఆయా కారణాలవల్ల మరణించిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు మంజూరైన సభ్యత్వ భీమా, చెక్కులను ఆమె చేతుల మీదుగా పంపిణీ చేశారు కౌడిపల్లి గ్రామానికి చెందిన బర్ల రాజు, సురేష్ నాయక్ మంజూరైన చెక్కులను వారి కుటుంబ సభ్యులకు అందజేశారు సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో పార్టీ కార్యకర్తల కోసం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు పార్టీ కోసం కష్టపడిన వారికి రాబోయే రోజుల్లో సముచిత న్యాయం జరుగుతుందన్నారు అనంతరం మండలంలోని పలువురికి మంజూరైన 13 మందికి మూడు లక్షల పదివేల రూపాయల చెక్కులను ఆమె చేతుల మీదుగా లబ్ధిదారులకు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాజు నాయక్ దుర్గా రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు సారా రామ గౌడ్ నాయకులు ప్రవీణ్ కుమార్ బిసపురుషోత్తం చంద్రశేఖర్ గుప్తా యువ నాయకులు పో ల నవీన్ మంగళపర్తి సందీప్ శ్రీనివాస్ రెడ్డి నర్సింలు రవి సాగర్ బచ్చలి సుధాకర్ సంగప్ప రుద్రప్ప కిషన్ మాధవరెడ్డి రాజు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఖేడ్ రామ్ మందిర్ నుండి 27న పండరీపూర్ మహా పాదయాత్ర



సిర్గాపూర్ జనవరి 24(ప్రజాజ్యోతి):

సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని అంతర్గమ పీఠాధిపతి హరి భక్త పారాయణ్ శ్రీ కరణ్ గజేంద్ర భారతి మహారాజ్ ఆధ్వర్యంలో నారాయణఖేడ్ రామ్ మందిర్ నుండి 27 వ పండరీపూర్ మహా పాదయాత్ర గురువర్యులు శ్రీ కరణ్ మహారాజ్ ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమం గజేంద్ర భారతి మహారాజ్ ఆశీర్వాదాలతో ప్రతి సంవత్సరం రంగ వైభవంగా దిండియాత్ర కొనసాగుతుంది అదేవిధంగా ఈ దిండి యాత్ర ఏకాంబ తేదీ 27 నాడు చేరుకొని అక్కడినుండి103 వ పండరీపూర్ దిండి యాత్ర కొనసాగుతుందని ఈ యాత్ర 13 రోజులు కొనసాగుతుందని ట్రస్ట్ సభ్యులు తెలియజేయడం జరిగింది . ఈ దిండి కార్యక్రమంలో రోజువారిగా ప్రవచనాలు కీర్తనలతో భక్తి కార్యక్రమాలతో అల్పాహారం రోజు నిత్య అన్నదాన కార్యక్రమాలు చేస్తూ ఈ కార్యక్రమంలో పండరిపూర్ సాంప్రదాయ ప్రకారం భజన మండలి ఆధ్వర్యంలో బజన సంప్రదాయంతో పండరిపూర్ మహాయాత్ర ప్రారంభం జరిగింది ఈ కార్యక్రమంలో అవధూత్ మహారాజ్ జ్ఞానేశ్వర్ మహారాజ్ అప్పారావు షెట్కార్ గుర్రపు మచ్చేందర్ వార్కారి సాంప్రదాయ భక్తులు గజేంద్ర భారతి ట్రస్ట్ మెంబర్స్ పాల్గొనడం జరిగింది.

# గరమెక్కి-గందరగోళమైన.. గ్రామసభలు

- అధికారుల తీరు పట్ల ఆగ్రహం
- అనర్హులను సైతం ఎంపిక
- అధికారులను నిలదీసిన గ్రామస్తులు



నర్సాపూర్(ప్రజాజ్యోతి)

ప్రభుత్వం అమలు చేయబోయే పలు సంక్షేమ పథకాలకు లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు మంగళవారం నుంచి ప్రారంభించిన గ్రామ,వార్డు సభలు పలుచోట్ల గందరగోళంగా సాగాయి.లబ్ధిదారుల ఎంపికకు నాలుగు రోజులుగా క్షేత్రస్థాయిలో చేసిన సర్వే తుది దశకు చేరుకుంది.ఈనెల 24 వరకు చేపట్టిన సభలో సర్వేను పరిగణలోకి తీసుకుని ఇందిరమ్మ ఇల్లు,రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసాను అర్హులైన లబ్ధిదారులకు 26 నుంచి ఆయా పథకాలు వర్తింపచేస్తామని అధికారులు ఏర్పాటు ముమ్మరంగా చేశారు.అయితే గ్రామాల్లో నిర్వహిస్తున్న ప్రజా పాలన సభల్లో ప్రజల నిరసనలు వెలివేత్తాయి.శు క్రవారం మండల వ్యాప్తంగా పలు గ్రామాలలో నిర్వహించిన గ్రామ సభల్లో అధికారుల తీరును ప్రజలు వ్యతిరేకించారు.గతంలో పథకాల కోసం దరఖాస్తు చేసుకున్న వారి వివరాలు కాకుండా ఇతరుల వివరాలు ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా ప్రతినిధుల ఒత్తిళ్లతో పథకాలకు అనర్హులను ఎంపిక చేస్తున్నారని అధికారులపై మండిపడ్డారు. ముఖ్యంగా ఇల్లు ఉన్న వారిని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల జాబితాలో చేర్చారని అన్నారు. అధికారులు మాత్రం జిల్లా ఉన్నతాధికారులు ఇచ్చిన సమాచారం ప్రకారం తెలియజేస్తున్నమని అర్హులు మరల దరఖాస్తు చేసుకోవాలని ప్రజలకు విన్నవించారు.

# అపోలో హాస్పిటల్స్ ఫుట్ ఆంకిల్ కేర్ కేంద్రం ప్రారంభం

- ఆర్థోపెడిక్ సేవలకు సమగ్ర పరిష్కారం
- డయాబెటిక్ రోగులకు ప్రత్యేక చికిత్స




శేరిలింగంపల్లి, జనవరి 24 (ప్రజాజ్యోతి):

అపోలో హాస్పిటల్స్ ఆధ్వర్యంలో హైదరాబాద్ జూబ్లీ హిల్స్‌లో ఫుట్ %డ% ఆంకిల్ కేర్ కేంద్రం ప్రారంభమైంది. ఈ కేంద్రం ప్రారంభించడంతో అపోలో ఆరోగ్య రంగంలో మరో ముందడుగు వేసింది. ఈ ఆధునిక కేంద్రం ఫుట్ %డ% ఆంకిల్ సంబంధిత సమస్యలకు ఉన్నత సేవలు, ప్రత్యేక చికిత్సలు అందిస్తూ.. ప్రపంచ స్థాయి ఆర్థోపెడిక్ సంరక్షణను అందించనుంది.ఈ కేంద్రం సమగ్ర ఆర్థోపెడిక్ సంరక్షణ, డయాబెటిక్ రోగుల ప్రత్యేక చికిత్సకు వీలు కల్పించనుంది.ఈ ప్రారంభాన్ని పురస్కరించుకొని జూబ్లీ హిల్స్‌లోని అపోలో హాస్పిటల్స్ లో మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అపోలో హాస్పిటల్స్ పీడియాట్రిక్ సర్జన్ డాక్టర్ శ్రీనివాస్ శేషభట్టారు మాట్లాడుతూ రోగులు తరచూ మా వద్దకు చివరి ఆశగా వస్తున్నారన్నారు. మా చికిత్స కేవలం అవయవాలను సంరక్షించడమే కాకుండా, వాటి పని తీరు, కదలికను మెరుగుపరచడం కూడా అన్నారు.ఇది అనేక మంది రోగుల జీవితాలను మారుస్తుందన్నారు. ముఖ్యంగా తీవ్రమైన పాదాల వైకల్యాలు, మధుమేహ నాడీవ్యవస్థ సమస్యల వల్ల అవయవాల కోల్పోయే ప్రమాదంలో ఉన్న రోగులకు, వారి కదలికను పునరుద్ధరించి, జీవన నాణ్యతను మెరుగుపరచడమే లక్ష్యంగా పని చేస్తున్నామని తెలిపారు.పాదం, మడమ సమస్యలు ఎక్కువశాతం మధుమేహం కారణంగా వస్తున్నాయన్నారు. గత 13 సంవత్సరాలుగా నేను అపోలో హాస్పిటల్స్ లో మధుమేహంతో బాధపడుతున్న రోగులకు పాదం పని తీరును కాపాడే లక్ష్యంతో సేవలందిస్తున్నానని చెప్పారు. మధుమేహం కారణంగా నరాలు బలహీనపడటాన్ని న్యూరోపతి, రక్తప్రసరణ తగ్గటాన్ని ఇస్కీమియా ప్రధాన సమస్యలుగా ఉన్నాయన్నారు. నరాలు బలహీనపడినప్పుడు పాదం ఆకారంలో మార్పులు, గాయాలు తదితర సమస్యలు ఎదురవుతాయన్నారు .ఇప్పుడు డాక్టర్ వేణు సహకారం తో ఆక్యూట్ చార్కాట్ డిసీజ్ అనే అధునాతన న్యూరోపతీ చికిత్స అందిస్తున్నామన్నారు.మా బృందంలో న్యూరాలజిస్ట్, వాస్కులర్ స్పెషలిస్టు, పీడియాట్రీ, ఆర్థోపెడిక్ సర్జన్లు వంటి విభాగాల నిపుణులు ఉన్నారన్నారు.అన్ని సేవలను ఒకే చోట సమగ్రంగా అందించడం ద్వారా మధుమేహ రోగులకు సమర్థవంతమైన చికిత్సను అందిస్తున్నామని తెలిపారు.ఇది భారతదేశంలో ఇలాంటి సేవలు అందిస్తున్న ఏకైక కేంద్రం అన్నారు.

# హజరత్ మహబూబ్ సుభాని ఉర్సుకు భారీగా తరలిరండి




అబ్దుల్లాపూర్ మెట్టు జనవరి 24( ప్రజా జ్యోతి)

దశాబ్దాల కాలంగా భక్తుల చేత విశేషంగా పూజలందుకుంటూ దినదిన అభివృద్ధి చెందుతున్న నల్లగొండ జిల్లా చింతపల్లి మండలం అంగడి కుర్మపల్లి గ్రామంలో ఘనంగా నిర్వహిస్తున్న హజరత్ మహబూబ్ సుభాని 67వ ఉర్సు షరీఫ్ కార్యక్రమానికి భక్తులు భారీ సంఖ్యలో విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కమిటీ సభ్యులు ఎస్.కే. గోరేమియా,షేక్ ఉమర్ పాషా భక్తులకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఒంటెపై కుర్మా పల్లి గ్రామంలో ఒంటెపై ఊరేగింపుగా సందల్ గంధం తీయడం జరిగిందని, నేడు తాజ్ దారే వలియా జెండాల కార్యక్రమం నిర్వహిస్తామని, రేపు కందూరు తీయడం జరుగుతుందని, ప్రతి సంవత్సరం కన్నుల పండుగ నిర్వహించే ఉర్సు షరీఫ్ కు భక్తులు భారీగా తరలిరావాలని వారు విజ్ఞప్తి చేశారు.

# మహిళా అదృశ్యం కేసు నమోదు. ఎస్ ఐ వెంకటేశం..

కల్హే ర్. 24.జనవరి ప్రజా జ్యోతి

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో మహిళ అదృశ్యమైన ఘటన నిజాంపేట్ మండలంలోని నాగధర్ గ్రామంలో చోటుచేసుకుంది. కల్హేర్ ఎస్.ఐ.వెంకటేశం తెలిపిన వివరాలు. గ్రామానికి చెందిన రామన్నగారి లక్ష్మి సోమవారంఉదయం ఇంటి నుంచి వెళ్లింది. సంబందించిన బంధువులు చుట్టు ప్రక్కల ప్రాంతాలల్లో వెతికిన ఆచూకీ దొరకలేదు. కుమారుడు శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

– చైర్మన్ చంద్రారెడ్డి



కీసర/జనవరి/24(ప్రజా జ్యోతి)

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా జనవరి 26 నుండి ప్రారంభించే సంక్షేమ పథకాల లో రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల గురించి శుక్రవారం 19,20వ వార్డుల్లో వార్డు సభలు నిర్వహించారు. 20 వ వార్డులో జరిగిన వార్డుసభలో ముఖ్య అతిథిగా చైర్మన్ చంద్ర రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేయాలని కోరారు. వార్డుల వారీగా అర్హుల జాబితా పై అభ్యంతరాలు గురించి వార్డు సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జాబితాలో పేరు రాని వారు వార్డు సభ లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ సమావేశాలలో ,కమిషనర్ భాస్కర్ రెడ్డి, మేనేజర్ డి.ఈ రఘు, వార్డు కౌన్సిలర్స్ అన్నమ్రాజు సుమిత్రా సురేష్ , సుర్వి శ్రీనివాస్ గౌడ్ అధికారులు,పాల్గొన్నారు

# గాయపడిన అంగన్వాడి చిన్నారులను పరామర్శించిన జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు





సంగారెడ్డి , జనవరి 24 , ప్రజాజ్యోతి న్యూస్ ప్రతినిధి :-

అంగన్వాడి కేంద్రం భవనం పై పెచ్చులు ఊడి గాయపడిన అంగన్వాడి చిన్నారులను జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు నారాయణఖేడ్ ఏరియా ఆసుపత్రిలో శుక్రవారం పరామర్శించారు. నారాయణఖేడ్ మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన అంగన్వాడి కేంద్రం నిర్వహించే భవనం పై కప్పు పెచ్చులూడి పడడంతో అంగన్వాడీ కేంద్రంలో చదువుతున్న ఐదుగురు చిన్నారులు గాయల పాలయ్యారు. వీరిని వెంటనే అధికారులు నారాయణఖేడ్ ప్రాంతీయ ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్యం అందించారు. విషయం తెలిసిన కలెక్టర్ క్రాంతి వల్లూరు నారాయణఖేడ్ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చిన్నారులను పరామర్శించారు. చిన్నారులకు చిన్న గాయాలయ్యాయని వారికి మెరుగైన చికిత్స అందించడం జరిగిందని తెలిపారు. ముగ్గురిని డిశ్చార్జ్ చేయడం జరుగుతుందని, మిగతా ఇద్దరినీ అబ్జర్వేషన్ లో పెట్టి డిశ్చార్జ్ చేయడం జరుగుతుందని తెలిపారు. చిన్నారుల తల్లిదండ్రులతో కలెక్టర్ మాట్లాడారు.చిన్నారుల ఆరోగ్య పరిస్థితి బాగుందని ధైర్యం చెప్పారు. ఈ ఘటన పై విచారణకు ఆదేశించడం జరిగింది. బాధ్యులైన వారి పై కఠించారు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. వెంట అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, బి డబ్ల్యు ఓ వసంతకుమారి, ఆర్డీవో అశోక్ చక్రవర్తి , సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు



- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు
-పంటలు సాగు చేసే భూములకే రైతు భరోసా
-రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు నిరంతర ప్రక్రియ
-గుంతపల్లి గ్రామసభకు హాజరైన కలెక్టర్

సంగారెడ్డి , జనవరి 24 , ప్రజాజ్యోతి న్యూస్ ప్రతినిధి :-

అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేయడం కోసమే గ్రామసభలు నిర్వహిస్తున్న జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి అన్నారు. శుక్రవారం కొండాపూర్ మండలం, గుంతపల్లి లో జరిగిన గ్రామసభ కు కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడారు. ప్రభుత్వం అర్హులైన ఇల్లు లేని నిరుపేద ప్రజలకు మొదటి దశలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఇండ్లు మంజూరు కాలేదని, రేషన్ కార్డు రాలేదని ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఇందిరమ్మ ఇండ్లు, రేషన్



కార్డుల మంజూరు ప్రక్రియ నిరంతరం కొనసాగుతున్నారు. గ్రామసభలో దరఖాస్తు చేసుకొని వారు మండల పరిషత్ కార్యాలయాలలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన సేవ కేంద్రాల లో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి అంశమ పథకాలు అందించడం కోసం 15 రోజులుగా అధికారులు జరిపారని సర్వేలో అధికారుల సేకరించిన వివరాలను గ్రామసభలు చర్చించి అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరం ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు మంజూరు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. రైతు భరోసా కింద ప్రతి పంట ప్రభుత్వ ఎకరాకు ఆరు వేల రూపాయల చొప్పున రెండు పంటలకు 12 వేల రూపాయలు ఇవ్వనున్నట్లు తెలిపారు. పంటలు సాగుచేసిన భూములకే రైతు భరోసా అందుతుందన్నారు. రియల్ ఎస్టేట్ భూములకు, బీడు భూములకు రైతు భరోసా ఇవ్వమని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ గ్రామస్తులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు సమస్యల పరిష్కారం కోసం కృషి చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండాపూర్ తాసిల్దార్ ఎంపీడీవో, అధికారులు గ్రామ ప్రజలు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# రాజ్యాంగంలో కళాత్మకత, కాలిగ్రఫీపై ప్రత్యేక ప్రదర్శనను

- ప్రారంభించిన తెలంగాణ గవర్నర్ శ్రీ జిష్ణు దేవ్ వర్మ

జనవరి 24 , ప్రజాజ్యోతి

భారత రాజ్యాంగం ఆమోదం పొంది 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా 'రాజ్యాంగంలో కళాత్మకత, కాలిగ్రఫీ'పై హైదరాబాద్ లోని విదేశీ వ్యవహారాల శాఖ (ఎంఈఏ) ప్రాంతీయ కార్యాలయాలు, ప్రాంతీయ పాస్ పోర్ట్ కార్యాలయం, ఎంఈఏ శాఖా సచివాలయం ఓ ప్రదర్శనను నిర్వహించాయి. గౌరవ తెలంగాణ గవర్నర్ శ్రీ జిష్ణు దేవ్ వర్మ శుక్రవారం ఈ ప్రదర్శనను ప్రారంభించారు. జనవరి 24వ తేదీకి గల చారిత్రక ప్రాధాన్యం ఇక్కడ గమనార్హం. 1950లో ఇదే రోజున భారత రాజ్యాంగ నిర్మాణ సభలోని 284 మంది సభ్యులు చేతితో రాసిన మౌలిక భారత రాజ్యాంగంపై సంతకాలు చేశారు. భారత రాజ్యాంగం ప్రాథమికమైన చట్టబద్ధమైన పత్రం మాత్రమే కాదు, కాల పరీక్షకు నిలిచిన కళాఖండం కూడా. సుసంపన్నమైన, బహువిధమైన భారతీయ చరిత్రను రాజ్యాంగంలోని సంక్లిష్టమైన కళ ప్రతిబింబిస్తుంది. దేశ సామాజిక-సాంస్కృతిక, పౌరాణిక, ఆధ్యాత్మిక, ప్రాంతీయ, భౌతిక వైవిధ్యాన్ని అది చాటుతుంది. భవిష్యత్ దార్శనికతను రూపొందిస్తూనే ప్రాచీన వారసత్వానికీ ప్రాధాన్యమిస్తూ భారత విశిష్టత అయిన భిన్నత్వంలో ఏకత్వానికి ఇది నిదర్శనంగా నిలుస్తుంది. భారత రాజ్యాంగ వారసత్వం, రూపకల్పన స్ఫూర్తితో హైదరాబాద్ లోని ప్రాంతీయ పాస్ పోర్ట్ కార్యాలయం గతంలోనే ప్రత్యేక ఎన్వలప్ ను ప్రారంభించిన



విషయం గమనార్హం. రాజ్యాంగ ప్రాధాన్యాన్ని శాశ్వతంగా చాటేలా, పాస్ పోర్టులను పంపిణీ చేయడం కోసం ఈ ప్రత్యేక ఎన్వలప్ లను ఉపయోగిస్తున్నారు. గవర్నర్ సందర్శన సమయంలో.. హైదరాబాద్ ఎంఈఏ శాఖ, ప్రాంతీయ పాస్ పోర్ట్ కార్యాలయ కార్యదర్శి, ఐఎఫ్ఎస్ అధికారి శ్రీమతి జె. స్నేహజ ఆయన వెంట ఉన్నారు. భారత మాజీ దౌత్యాధికారులు (విశ్రాంత), పీఐబీ – సీబీసీ అదనపు డైరెక్టర్ శ్రీమతి శ్రుతి పాటిల్ కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. భారత రాజ్యాంగాన్ని ఆమోదించి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఏడాది పొడవునా నిర్వహించే వేడుకల్లో భాగంగా హైదరాబాద్‌లోని ప్రాంతీయ పాస్ పోర్ట్ కార్యాలయంలో ఈ ప్రదర్శన సంవత్సరం మొత్తం జరుగుతుంది.

# స్టూడెంట్ ట్రైబ్ ఆధ్వర్యంలో 'ద అల్టిమేట్ టాలెంట్ హంట్'

ముషీరాబాద్, జనవరి 24 (ప్రజా జ్యోతి) :

దేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న అతిపెద్ద విద్యార్థి సంఘం స్టూడెంట్ ట్రైబ్ నగరంలోని శిల్పకళావేదికలో స్టూడెంట్ ట్రైబ్ గాట్-ది అల్టిమేట్ టాలెంట్ హంట్ గ్రాండ్ ఫినాలేను నిర్వహించినట్లు స్టూడెంట్ ట్రైబ్ ఫౌండర్ అండ్ సీఈఓ శ్రీచరణ్ లక్కరాజు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ పోటీలో వివిధ కేటగిరీల్లో విజేతలకు సినీ ప్రముఖులు నాగచైతన్య, అల్లు అరవింద్, ఫరియా అబ్దుల్లా బహుమతులు అందజేసినట్లు చెప్పారు. ఆయన మాట్లాడుతూ ద్వితీయ, తృతీయ శ్రేణి కళాశాలలతో సహ అన్ని స్థాయిల్లోని విద్యార్థులకు అవకాశాలను కల్పించడంలో నిబద్ధత కనబరిచినట్లు తెలిపారు. ఇందులో భాగంగా తెలుగు రాష్ట్రాల్లోని ప్రతిభావంతులైన యువత ఒకే వేదికపైకి వచ్చి, వారి సృజనాత్మకత, అభిరుచి, నైపుణ్యాలను ప్రదర్శించారని తెలిపారు.




# స్ట్రీట్ లైట్స్ వేయడంపై హుడా కాలనీ వాసులు హర్షం

శేరిలింగంపల్లి జనవరి 24 (ప్రజాజ్యోతి):



శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని గచ్చిబౌలి డివిజన్ హుడా లేఔట్ కాలనీ రాక్ గార్డెన్ 100 ఫీట్ల రహదారిలో సరైన స్ట్రీట్ లైట్స్ లేని కారణంగా కొంత కాలంగా ప్రజలకు ఏర్పడిన ఇబ్బందులు తొలగిపోవడం పై కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు.హుడా కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ,జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి ఆదేశాలతో రాక్ గార్డెన్ 100 ఫీట్ల రోడ్ లో జీహెచ్ఎంసి ఎలక్ట్రికల్ డీఈ కవిత,ఏఈ లిఖిత,సిబ్బందితో శుక్రవారం కొత్తగా స్ట్రీట్ లైట్స్ వేయించారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే గాంధీ జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి, కార్పొరేటర్ గంగాధర్ రెడ్డికి నల్లగండ్ల హుడా కాలనీ వాసులు ధన్యవాదాలు తెలిపారు.

# గ్రంధాలయ శాఖ ఆర్గనైజర్ గా రిపోర్టర్ దర్శన్ గౌడ్

-దర్శన్ గౌడ్ ని సన్మానించిన కేశంపేట విలేకరులు



కేశంపేట జనవరి 24 (ప్రజా జ్యోతి)

షాద్నగర్ గ్రేడ్ 1 గ్రంథాలయ శాఖ ఆర్గనైజర్, మీడియా సెక్రటరీగా ఎన్నికైన సీనియర్ జర్నలిస్ట్ అల్వాల దర్శన్ గౌడ్ ను కేశంపేట మండలం రిపోర్టర్లు కొందారెడ్డిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తార్నాక శ్రీనివాసరావు శుక్రవారం శాలువాల తో సన్మానించారు .ఈసందర్భంగా దర్శన్ గౌడ్ కు శుభాకాంక్షలు తెలిపారు.రాబోయే రోజుల్లో అయన మరిన్ని పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. ఆయనకు పదవి రావడానికి సహకరించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో రిపోర్టర్లు అశోక చక్రవర్తి పి ఆంజనేయులు ఎం లక్ష్మయ్య ఆర్ రమేష్ గౌడ్ రమణయ్య గౌడ్ నరేందర్ గౌడ్ రాము గౌడ్ వి ఆంజనేయులు రమేశ్ రాజ శేఖర్‌తో పాటు వట్టెల లింగం యాదవ్, ఏర్పు లింగం ముదిరాజ్, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలను తనిఖీ చేసిన డీఈవో

- జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను తనిఖీ చేసిన డీఈవో వెంకటశ్వరులు

కల్హే ర్. 24.జనవరి. ప్రజా జ్యోతి



సంగారెడ్డి జిల్లాలోని కల్హేర్ మండలం మార్డి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను జిల్లా విద్యాధి కారి వెంకటేశ్వర్లు ఆకస్మికం గా సందర్శించి తనిఖీ చేశారు. స్థానిక పదవ తరగతి విద్యార్థుల తో డి ఈ ఓ మాట్లాడి అభ్యాసన అభివృద్ధి పై ఆయన ప్రశ్నలు వేసి వారి సమస్యల పై అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్థానిక హెచ్ఎం టీచర్లతో సమావేశమై ప్రాథమిక స్థాయి విద్య మెరుగుతో పాటు, టెన్త్ విద్యార్థుల బోధన సామర్థ్యాలు పెంచాలన్నారు.

## వి.ఎస్.ఆర్ రామ్ రెడ్డి చికెన్ సెంటర్ ను ప్రారంభించిన బీఆర్ఎస్ నేత శంభీపూర్ కృష్ణ



**కుత్బుల్లాపూర్ జనవరి 24(ప్రజా జ్యోతి )**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ బౌరంపేట లోని సింహపురి కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన విఎస్ఆర్ రామ్ రెడ్డి చికెన్ సెంటర్ మరియు పాల కేంద్రంను కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ వారి వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్య క్రమంలో సీనియర్ నాయకులు బెంబడి బుచ్చిరెడ్డి, నాయకులు తిరుమలేష్, రామ్ కుమార్, సత్తిరెడ్డి, బాల్ రెడ్డి, రాజి రెడ్డి, మనీ రెడ్డి, సుంకరి వినోద్, యాదవ్, యజమానులు మహిపాల్ రెడ్డి, మరియు స్థానికులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## దక్కన్ చాయ్ ను ప్రారంభించిన పామేన భీమ్ భరత్

**- నాణ్యతతో కూడిన ఆహార పదర్థాలను అందించండి**



**మొయినాబాద్ జనవరి 24( ప్రజా జ్యోతి)**

మొయినాబాద్ మండలం హిమాయత్ నగర్ చౌరస్తా వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన దక్కన్ చాయ్ పాయింట్ ను చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి పామేనా భీమ్ భరత్ ఘనంగా ప్రారంభించారు.భీమ్ భరత్ మాట్లాడుతూ ముందుగా చిన్న వయస్సులోనే స్వయం ఉపాధి పైన ద్రుష్టి పెట్టి తమ కాళ్ళ పైన నిలబడాలనే ఆలోచన చాలా గొప్పదని స్టాల్ యజమానులు కోడిదుట్టి ప్రేమ్ కుమార్ మరియు సాయి ని అభినందించారు, నేటి సమాజంలో ఉన్న యువకులకు ఇలాంటి వారే ప్రేరణ అని తెలిపారు. ఇంకా స్టాల్ కి వచ్చే వారికి నాణ్యతతో కూడిన భోజనాన్ని మరియు పానీయాలను అందించాలని, నాణ్యతలో ఏ మాత్రం లోపం జరగకుండా చూసుకొని ఇంకా జీవితంలో అనేక గొప్ప మైలురాలను చేరుకోవాలని వారిని ఆశీర్వాదించారు. ఈ కార్యక్రమంలో భీమ్ భరత్, న్యాలటి శేఖర్, న్యాలాటి విజయ్, శివ, రాము, నరేందర్, కుటుంబ సభ్యులు, నాయకులు, మరియు కార్యకర్తలు, పాల్గొన్నారు.

## పెటెక్స్, భారతదేశంలోనే అతిపెద్ద పెట్ ఎక్స్‌పో జనవరి 31 నుండి హైటెక్స్‌లో కిడ్స్ ఫెయిర్





**శేరిలింగంపల్లి,జనవరి 24 (ప్రజాజ్యోతి):**

మూడు ఆసక్తికరమైన ఎక్స్‌పోలుభారతదేశంలో అతిపెద్ద పెట్ ఎక్స్‌పో–పెటెక్స్బీ జనవరి 31 నుండి ఫిబ్రవరి 2 వరకు మూడు రోజుల పాటు కిడ్స్ ఫెయిర్ మరియు తొలి కిడ్స్ బిజినెస్ కార్నివాల్ జరగనుంది.హైటెక్స్‌లో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో హైటెక్స్ బిజినెస్ హెడ్ టిజి శ్రీకాంత్ మాట్లాడుతూ... పెటెక్స్, కిడ్స్ ఫెయిర్ మరియు కిడ్స్ బిజినెస్ కార్నివాల్‌తో పాటు భారతదేశంలోని ప్రధాన పెట్ ట్రేడ్ ఫెయిర్ కూడా నడుస్తుందని అన్నారు. కార్నివెల్ మద్దతుతో,పెటెక్స్ 60–ప్లస్ ఎగ్జిబిటర్లను కలిగి ఉంటుంది. కొంతమంది ఎగ్జిబిటర్లు టర్కీ, చెక్ రిపబ్లిక్, జపాన్, సింగపూర్, జర్మనీ వంటి వివిధ దేశాల నుండి వచ్చారు.ఇది పెంపుడు జంతువుల తల్లిదండ్రులు, పెంపుడు జంతువుల ప్రేమికులు మరియు ఔత్సాహికులను ఒకచోట చేర్చుతుంది.సందర్శకులు ప్రదర్శనలో 70–ప్లస్ రకాల అలంకారమైన చేపలు,గుర్రాలు, పక్షులు, అంతర్జాతీయ పిల్లుల ఛాంపియన్‌షిప్, కుక్కల ఫ్యాషన్ షో, కె 9 స్కూల్ ద్వారా కుక్కలా యొక్క చురుకుదనం – విధేయత ప్రదర్శనలు మరియు స్కూపీ స్క్రబ్ ద్వారా కుక్కల కోసం ఉచిత బేసిక్ గ్రూమింగ్ మున్నగునవి సందర్శించవచ్చును. క్యాట్ ఛాంపియన్ షిప్‌ను ఇండియన్ క్యాట్ క్లబ్ నిర్వహిస్తుంది. ఇందులో 200–ప్లస్ రకాల పిల్లులు ఉంటాయి. కొన్ని అరుదైన జాతులలో మైనేకూన్ (ప్రపంచంలో అతిపెద్ద–పరిమాణ పెంపుడు పిల్లిగా పరిగణించ బడుతుంది) ఉన్నాయి. ఇవి చాలా పొడవాటి చెవులు మరియు మందపాటి బరువైన పొరలతో శరీరాన్ని కలిగి ఉంటారు. వీటి ధర రూ.1.1 లక్షల నుంచి 2 లక్షల వరకు ఉంటుంది. మరొక అరుదైన జాతి బ్రిటిష్ చిన్న జుట్టు పిల్లి . ఈ జాతి భారతదేశంలో పెరుగుతున్న జాతి. ఈ జాతులు ప్రత్యేకమైన పూర్తి బుగ్గలతో చిన్న మరియు మందపాటి బొచ్చు గల పిల్లులు. వాటిలో చాలా వరకు నీలం రంగులో రాగి–రంగు కళ్లతో ఉంటాయి.దీని ధర రూ.80,000 నుంచి రూ.1.5 లక్షల వరకు ఉంటుంది. ఎన్‌ఏ ఎస్ ఆర్ పోలోకు చెందిన ఐజా మీర్ మాట్లాడుతూ, గుర్రపు స్వారీ,డైనమిక్ క్రీడ అయిన పోలో అనే టైంలెస్ ఆర్ట్‌ని ప్రజలకు,ముఖ్యంగా పిల్లలకు పరిచయం చేయడమే తమ లక్ష్యం అన్నారు.గుర్రపు స్వారీ అనేది బలం, సమతుల్యత సమన్వయాన్ని పెంపొందించడానికి అసాధారణమైన మార్గం. ఇది శరీరాన్ని సవాలు చేస్తుంది, భంగిమను పెంచుతుంది మరియు శక్తిని పెంచుతుంది–అన్నీ సరదాగా, ఆకర్షణీయంగా ఉంటాయి. రైడింగ్ ఆత్మ విశ్వాసాన్ని పెంపొంది స్తుంది, ప్రత్యేకించి పిల్లలు అటువంటి ధృడమైన జంతువులను నియంత్రించడం, బంధించడం నేర్చుకుంటారు. ఇది క్రమశిక్షణ మరియు సహనాన్ని పెంపొందిస్తుందిజీవితంలో అన్ని రంగాల్లో వారికి ప్రయోజనం చేకూర్చే గుణాలను అలవరుస్తుంది.

## గ్రామాల్లో సుస్థిర అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

**- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య**

**- చేవెళ్ల మండల పరిధిలోని సిసి రోడ్ల శంకుస్థాపన లో పాల్గొన్న ఎమ్మెల్యే**

**చేవెళ్ల జనవరి 24(ప్రజా జ్యోతి):**

కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం వల్లనే గ్రామల్లో సుస్థిరమైన అభివృద్ధి సాధ్యమని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. శుక్రవారం చేవెళ్ల మండల పరిధిలోని పలుగుట్ట గ్రామంలో 10 లక్షలతో సిసి రోడ్డు పనులకు, ముడిమ్యాల గ్రామంలో 15 లక్షల సిసి రోడ్డు పనులకు కుమ్మెర గ్రామంలో 10 లక్షల సిసి రోడ్ల పనులకు స్థానిక ఎమ్మెల్యే యాదయ్య జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సభ్యుడు చింపుల సత్యనారాయణ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... అన్ని గ్రామాలలో సుస్థిర అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. గ్రామాలలో ఇప్పటికే అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. గ్రామాలలో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని గ్రామాలలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. గ్రామాలలో సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ ముందుకు వెళ్తున్నామన్నారు. గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం అధిక నిధులు కేటాయిస్తూ కృషి చేస్తుందని అన్నారు. గ్రామాలలో సిసి రోడ్ల నిర్మాణంలో నాణ్యత పాటించాలని సూచించారు. ప్రజా పాలనలో గ్రామసభలు నిర్వహిస్తూ నాలుగు సంక్షేమ పథకాలలో అర్హులైన వారిని గుర్తిస్తున్నామని అన్నారు. అర్హుల పేర్లను గ్రామ సభలో చదివి వినిపిస్తున్నామన్నారు. జాబితాలో పేరు లేని వారు దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించామన్నారు. ప్రతి పేద ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని సంక్షేమ పథకాల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందన్నారు. గ్రామాలలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులను సకాలంలో పూర్తిచేసి చేవెళ్ల అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతామని తెలిపారు. అనంతరం ముడిమ్యాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం 2025 నూతన క్యాలెండర్ ను పిఏసిఎస్



చైర్మన్ గోనె ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే యాదయ్య ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిసిసి మాజీ అధ్యక్షుడు పడాల వెంకటస్వామి, పిసిసి ఉపాధ్యక్షులు జనార్దన్ రెడ్డి, బల్వంత్ రెడ్డి, ముడిమ్యాల పిఎసిఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి, కుమ్మెర మాజీ సర్పంచ్ పాండు గౌడ్, మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, గుడి మల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాండు యాదవ్, లక్ష్మారెడ్డి, చేవెళ్ల మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, వైస్ చైర్మన్ రాములు, పిసిసి సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, మండల మహిళా కార్యదర్శి గోనె సరిత ప్రతాప్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గుండాల రాములు, మర్పల్లి కృష్ణారెడ్డి, ఓబిసి మండల అధ్యక్షుడు సూర్యాపేట శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జనార్ధన్, డిసిసి ఉపాధ్యక్షుడు పడాల రాములు, పామేన గ్రామ మాజీ సర్పంచ్ దావల్గారి గోపాల్ రెడ్డి, దామరగిద్ద మాజీ సర్పంచ్ వెంకటేశం గుప్తా, ఉరెల్ల మాజీ సర్పంచ్ జాంగిర్, పిఏసిఎస్ డైరెక్టర్ మల్లేష్, పడాల జనార్ధన్, నరేందర్, కమ్మెట కృష్ణ గౌడ్, రాజశేఖర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మల్గారి కార్తీక్ రెడ్డి, నర్సింలు, నరేందర్ గౌడ్, రావులపల్లి మాజీ సర్పంచ్ కేసారం శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# వేయి గొంతులు లక్ష డప్పులు కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

**– ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఉరెంట ప్రవీణ్ కుమార్ మాదిగ**

**– ఆలూరు గ్రామ ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఎన్నిక**

**చేవెళ్ల జనవరి 24(ప్రజా జ్యోతి):**

వేయి గొంతులు లక్ష డప్పులు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని చేవెళ్ల ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడుఉరెంట ప్రవీణ్ కుమార్ మాదిగ పిలుపునిచ్చారు. చేవెళ్ల మండలం ఆలూరు గ్రామంలో మండల అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ అధ్యక్షతన ముఖ్య కార్యకర్త సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జాతీయ నాయకులు ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ మద్దిలేటి మాదిగ, నియోజకవర్గ ఇన్చార్జి కేసారం శంకర్రావు మాదిగ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సుప్రీంకోర్టు వర్గీకరణ చేసుకోవచ్చని తీర్పు ఇచ్చిన తరుణంలో తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ మొట్టమొదటిగా నేనే అమలు చేస్తానన్నారు రేవంత్ రెడ్డి మాట తప్పడని అన్నారు. ఎస్సీ వర్గీకరణ చేయకుండానే జాబ్ నోటిఫికేషన్ విడుదల చేయడం మాదిగలను అన్యాయానికి గురిచేయడమేనని అన్నారు. ఎస్సీ వర్గీకరణ అమలు చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఫిబ్రవరి 7 న వేయి గొంతులు లక్ష డప్పులు కార్యక్రమాన్ని మన్యశ్రీ మందకృష్ణ పిలుపుమేరకు నిర్వహిస్తున్నామని జిల్లా నుంచి చేవెళ్ల మండలం లోని ప్రతి గ్రామం నుంచి పెద్ద ఎత్తున డప్పులతో ప్రతి



మాదిగ తరాలి రావాలని పిలుపునిచ్చారు.

**ఎమ్మార్పీఎస్ ఆలూరు గ్రామ నూతన కమిటీ**

ఆలూరు గ్రామ ఎమ్మార్పీఎస్ అధ్యక్షునిగా సంగెం విజయ్ కుమార్, ఉపాధ్యక్షునిగా చనగల్ల కుమార్ మాదిగ, ప్రధాన కార్యదర్శి చనగల్ల అశోక్ మాదిగ, సంయుక్త కార్యదర్శిగా చనగల్ల మహేందర్ మాదిగ ప్రచార కార్యదర్శి డప్పు రాజు మాదిగ సంస్కృతిక కార్యదర్శి సిహెచ్ వెంకటేష్ మాదిగ కోశాధికారి రాజు మాదిగ, సభ్యులు సిహెచ్ రాజమాదిగ సునీల్ ప్రశాంత్ మహేందర్ నాగేష్ లతో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో షాబాద్ మండల ఇన్చార్జి మల్లికార్జున్ మాదిగ, సీనియర్ చంగళ్ళ నరసింహ మాదిగ, రమేష్,, మండల నాయకులు మహేందర్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాశ్రేయాసుకై సైబరాబాద్ పోలీసుల మరో ముందడుగు

**– సైబరాబాద్ పోలీసుల అత్యాధునిక సాంకేతికత.. నిఘానేత్రం 360 డిగ్రీస్**

**– ప్రజల భద్రత సురక్షితమైన వాతావరణాన్ని కల్పించడమే ప్రధాన లక్ష్యం**

**కూకట్ పల్లి, జనవరి 24 (ప్రజా జ్యోతి) :**

ప్రజల శ్రేయస్సే లక్ష్యంగా సైబరాబాద్ కమిషనర్ అవినాష్ మొహంతి, ప్రయోగ్యాత్మకంగా అత్యాధునిక సాంకేతికతో దేశంలో ఎక్కడా లేని విధంగా, సైబరాబాద్ కమీషనరేట్ పరదిలో ఎక్కడ ఏమి జరిగినా కమీషనరేట్ నుంచి పర్యవేక్షించే విధంగా ప్యాట్రోల్ మొబైల్ లో సీసీకెమెరాలు ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా ప్యాట్రోల్ మొబైల్ (ఇన్నోవా) కారుకు నాలుగు వైపులా సీసీకెమెరాలను అమర్చారు. ఇవి నేరల పర్యవేక్షనే కాకుండా, డ్యూటీలో ఉన్న సిబ్బంది పై కూడా నిఘా నేత్రంగా పనిచేస్తుంది. 360 డిగ్రీ యాంగిల్ కవరేజ్ కలిగి వాహనం చుట్టుపక్కల జరిగే సన్నివేశాలను రికార్డు చేస్తూ, కమీషనరేట్ లోని కమాండ్ కంట్రోల్ కి పంపుతుంది. శుక్రవారం బాలానగర్ ఏసీపీ హనుమంత్ రావు, సీఐ నర్సింహా రాజుతో కలిసి వాహనని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఏసీపీ హనుమంత్ రావు మాట్లాడుతూ పద్ధతిని ప్రయోగాత్మకంగా ఇటీవల బాలానగర్ పోలీస్ వాహనానికి అమర్చినట్టు తెలిపారు. సురక్షితమైన వాతావరణాన్ని కల్పించడమే ప్రధాన ప్రాధాన్యతగా, ప్రజల భద్రత కోసం అత్యంత ముఖ్యమైన ఘట్టంగా ఏసీపీ హనుమంతా రావు అభివర్ణించారు. శాంతి భద్రతల పరిరక్షణకు, ట్రాఫిక్ సమస్యల నివారణకు, నేరాల నియంత్రణకు సీసీకెమెరాలతో కూడిన వాహనం ద్వారా వచ్చిన సమాచారంతో



అవసరమైన అన్ని చట్టపరమైన చర్యలు చేపట్టవచ్చని, సురక్షితమైన, శాంతియుత వాతావరణంగా మార్చేందుకు సైబరాబాద్ పోలీసులు చేస్తున్న ప్రయత్నాలలో చురుకుగా పాల్గొనాలని ప్రజలను బాలానగర్ ఏసీపీ అభ్యర్థించారు. అనంతరం సీఐ నర్సింహా రాజు మాట్లాడుతూ ప్రజలకు మరింత చేరువగా, విశ్వసనీయతను పెంచేలా పోలీస్ సేవలు అందించడమే లక్ష్యంగా, 24 గంటలు డివిజన్ ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలున్న ప్రజలు క్షేత్రస్థాయిలో సరైన స్పందన లభించేలా అడుగులు వేస్తున్నట్టు పేర్కొన్నారు. ఈ ఆధునిక పద్ధతి ద్వారా వినాయక చవితి వేడుకలు, బోనాల జాతర, నవరాత్రి ఉత్సవాలలో అపశృతులు చోటు చేసుకోకుండా, ర్యాలీలు రాస్తారోకోళ్లు, రోడ్డు ప్రమాదాల నియంత్రణ, చైన్ స్నాచర్లకు చెక్ పెట్టే విధంగా నిఘానేత్రం పనిచేస్తుందని అభిప్రాయపడ్డారు. సైబరాబాద్ పోలీసులు శాంతి భద్రతలకు అత్యంత ప్రాధాన్యమివ్వడంతో పాటు సంఘ విద్రోహశక్తుల పట్ల కఠినంగా వ్యవహరిస్తూ ప్రజల సహకారంతో అత్యుత్తమ పోలీస్ సేవలు అందించేందుకు నిరంతరం కృషి చేస్తుందన్నారు.

# మొయినాబాద్ బిజెపి మండల అధ్యక్షులు మాదాపురం శ్రీకాంత్ ప్రమాణ స్వీకారం

**– మొయినాబాద్ బీజేవైఎం ఉపాధ్యక్షులు అల్లం డాక్టర్ సాయికిరణ్ గౌడ్**

**మొయినాబాద్ జనవరి 24 (ప్రజా జ్యోతి)**

మొయినాబాద్ మండల పరిధిలోని ముర్తుజగూడ గ్రామానికి చెందిన మాదాపురం శ్రీకాంత్ కి మొయినాబాద్ బిజెపి మండల అధ్యక్షులు ప్రమాణస్వీకారం కార్యక్రమం చేవెళ్ల లో నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి అధ్యక్షులు మాదాపురం శ్రీకాంత్ మాట్లాడుతూ... బిజెపి పార్టీ నా పైన నమ్మకంతో ఇచ్చిన పదవిని ఎల్లప్పుడూ న్యాయం చేసే విధంగా బిజెపి పార్టీకి పనిచేస్తానని, నిరంతరం పార్టీ బలోపేతనానికి కృషి చేస్తూ, ఉన్నతమైన అభివృద్ధికి కష్టపడుతానని, మాదాపురం శ్రీకాంత్ తెలిపారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలలో 2029 బిజెపి పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు, శుభాకాంక్షలు, తెలియజేసిన వారు ,యెన్కెపల్లి మాజీ ఎంపిటిసి డప్పు ఆనంద్, మొయినాబాద్ బీజేవైఎం మండల ఉపాధ్యక్షులు అల్లం డాక్టర్ సాయి కిరణ్ గౌడ్, బిజెపి యువ నాయకులు ఈదులకంటి మహేష్ బాబు ముదిరాజ్, న్యాలటి లక్ష్మణ్, కటికె శివ, శుభాకాంక్షలు తెలియజేశారు.



# ఊరెళ్లను మున్సిపల్ లో కలపొద్దని గ్రామస్తుల ధర్నా

**– కొంత మంది స్వార్థం కోసమే మున్సిపల్ లో విలీన నిర్ణయం**



**చేవెళ్ల జనవరి 24(ప్రజా జ్యోతి):**

ఊరెళ్ళ గ్రామాన్ని చేవెళ్ల మున్సిపాలిటీలో కలపొద్దని గ్రామస్తులు ధర్నా నిర్వహించారు. శుక్రవారం చేవెళ్ల మండలం ఉరెళ్ళ గ్రామానికి చెందిన వివిధ రాజకీయ పార్టీలకు చెందిన యువకులు మొహమ్మద్ అసిఫ్ కావలి కరుణాకర్ బాయికాడి రాములు బండ్ల భాస్కర్ మంగలి జంగయ్య గ్రామంలోని మహిళా దాదాపు 100 మంది పెద్ద ఎత్తున ధర్నాకు దిగారు. ఆర్డిఓ ఎంఆర్ఓ ఎంపీడీవోలకు వినతిపత్రం ఇవ్వడానికి వెళ్తుండగా పోలీసులు అడ్డుకొని సర్ది చెప్పారు. మమ్మల్ని అడ్డుకోమని చెప్పింది మా గ్రామ మాజీ సర్పంచ్ జాంగిర్, ఎంపీటీసీ కర్నె శివప్రసాద్ అని వారు ఆరోపించారు. మా గ్రామాన్ని మున్సిపాలిటీలో కలపడం మాకు ఇష్టం లేదని గ్రామ మాజీ సర్పంచ్ ఎంపీటీసీ మా గ్రామాన్ని మున్సిపల్ లో విలీనం చేయాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇవ్వడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. గ్రామపంచాయతీ కావాలని మున్సిపల్ వద్దు అంటు నినాదాలు చేశారు. ఊరెళ్ళ గ్రామంలో అత్యధిక మంది వ్యవసాయం చేస్తూ జీవనం కొనసాగిస్తున్నామని తెలిపారు. చాలామంది ఉపాధి హామీ పనులు చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారని మున్సిపల్ అయితే ఉపాధి హామీ కోల్పోతామని తెలిపారు. గ్రామపంచాయతీ ముద్దు మున్సిపల్ వద్దు అని గ్రామస్తులు అన్నారు. నేను పోలీసులు అనుమతితో చేవెళ్ల ఆర్డిఓ ఎమ్మార్వో ఎంపీడీవోలకు వినతిపత్రాన్ని అందజేశారు. కొద్దిసేపు రోడ్డుపై బైఠాయించడంతో అక్కడ ఉచిత వాతావరణం నెలకొనడంతో పోలీసులు గ్రామస్తులను పోలీస్ స్టేషన్ కు తరలించారు దాదాపు రెండు గంటలు స్టేషన్ ఆవరణంలో ఉంచి చేవెళ్ల సిఐ భూపాల్ శ్రీధర్ ఎస్సై సంతోష్ రెడ్డిలు వారితో మాట్లాడి కౌన్సిలింగ్ ఇచ్చి పంపించారు.

# కొంపల్లి మున్సిపల్ పట్టణ నూతన మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మాధవి గోపాల్ రెడ్డి

**– సన్మానించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్**

**కుత్బుల్లాపూర్ జనవరి 24(ప్రజా జ్యోతి )**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ నివాసం వద్ద కొంపల్లి మున్సిపల్ పట్టణ నూతన మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు చల్ల మాధవి గోపాల్ రెడ్డి శాలువాతో సన్మానించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ రోజువారి కార్యక్రమంలో భాగంగా తన నివాసం వద్దకు వచ్చిన ప్రజల సమస్యలు విని వాటిని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా లేబర్ సెల్ ప్రెసిడెంట్ కందడి సుదర్శన్ రెడ్డి, కొంపెల్లి పట్టణ కాంగ్రెస్ ప్రెసిడెంట్ బి ప్రశాంత్ గౌడ్, మాజీ సర్పంచ్ జిమ్మి దేవేందర్, గోపాల్ రెడ్డి,, గుంజ శ్రీనివాస్, బండి శ్రీనివాస్ గౌడ్, ఐలయ్య గౌడ్, కావలి గోపాల్, సంజీవ్ కుమార్, టైగర్ రాములు, నరసింహారెడ్డి, పరశురాములు, రామ్ చందర్, శ్యామల, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## 'రిపబ్లిక్ డే సేల్'ను ప్రకటించిన అశోక వన్ మాల్



**ఘట్కేసర్, జనవరి 24 (ప్రజా జ్యోతి) :**

అశోక వన్ మాల్ లో 'రిపబ్లిక్ డే సేల్'కు సిద్ధమైందని అశోక డెవలపర్స్, బిల్డర్స్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.జైదీప్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ వారం రోజుల పాటు జరిగే ఈ షాపింగ్ అద్భుతం అయిన గ్రాండ్ఈ సేల్ జనవరి 26న ముగియనుందన్నారు. కొనుగోలుదారులు ప్రముఖ బ్రాండ్లపై 50 శాతం వరకు తగ్గింపులను పొందవచ్చన్నారు. షాపింగ్ ప్రియుల కోసం రూపొందించిన ప్రత్యేకమైన డీల్‌లను అన్వేషించవచ్చని తెలిపారు. రిపబ్లిక్ డే సేల్ ఇష్టమైన బ్రాండ్లపై 50 శాతం వరకు తగ్గింపు ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. ఇది తమ కస్టమర్లకు అద్భుతమైన డీల్స్, మెరుగైన షాపింగ్ అనుభవాన్ని అందిస్తుందని తెలిపారు. అశోక వన్ మాల్ లో పండుగ, ఆకర్షణీయమైన వాతావరణాన్ని సృష్టిస్తూనే షాపర్లకు అత్యుత్తమ బ్రాండ్‌లను సాటిలేని ధరలకు అందిస్తుందని అన్నారు. రిపబ్లిక్ డే సేల్, కేవలం పొదుపు గురించి మాత్రమే కాదని, ఇది పూర్తి షాపింగ్ అనుభవం అన్నారు. పరిమిత-సమయ తగ్గింపులు, ప్రత్యేక ఆఫర్‌లను అందించే ప్రీమియం బ్రాండ్‌లతో సందర్శకులు ఫ్యాషన్, ఉపకరణాలు, ఆహారం పానీయాలు, ఎలక్ట్రానిక్స్ వంటి అద్భుతమైన మిశ్రమాన్ని అన్వేషించవచ్చని తెలిపారు. రిపబ్లిక్ డే-నేపథ్య అలంకరణలతో మాల్ అందంగా అలంకరించబడిందన్నారు. ఇది పండుగ స్ఫూర్తిని పెంచుతుందన్నారు. అన్ని వయసుల సందర్శకులకు షాపింగ్‌ను మరింత ఆనందదాయకంగా చేస్తుందని తెలిపారు.

## శంకర్ పల్లి మున్సిపాలిటీలో పదిహేను వార్డుల్లో ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు చేసిన చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య

**శంకర్ పల్లి జనవరి 24 (ప్రజా జ్యోతి )**



శంకర్పల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఉన్న 15 వార్డుల్లో శుక్రవారం నాడు సిసి రోడ్లు అండర్ డ్రైనేజ్ మరియు వివిధ పనులకు శంకు స్థాపనలు ప్రారం భోత్సవాలు 14 కోట్ల 70 లక్షల నిధులతో నూతనంగా శిలాఫలకాలు నిర్మించిన వాటిని ప్రారంభించారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలే యాదయ్య, మాట్లాడుతూ శంకర్పల్లి మున్సిపాలిటీలో మొత్తం 15 వార్డుల్లో ఇప్పటివరకు సిసి రోడ్లు దాదాపు పూర్తి చేశామన్నారు అండర్ డ్రైనేజ్ పనులు చేస్తున్నామని తెలిపారు, ఇక పై కూడా మున్సిపాలిటీలో ఏమైనా అవకతవకలు జరిగిన నా దృష్టికి తీసుకొస్తే వెంబడే పనులను పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ సాత విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్, వైస్ చైర్మన్ వెంకట్రామరెడ్డి , మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ కౌన్సిలర్స్ సిహెచ్ అశోక్, సంధ్యారాణి అశోక్ కుమార్, శ్వేతా పాండురంగ రెడ్డి, శ్రీనాథ్ గౌడ్, సంతోష్ రాథోడ్, రాములు, వై ప్రకాష్, రాములు, పార్టీ బాలకృష్ణ, కోఆప్షన్ సభ్యులు, ఎంపీటీసీ గోపాల్ రెడ్డి కాశెట్టి మోహన్, ప్రజా ప్రతి నిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు పట్టణవాసులు తదితరులు పాల్గొన్నారు.

# హౌసింగ్ బోర్డ్ స్థలాలను అమ్మడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే మాధవన్ కృష్ణారావు

**కూకట్ పల్లి, జనవరి 24 (ప్రజా జ్యోతి) :**

సామాన్య ప్రజల సొంతింటి కలను నిజం చేయడం కోసం ఏర్పడ్డ హౌసింగ్ బోర్డు ఫక్తు రియల్ ఎస్టేట్ వ్యాపార సంస్థగా మారి మోసపూరితంగా భూములను అమ్మడం పట్ల ఏమ్మెల్యే మాధవరం కృష్ణారావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ మండలి (కెపిహెచ్ బి) మోసపూరిత వైఖరిని ఎండగడుతూ రోడ్డులో పోతున్న ప్లాట్ల వేలం ప్రక్రియను నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ వేలం పాట ను అడ్డుకుంటామని ప్రకటించిన కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తో పాటు నియోజకవర్గం లోని బీఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు, ముఖ్యనాయకులను పోలీసులు శుక్రవారం హౌస్ అరెస్ట్ చేశారు. ఉదయం ఆరుగంటల నుంచి పెద్దయెత్తున పోలీసులను మోహరించి ఎక్కడికక్కడ హౌస్ అరెస్ట్ చేశారు. అయినప్పటికీ వందలాదిగా నాయకులు కార్యకర్తలు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు నివాసానికి తరలివచ్చారు. దీంతో పోలీసులు ఇంటికి నలువైపులా బారికేడ్లను ఏర్పాటు చేసి నాయకులు కార్యకర్తలను నియంత్రించేందుకు ప్రయత్నించారు. కూకట్ పల్లి ఏసీపీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నలుగురు ఇన్స్పెక్టర్లు నాలుగు పోలీసుస్టేషన్ల సిబ్బందిని మొహరించి వేలం పాట కు వెళ్లకుండా అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణారావు మీడియాతో మాట్లాడుతూ కూకట్ పల్లి నియోజకవర్గంలో సామాన్య ప్రజలు హౌసింగ్ బోర్డు చేతిలో మోసపోవద్దని సూచించారు. ఏకంగా హుడా మాస్టర్ ప్లాన్ లో 100 ఫీట్లు రోడ్డుగా చూపిన కెపిహెచ్బి 15 వ ఫేస్ లోని ఖాళీ స్థలాలను, 200 ఫీట్ల రోడ్డుగా చూపిన 7 వ ఫేస్ లోని ఖాళీ స్థలాలను మోసపూరితంగా 80 అడుగుల రోడ్డుగా చూపుతూ రోడ్డు స్థలాలను అమ్మకానికి పెట్టడం హౌసింగ్ బోర్డు అధికారుల నీతి మాలిన చర్యకు నిదర్శనమన్నారు. గడిచిన ఐదు రోజులుగా రోడ్డు స్థలాలను వేలం వేయొద్దని, సామాన్య ప్రజలను మోసం చేయొద్దని హౌసింగ్ బోర్డు అధికారులను కోరినప్పటికీ పట్టించుకోకపోవడంతో వేలాన్ని అడ్డుకుంటామని ప్రకటించినట్లు తెలిపారు. 80 ఫీట్ల రోడ్డుగా నమ్మించి అమ్ముతున్న ఖాళీ స్థలాలను కొనుగోలు చేసిన వారు రోడ్డు విస్తరణతో ప్లాట్లను కోల్పోతారని అప్పుడు జిహెచ్ఎంసి ద్వారా నష్టపరిహారం ఇప్పించాలని రోడ్డు ఎక్కుతారని ఇవన్ని ముందస్తుగా గ్రహించి హౌసింగ్ బోర్డు అధికారులు రోడ్డులో పోయే ప్లాట్లను వేలం నుంచి తప్పించాలని



డిమాండ్ చేశారు.అంతే కాకుండా జీవో నంబర్ 6 ప్రకారం వందగజాల లోపు స్థలాల్ని పక్క ఇంటివారికి లేదా పక్కనే ఉన్న ప్లాట్ల యజమానులకు మార్కెట్ వాల్యూ ప్రకారం కేటాయించాల్సి ఉన్నప్పటికీ వేలానికి పెట్టడం దుర్మార్గమన్నారు. ప్రభుత్వ రంగ సంస్థ భూములను అమ్మితే అన్ని సక్రమంగా ఉంటాయని సామాన్య ప్రజలు నమ్మకంతో కొంటారని అయితే హౌసింగ్ బోర్డు అధికారులు మాత్రం ధనార్జనే ధ్యేయంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. రోడ్డులో ప్లాట్ పోతే కొన్నవారికి రోడ్డు నిర్మాణం చేస్తున్న సంస్థ (జిహెచ్ఎంసి) నష్టపరిహారంగా టీ డీ ఆర్ (ట్రాన్స్ఫరబుల్ డెవలప్మెంట్ రైట్స్) ఇస్తుందని చెపుతున్న హౌసింగ్ బోర్డు అధికారులు అదే టీడీఆర్ ను వారే తీసుకోవచ్చుకదా అని ప్రశ్నిస్తే మాత్రం సమాధానం చెప్పడం లేదని అన్నారు. టీడీఆర్ గృహ నిర్మాణ సంస్థ అయిన హౌసింగ్ బోర్డు కు ఎక్కువగా ఉపయోగపడుతుందని, సామాన్యులకు పావు వంతు కూడా ఉపయోగం ఉండదని తెలిపారు. ప్రజాస్వామ్యయుతంగా నిబంధనలమేరకు హౌసింగ్ బోర్డు స్థలాల వేలంలో పాల్గొనేందుకు బ్యాంకు ద్వారా డిడి తీసుకునప్పటికీ అనుమతి ఇచ్చక పోవడం ప్రభుత్వ అడ్డగోలు విధానాలకు అద్దం పడుతుంది. పోలీసులు కూడా పరిధి దాటి వ్యవహరిస్తున్నారనీ, చట్టప్రకారం వేలం పాటలో పాల్గొనే హక్కు ఉన్నప్పటికీ అనుమతించకపోవడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని విమర్శించారు. ఇప్పటికైనా హౌసింగ్ బోర్డు అధికారులు తమ తప్పును తెలుసుకొని వెంటనే రోడ్డు స్థలాల వేలాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

# రోడ్డు భద్రతపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి





**- రాజేంద్రనగర్ డివిజన్ ట్రాఫిక్ ఏసిపి బాలాజీ**

**- వివేకానంద జూనియర్ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం**

**చేవెళ్ల జనవరి 24(ప్రజా జ్యోతి):**

విద్యార్థి దశ నుంచే రోడ్డు భద్రత పై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని రాజేంద్రనగర్ డివిజన్ ట్రాఫిక్ ఏసిపి బాలాజీ అన్నారు. శుక్రవారం చేవెళ్ల మండల కేంద్రంలోని వివేకానంద జూనియర్ డిగ్రీ కళాశాలలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాజేంద్రనగర్ డివిజన్ ట్రాఫిక్ ఏసిపి బాలాజీ చేవెళ్ల సిఐ వెంకటేశం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఏసిపి మాట్లాడుతూ. విద్యార్థి దశ నుంచే రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలన్నారు. వాహనదారులు ఖచ్చితంగా హెల్మెట్ ధరించాలి అన్నారు. ఎట్టి పరిస్థితులను వాహనాలను రోడ్డుపై పార్కు చేయవద్దన్నారు. వాహనం బ్రేక్ డౌన్ అయితే రిఫ్లెక్టివ్ ట్రయాంగిల్ ను ఉంచాలన్నారు. రోడ్డు ప్రమాదాలు అరికట్టాలంటే ప్రతి ఒక్కరు స్టాప్ అండ్ గో అనే పద్ధతిని పాటించి వాహనాలను నడపాలన్నారు. యూటర్న్ చేసేటప్పుడు అవతలి రోడ్డు నుంచి వస్తున్న వాహనాలను గమనించి యూటర్న్ చేయాలని సూచించారు. మార్నింగ్ వాక్ చేసేవారు జాతీయ రహదారులను ఉపయోగించే రాదని ఇతర మార్గాలలో నడవాలన్నారు. పాదచారులు రోడ్డు దాటేటప్పుడు జీబ్రా క్రాసింగ్ వద్దనే రోడ్డు దాటాలన్నారు. సెల్ ఫోన్ మాట్లాడుతూ రోడ్డు దాటొద్దన్నారు. సీటు బెల్టు పెట్టుకుని వేగ నియంత్రణ పాటించాలని మద్యం తాగి వాహనాలు నడిపితే కట్టే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ట్రిబుల్ రైడింగ్ సెల్ ఫోన్ డ్రైవింగ్ వంటి వాటి వల్ల కలిగే అనర్థాలను విద్యార్థులకు వివరించారు. ట్రాఫిక్ రూల్స్ పాటించి వాహనాలు నడపాలని వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జైపాల్ రెడ్డి అధ్యాపకులు బస్సు డ్రైవర్ ట్రాఫిక్ ఏఎస్ఐ చందర్ నాయక్ ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రూ.4.55 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్ పట్నం మహేందర్ రెడ్డి






**ఘట్కేసర్, జనవరి 24 (ప్రజా జ్యోతి) :**

మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మున్సిపాలిటీలో రూ.4.55 కోట్ల నిధులతో పలు అభివృద్ధి పనులకు శుక్రవారం ఎమ్మెల్సీ ప్రభుత్వ చీఫ్‌విప్ పట్నం మహేందర్ రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ ఎమ్మెల్యే చామాకూర మల్లారెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ ఇన్చార్జి, టీపీసిసి ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, ఘట్కేసర్ మున్సిపాలిటీ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, వైస్ చైర్మన్ పలుగుల మాధవ రెడ్డి, కమిషనర్ చంద్రశేఖర్, బి-బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్, కాంగ్రెస్ అధ్యక్షులు ఎం.ముత్యాలు యాదవ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ ఘట్కేసర్ మున్సిపాలిటీ అభివృద్ధిలో ముందుకు వెళ్ళడానికి సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతూ రూ.4.55 కోట్లతో నిధులతో మున్సిపాలిటీలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ నిధులతో సీసీ-బిటి రోడ్లు, మున్సిపాలిటీ ఏర్పాడిన నాటి నుండి అనేక పార్కులు అభివృద్ధి చేశామన్నారు. మంచి నీటి సదుపాయం, విధి దీపాల ఏర్పాటు, పార్కుల సంరక్షణ, పేద మధ్య తరగతి ప్రజలకు వైద్య సదుపాయం కోసం బస్తీ దవాఖానలు ఏర్పాటు చేశామన్నారు. ఇలాగె ముందు ముందు మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు చందుపట్ల వెంకట్ రెడ్డి, కొమ్మగోని రమాదేవి మహిపాల్ గౌడ్, బొక్క సంగీత ప్రభాకర్ రెడ్డి, బండారి ఆంజనేయులు గౌడ్, కొమ్మిడి అనురాధ రాఘవ రెడ్డి, నశ్రీన్ సుల్తానా, సల్లూరి నాగజ్యోతి నర్సింగ్ రావు, చిలుకూరి హేమలత గోపాల్ రెడ్డి, బర్ల శశికల దేవేందర్ ముదిరాజ్, కడుపోలా మల్లేష్, మేకల పద్మారావు, షేక్ జహంగీర్, బండారు వసంత శ్రీనివాస్ గౌడ్, బత్తుల నరేష్ యాదవ్, కుతడి రవీందర్, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బర్ల రాధాకృష్ణ ముదిరాజ్, వర్కింగ్ ప్రెసిడెంట్ బొక్క సుధాకర్ రెడ్డి, ఉపాధ్యక్షులు నాగరాజు ముదిరాజ్, బొక్క ప్రభాకర్ రెడ్డి, డీసీసీ కార్యదర్శి ఆంజనేయులు, మాజీ సర్పంచ్ మేడబోయిన వెంకటేష్ ముదిరాజ్, మాజీ వార్డు సభ్యులు బర్ల దేవేందర్ ముదిరాజ్, బొక్క జంగారెడ్డి, బొంత వెంకటేష్, రహీం, వేముల పరమేష్ గౌడ్, వెంకట్ నారాయణ ముదిరాజ్, మైనార్టీ జిల్లా నాయకులు రెహ్మాన్, ఈడబ్ల్యూఎస్ కాలని అధ్యక్షులు కే ఆంజనేయులు, సెక్రటరీ శశి ధరన్, సీనియర్ నాయకులు కె నర్సింగ్ రావ్, కొమ్మిడి శివ ప్రదీప్ రెడ్డి, సిరాజ్, బొక్క సత్తి రెడ్డి, యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొక్క సంజీవ రెడ్డి, ఉపాధ్యక్షులు రేఫియుద్దీన్, ఎస్సీ సెల్ అధ్యక్షులు శ్రీనివాస్, మైనారిటీ అధ్యక్షులు ఫరూక్ భాయ్, నార్ల మల్లేష్ యాదవ్, మైనారిటీ నాయకులు ఖయ్యూం భాయ్, నానవత్ సురేష్ నాయక్, మెరుగు నరేష్ గౌడ్, సేవాదళ్ అధ్యక్షులు రాజారత్నం, శివరాత్రి సురేష్, కడపొల్ల రాజు సుధాకర్, కే.సత్యనారాయణ, సోమసాని వెంకటేష్, గోపాల్ గౌడ్, సత్యనారాయణ, వాకర్స్ టీం సారా శ్రీనివాస్ గౌడ్, వి.నవీన్ కుమార్, సారా రాజు ముదిరాజ్, గోదా సురేష్ యాదవ్, సారా మురళీ గౌడ్, కో-ఆప్షన్ సభ్యులు, వివిధ హోదాలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రయాగ్‌రాజ్‌కు స్పైస్‌జెట్ ప్రత్యక్ష విమానాలు

**- మహా కుంభమేళా-2025 కోసం హైదరాబాద్ నుండి ప్రారంభం**

**- ఫిబ్రవరి 1 నుండి 27 వరకు హైదరాబాద్, చెన్నై నుండి ప్రత్యేక విమానాలు**

**హైదరాబాద్, జనవరి 24 (ప్రజా జ్యోతి) :**

మహా కుంభమేళా కోసం ప్రయాగ్‌రాజ్‌కు హైదరాబాద్, చెన్నై, గౌహతి నుండి కొత్త ప్రత్యేక విమానాలను అదనంగా ప్రారంభించ నున్నట్లు స్పైస్‌జెట్ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ దేబోజో మహర్షి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఢిల్లీ, ముంబై, అహ్మదాబాద్, జైపూర్, బెంగళూరు నుండి ప్రయాగ్‌రాజ్‌కు అదనంగా, ఈ కీలక నగరాల నుండి మరిన్ని విమానాలను జోడించడం ద్వారా ప్రస్తుత రోజువారీ సేవలను ఎయిర్‌లైన్ మెరుగు పరుస్తుందన్నారు. హైదరాబాద్, చెన్నై నుండి ప్రత్యేక విమానాలు ఫిబ్రవరి 1 నుండి ఫిబ్రవరి 27 వరకు గౌహతి నుండి సర్వీసులు ఫిబ్రవరి 11 నుండి ఫిబ్రవరి 28 వరకు అందుబాటులో ఉంటాయని అన్నారు. మహా కుంభమేళా కోసం ప్రయాగ్‌రాజ్‌కు ప్రయాణించే ప్రయాణీకులకు సజావుగా కనెక్టివిటీని అందించడానికి స్పైస్‌జెట్ కట్టుబడి ఉందన్నారు. హైదరాబాద్, చెన్నై, గౌహతి నుండి ప్రత్యక్ష విమానాలు, దేశ ముఖ్య నగరాలైన ఢిల్లీ, ముంబై, అహ్మదాబాద్, జైపూర్, బెంగళూరు నుండి మెరుగైన ఫ్రీక్వెన్సీలతో దేశ వ్యాప్తంగా భక్తులకు ప్రయాణాన్ని సౌకర్యవంతంగా అందుబాటులోకి తీసుకురావాలని తాము లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. జీవితంలో ఒక్కసారైనా జరిగే ఈ కార్యక్రమం యొక్క లాజిస్టికల్ అవసరాలను తీర్చడంలో తాము పాత్ర పోషించడానికి సంతోషిస్తున్నామని అన్నారు. యాత్రికులకు ఉత్తమ ప్రయాణ అనుభవాన్ని అందించడానికి అన్ని విమానాలు సౌకర్యవంతంగా సమయపాలన కలిగి ఉంటాయని తెలిపారు. మహా కుంభమేళా ప్రపంచంలోనే అతిపెద్ద విశ్వాస ప్రజా సమాజం అని అన్నారు. ఇది అన్ని వర్గాల నుండి సన్యాసులు, సాధువులు, సాధ్వీలు యాత్రికులు వస్తారని పేర్కొన్నారు.

# ప్రైవేట్ ఆసుపత్రిల దోపిడీకి అడ్డుకట్ట వెయ్యాలి.

**-సిపిఐ నియోజకవర్గం కార్యదర్శి ఉమా మహేష్**



**కుత్బుల్లాపూర్ జనవరి 24(ప్రజా జ్యోతి )**

సరూర్నగర్ కొత్తపేట్ అల్కానందా హాస్పిటల్ లో వెలుగు చూసిన కిడ్నీ రాకెట్ దోపిడీని నిరసిస్తూ నేడు సిపిఐ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో ఐడిపిఎల్ చౌరస్తాలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో మరియు నగరంలో ప్రైవేటు, కార్పొరేట్ హాస్పిటలు ప్రభుత్వాన్ని గాని, ప్రజలను కానీ లెక్కచేయకుండా ప్రతి చిన్న జబ్బుకు కూడా లక్షల రూపాయలు వసూలు చేసుకుంటూ ప్రజలను ఆర్థికంగా దోపిడీ చేస్తున్న సందర్భాలు నిత్యం మన ముందు కనిపిస్తూనే ఉన్నాయని , కానీ ప్రభుత్వము, ప్రభుత్వ అధికారులు ఆయా ఆస్పత్రి యాజమాన్యాల యాజమాన్యాలపై ప్రేమను చూపిస్తూ, మోసపోయిన ప్రజలను పట్టించుకోవట్లేదని , దాని పర్యావసరమే నేడు సరూర్నగర్ కొత్తపేట్ అలకానంద హాస్పిటల్లో కిడ్నీ దందాల వ్యవహారం వెలుగు చూసిందని,దీనికి ప్రధాన కారణం అధికారుల పర్యవేక్షణ లేకపోవడమేనని సిపిఐ నాయకులు అన్నారు. కావున ఇప్పటికైనా ప్రజలు కానీ, సంస్థలు కానీ ఆసుపత్రిలో జరిగిన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొని వస్తే వెంటనే చర్యలు తీసుకోవాలని లేకపోతే ఇలాంటి సంఘటనలే పునరావృతం అవుతాయని అన్నారు. ప్రజల ప్రాణాలను కాపాడాల్సినటువంటి వైద్యులు ఆసుపత్రి యాజమాన్యాలు డబ్బు వ్యామోహంతో వారి విధులను నిర్వర్తించకుండా కేవలం డబ్బులు వసూళ్ల పైన దృష్టి పెడుతున్నారని కావున అన్ని ఆసుపత్రులను ప్రభుత్వం నియంత్రణలోకి తీసుకోవాలని సిపిఐ గా డిమాండ్ చేశారు. రానున్న రోజుల్లో అన్ని ప్రాంతాలలో ప్రైవేట్ ఆస్పత్రిలో చేస్తున్నటువంటి దోపిడీపై సిపిఐ గా పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు స్వామి, హరినాథ్,నరసయ్య, ఎమ్మెస్ రెడ్డి, ఇమామ్, వంశీ, సామెల్, యాదగిరి, మహేష్, మజ్జగిరి, కృష్ణ, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# మంచు దుప్పటి కప్పుకున్న హాయత్ నగర్

**అబ్దుల్లా పూర్ మెట్టు జనవరి 24( ప్రజా జ్యోతి)**



హాయత్ నగర్ మండల కేంద్రం మొత్తం మంచు దుప్పటి కప్పుకున్న మాదిరి ఒక్కసారిగా వాతావరణం మొత్తం మారి పోయింది. గురువారం తెల్లవారు జామున మొదలు కొని సుమారు ఉదయం 8:30 నిమిషాల వరకు మంచు కురుస్తూ వాతావరణం మొత్తం మబ్బుగా మారిపోయింది. దీంతో రోడ్లపై రాకపోకలు కొనసాగించే వాహనదారులు, బాటసారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.ఉదయం 8:30 గంటలకు సైతం రోడ్లపై మంచు కప్పి ఉండడంతో వాహనదారులు తమ వాహనాలకు లైట్లు వేసుకొని రోడ్లపై ప్రయాణించడం కనిపించింది.హాయత్ నగర్ నుండి కుంట్లూర్ రోడ్డులో ఈ దృశ్యం కనిపించింది.